నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

సూర్య 19వ వసంతంలోకి ...

visit us @ https://www.suryaepaper.com

గురువారం | 5 ఫిబ్రవరి 2026 | హైదరాబాద్

సంపుటి 19 | సంచిక 106

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - శిశిర రుతువు, మాఘ మాసం బహుళ పక్షం చవితి రా.2.05, ఉత్తర రా.12.52, వర్జ్యం ఉ.7.34 నుంచి 9.13 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.10.20 నుంచి 11.06 వరకు తిరిగి మ.2.52 నుంచి 3.37 వరకు



5 లో

## నష్టాల్లో స్టాక్ మార్కెట్లు

- ఐటీ రంగ షేర్లలో భారీ అమ్మకాల ఒత్తిడి
- కృత్రిమ మేధ (ఏఐ) ప్రభావంపై పెరిగిన ఆందోళనలు
- స్వల్ప లాభాలతో ఫ్లాట్‌గా ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ
- భారీ నష్టాలను చవిచూసిన ఇన్ఫోసిస్, టీసీఎస్



6 లో

## జైశంకర్, రూబియో భేటీ

- భారత్,అమెరికా ట్రేడ్ డీల్పై హర్షం
- కీలక ఖనిజాల అన్వేషణపై ఫోకస్
- క్రిటికల్ మినరల్స్, ఇంధనం, అణు, రక్షణ సహకారంపై చర్చ
- వాషింగ్టన్ డీసీలో కలసిన జైశంకర్, మార్కో రూబియో

వాణిజ్య ఒప్పందంపై ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అవగాహనకు రావడాన్ని భారత్, అమెరికా విదేశాంగమంత్రులు జైశంకర్, మార్కో రూబియో స్వాగతించారు.

### జయశంకర్ సార్
# తెలంగాణ జాతిపిత

- రాష్ట్రాన్నిచ్చిన సోనియమ్మ తెలంగాణ తల్లి
- రెండేళ్లలో జరిగిన తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓటేయండి
- భార్యాభర్తలు ఫోన్ లో మాట్లాడుకుంటే ట్యాప్ చేసి విన్న గత పాలకులు
- కేసీఆర్కు సిట్ నోటీసులిస్తే జాతిపితకు నోటీసు ఇస్తారా? అంటారా?
- తెలంగాణలో నిధులు నియమకాలు కేవలం కేసీఆర్ కుటుంబానికే దక్కాయి
- ఎన్నికలు ముగిసిన వెంటనే 'రైతు భరోసా' నిధులు మంజూరు
- మిర్యాలగూడ ఎన్నికల ప్రచార సభలో సిఎం రేవంత్



2 లో

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం గూడూరులో నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. "జాతిపిత ఎవరు?" అన్న ప్రశ్నకు సమాధానంగా, తెలంగాణ కోసం సర్వం త్యాగం చేసిన ప్రొఫెసర్ జయశంకర్నే జాతిపిత అని, తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీనే తెలంగాణ తల్లి అని స్పష్టం చేశారు. రెండేళ్లలో జరిగిన తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని చూసి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్కు ఓటు వేయాలని సీఎం పిలుపునిచ్చారు. మరో ఎనిమిదేళ్లు కాంగ్రెస్ అధికారంలో ఉంటుందని ధీమా వ్యక్తం చేస్తూ, "కాంగ్రెస్ గెలిస్తే పేదవారు గెలుస్తారు" అని సీఎం అన్నారు.

### మణిపూర్ నూతన సీఎంగా
# ఖేమ్‌చంద్ ప్రమాణం

- మణిపూర్ కొత్త సీఎంగా ప్రమాణం
- ఎన్డీయే భాగస్వామ్య పక్షాల భేటీలో శాసనసభాపక్ష నేతగా ఎన్నిక
- లోక్ భవన్ లోప్రమాణస్వీకారం చేయించిన గవర్నర్ అజయ్ కుమార్ బల్లా



6 లో

మణిపూర్ నూతన ముఖ్యమంత్రిగా యుమ్నమ్ ఖేమ్‌చంద్ సింగ్ ప్రమాణస్వీకారం చేశారు. లోక్భవన్లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ అజయ్ కుమార్ బల్లా ఆయనతో ప్రమాణం చేయించారు. అంతకుముందు మణిపూర్ ఎన్డీఏ శాసనసభాపక్ష నేతగా ఖేమ్చంద్ ఎన్నికయ్యారు. దిల్లీలోని మణిపూర్ భవన్‌లో రాష్ట్ర ఎన్డీయే భాగస్వామ్య పక్షాల భేటీ జరిగింది. బిజేపీ, ఎన్ పిపి, ఎన్ పిఎఫ్ ఎమ్మెల్యేలతో పాటు ముగ్గురు స్వతంత్ర శాసన సభ్యులులు హాజరయ్యారు. వారంతా ఖేమ్‌చంద్‌ను తమ నేతగా ఎన్నుకున్నారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### ఫిలిం ఇండస్ట్రీకి
## కేంద్రంగా హైదరాబాద్

- సమాజం కోసం, కళల ద్వారా జీవితాన్ని త్యాగం చేసిన మహనుభావుడు గద్దర్
- గద్దర్ ఫిలిం అవార్డుల జ్యూరీ సభ్యుల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



2 లో

తెలుగు సినీ పరిశ్రమకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుంది, దేశవ్యాప్తంగా ఫిలిం ఇండస్ట్రీకి హైదరాబాదును కేంద్రంగా చేయాలన్న ఆలోచనతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం సెక్రటేరియట్ లో గద్దర్ సినిమా అవార్డుల జ్యూరీ సభ్యుల సమావేశంలో మాట్లాడారు.

### కేంద్రం నుండి
# వరదలా నిధులు

- కాంగ్రెస్ వద్ద నిధులే లేవు...ఇచ్చిన హామీల ను అమలు చేయలేదు
- బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజల రక్తాన్ని పీల్చుకున్నారు
- ఆ రెండు పార్టీలకు ఎందు కు ఓటేయాలి
- బీఆర్ఎస్ కారు పూర్తిగా రిపేరైంది...ఇంటర్నేషనల్ మెకానిక్ వచ్చినా బాగు చేయలేరు
- అందుకే కేసీఆర్ ఫాంహౌజ్ కే పరిమితమయ్యారు
- స్థానిక ఎమ్మెల్యే, పోలీసుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన కేంద్ర మంత్రి

వేములవాడ మున్సిపాలిటీని బీజేపీకి అప్పగిస్తే కేంద్రం నుండి వరదల్లా నిధులు తీసుకొచ్చే బాధ్యత తాను తీసుకుంటానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హామీ ఇచ్చారు. ఎములాడను అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని చెప్పారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో మున్సిపాలిటీకి నయాపైసా ఇయ్యలేదని, అసలు రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులే లేవని అన్నారు.



2 లో

## మహిళలకు కాంగ్రెస్ మోసం

- రెండేళ్లలో హిందూ దేవాలయాలను కూల్చివేశారు
- కాంగ్రెస్ తమ విధానాలు మార్చుకోకపోతే ఎక్కువ కాలం ఉండలేరు
- మహిళలపై అత్యాచారాలు ఎక్కువయ్యాయి
- బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్



2 లో

తెలంగాణలో రాజకీయాలు చాలా దయనీయంగా ఉన్నాయని మనదేశ సంస్కృతి సంప్రదాయాలపై సీఎం రేవంత్ రెడ్డి దాడి చేస్తున్నారని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ సిన్హా విమర్శించారు. ఈ సమావేశంలో ప్రసంగించిన నితిన్ నబీన్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ఎండగట్టారు.

## అంతా ఇంతే!




అదేదో మున్సిపల్ ఎన్నికలకు ముందే ఇస్తే బాగుండేది

### అగ్నికన్య న్యాయ
# పోరాటం

- లాయర్ కోటు ధరించి కోర్టుకు హాజరైన మమతా
- బంగాల్ను టార్గెట్ చేస్తున్నారు, ప్రజాస్వామ్యాన్ని కాపాడండని వినతి
- ఓటర్ల జాబితా సవరణపై సర్వోన్నత న్యాయస్థానంలో హైడ్రామా
- ధర్మాసనం ముందు స్వయంగా వాదించిన ముఖ్యమంత్రి



6 లో

"ప్రజాస్వామ్యాన్ని కాపాడండి, మా రాష్ట్ర ప్రజలను ఎస్ఐఆర్ పేరుతో అణిచివేయడమే లక్ష్యంగా పని చేస్తున్నారు" అని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆవేదన వ్యక్తం చేశారు. బంగాల్‌ను ఉద్దేశపూర్వకంగా టార్గెట్ చేశారని, ఎస్ఐఆర్ ప్రక్రియ కేవలం తమ రాష్ట్రంలో అసలైన ఓటర్లను తొలగించడానికే ఉపయోగపడుతోందని ఆరోపించారు.

## మున్సిపల్ ప్రచారానికి పవన్ కల్యాణ్



3 లో

- ఇప్పటికే బీజేపీ కి మద్దతు ప్రకటించిన జనసేనాని
- 7, 8 తేదీ ల్లో ప్రచారానికి ఏర్పాట్లు
- పవన్ కల్యాణ్ను కలిసి ప్రచారానికి ఆహ్వానించిన తెలంగాణ బీజేపీ నేతలు

### ఎమ్మెల్యే సంజయ్‌పై దాఖలైన
## అనర్హత పిటిషన్ కొట్టివేత

- ఆధారాలు చూపలేకపోయారన్న స్పీకర్
- బి ఆర్ ఎస్ శాసన సభ్యుడనే అంటున్న డాక్టర్ సంజయ్
- ఎమ్మెల్యేకు క్లీన్ చిట్ ఇవ్వడం స్పీకర్ పదవికున్న గౌరవాన్ని దెబ్బతీయడమేనన్న కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డి



### ఎన్సీపీ చీఫ్‌గా
## అజిత్ సతీమణి!



6 లో

- పవార్ కుటుంబంలో 'పవర్' పాలిటిక్స్
- ఇప్పటికే మహాయుతి సంకీర్ణ ప్రభుత్వంలో, సునేత్రా పవార్ డిప్యూటీ సీఎం

విమాన ప్రమాదంలో అజిత్ పవార్ మరణించిన తరువాత, మహారాష్ట్ర రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారిపోయింది. మారిన పరిస్థితుల కారణంగా ఇప్పుడు నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) కొత్త అధ్యక్షుడి కోసం వెతుకుతోంది.




# జయశంకర్ సార్ తెలంగాణ జాతిపిత

● రాష్ట్రాన్నిచ్చిన సోనియమ్మ తెలంగాణ తల్లి .● రెండేళ్లలో జరిగిన తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓటేయండి
● భార్యాభర్తలు ఫోన్‌లో మాట్లాడుకుంటే ట్యాప్ చేసి విన్న గత పాలకులు ● కేసీఆర్‌కు సిట్ నోటీసులిస్తే జాతిపితకు నోటీసు ఇస్తారా అంటారా? ● తెలంగాణలో నిధులు నియమకాలు కేవలం కేసీఆర్ కుటుంబానికే దక్కాయి
● ఎన్నికలు ముగిసిన వెంటనే 'రైతు భరోసా' నిధులు మంజూరు ● మిర్యాలగూడ ఎన్నికల ప్రచార సభలో సీఎం రేవంత్ ఘాటు విమర్శలు



మిర్యాలగూడ: నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం గూడూరులో నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. "జాతిపిత ఎవరు?" అన్న ప్రశ్నకు సమాధానంగా, తెలంగాణ కోసం సర్వం త్యాగం చేసిన ప్రొఫెసర్ జయశంకర్నే జాతిపిత అని, తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీనే తెలంగాణ తల్లి అని స్పష్టం చేశారు. రెండేళ్లలో జరిగిన తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని చూసి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్కు ఓటు వేయాలని సీఎం పిలుపునిచ్చారు. మరో ఎనిమిదేళ్లు కాంగ్రెస్ అధికారంలో ఉంటుందని ధీమా వ్యక్తం చేస్తూ, "కాంగ్రెస్ గెలిస్తే పేదవారు గెలుస్తారు" అని సీఎం అన్నారు. గత ప్రభుత్వంలో భార్యాభర్తలు ఫోన్లో మాట్లాడుకుంటే ట్యాప్ చేసి విన్నారని, అలా చేయడం దుర్మార్గమని, చివరికి జడ్జిలు, ప్రతిపక్ష నేతలు, సినీతారలను కూడా వదల్లేదని సీఎం రేవంత్ రెడ్డి ఆక్షేపించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్కు సిట్ నోటీసులిస్తే జాతిపితకు నోటీసు ఇస్తారా? అని ఎదురు దాడికి దిగుతున్నారని మండిపడ్డారు. మీ జాతికి పిత కావచ్చున్న ఆయన మీతో ప్రజలకు ఏం పని అని విమర్శించారు. హరీశ్రావు, ఎర్రబెల్లి, కృష్ణారావు వంటి నేతలు మీ జాతి కావచ్చని నిప్పులు చెరిగారు. ఘోర నేరాలు చేస్తే పోలీసులు ముసుగు తొడిగి పట్టుకుని వస్తారని, హరీశ్రావు, కేటీఆర్లను అలాగే పట్టుకుని రావాల్సిందన్నారు.

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ప్రజలు కాంగ్రెస్కే ఓటు వేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగిందన్న రేవంత్ రెడ్డి 7 కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.

మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని మాట్లాడారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్కు ఎదురే లేదని తమ విజయాన్ని అడ్డుకోలేరని చెప్పారు. అభివృద్ధిని చూసి మున్సిపల్ ఎన్నికల్లో తీర్పు ఇవ్వాలని ప్రజలను కోరారు. రేషన్ కార్డుల కోసం గతంలో పదేళ్లపాటు ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉండేదన్న ఆయన రాష్ట్రంలో 3.17 కోట్ల మందికి 6 కిలోల సన్నబియ్యం ఇస్తున్నామన్నారు. సన్న బియ్యం వచ్చిన వారు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయండని పిలుపునిచ్చారు. వరి ఉత్పత్తిలో మిర్యాలగూడ ఆసియాలోనే ముందు వరుసలో ఉందన్నారు. గత ప్రభుత్వం సంక్షేమ పథకాలను మార్చి, అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని సీఎం విమర్శించారు. సన్నబియ్యం పొందుతున్న లబ్ధిదారులంతా కాంగ్రెస్ను ఆశీర్వదించాలని కోరారు. ముఖ్యముగా "మున్సిపల్ ఎన్నికలు ముగిసిన వెంటనే రైతు భరోసా అందిస్తామని" సీఎం హామీ ఇచ్చారు. మహిళలకు ఉచిత బస్సు పథకం నిజంగా వరంగా మారిందని, ఆర్టీసీ బస్సుల్లో టికెట్ లేకుండా ప్రయాణిస్తున్న మహిళలు కాంగ్రెస్కు ఓటేస్తే.. దీ=హా అడ్రస్ గల్లంతు అవుతుంది అంటూ వ్యాఖ్యానించారు. అలాగే ఇతర నాయకులకు కూడా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందుతుందని, సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి వివక్ష లేదని స్పష్టం చేశారు. 10 ఏళ్లపాటు అధికారంలో ఉన్న కేసీఆర్కు పేదవాళ్లకు ఇళ్లు ఇవ్వాలనే ఆలోచన






రాలేదని సీఎం విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం డిమాండ్ ఉందని, రాబోయే బడ్జెట్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భారీగా నిధులు కేటాయించి పేదల ఆత్మగౌరవాన్ని కాపాడతామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం నల్లగొండ జిల్లా ప్రజలపై కోపంతో ఎస్ ఎల్ బిసి ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. గాదీజ ప్రమాదంలో 8 మంది మృతి చెందితే మామ--అల్లుళ్లు సంబరాలు చేసుకున్నారని ఇంట్రెస్టింగ్ వ్యాఖ్యలు చేశారు.గత ప్రభుత్వంలో భార్యాభర్తలు ఫోన్లో మాట్లాడుకుంటే ట్యాప్ చేసి విన్నారని,ముఖ్యముగా "మున్సిపల్ ఎన్నికలు ముగిసిన వెంటనే రైతు భరోసా అందిస్తామని" సీఎం హామీ ఇచ్చారు. మహిళలకు ఉచిత బస్సు పథకం నిజంగా వరంగా మారిందని, ఆర్టీసీ బస్సుల్లో టికెట్ లేకుండా ప్రయాణిస్తున్న మహిళలు కాంగ్రెస్కు ఓటేస్తే.. దీ=హా అడ్రస్ గల్లంతు అవుతుంది అంటూ వ్యాఖ్యానించారు. అలాగే ఇతర నాయకులకు కూడా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందుతుందని, అలా చేయడం దుర్మార్గమని, చివరికి జడ్జిలు, ప్రతిపక్ష నేతలు, సినీతారలను కూడా వదల్లేదని సీఎం రేవంత్ రెడ్డి ఆక్షేపించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్కు సిట్ నోటీసులిస్తే జాతిపితకు నోటీసు ఇస్తారా? అని ఎదురు దాడికి దిగుతున్నారని మండిపడ్డారు. మీ జాతికి పిత కావచ్చున్న ఆయన మీతో ప్రజలకు ఏం పని అని విమర్శించారు. గంజి గతి లేని నాయకులు బెంజ్ కార్లు కొనుగోలు చేశారని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో మిగితా నేతలు డబ్బులు ఇస్తే తీసుకోండి, కానీ ఓటు మాత్రం కాంగ్రెస్కే వేయాలని పిలుపునిచ్చారు.

## మహిళలను మోసం చేసిన కాంగ్రెస్

● రెండేళ్లలో హిందూ దేవాలయాలను కూల్చివేశారు
● కాంగ్రెస్ తమ విధానాలు మార్చుకోకపోతే ఎక్కువ కాలం ఉండలేరు● మహిళలపై అత్యాచారాలు ఎక్కువయ్యాయి
● బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో రాజకీయాలు చాలా దయనీయంగా ఉన్నాయని మనదేశ సంస్కృతి సంప్రదాయాలపై సీఎం రేవంత్ రెడ్డి దాడి చేస్తున్నారని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ సిన్హా విమర్శించారు. ఈ సమావేశంలో ప్రసంగించిన నితిన్ నబీన్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ఎండగట్టారు.మహబూబ్నగర్లోని ఎంవీఎస్ కాలేజీ గ్రౌండ్లో బుధవారం బీజేపీ విజయ సంకల్ప సమ్మేళనం పేరిట భారీ బహిరంగ సభ జరిగింది. ఈ సమావేశానికి పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీలు డీకే అరుణ, లక్ష్మణ్ తదితరులు హాజరయ్యారు.కాంగ్రెస్ పార్టీ అంటే ముస్లింల పార్టీ అని స్వయంగా ముఖ్యమంత్రే ప్రకటించారని గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన బడ్జెట్ నిధులను మైనార్టీలకు బదలాయించారని ఆరోపించారు. రాష్ట్రంలో 77 వేల ఎకరాల భూమి వక్ఫ్ బోర్డుకు ఉందని గుర్తు చేశారు. ముస్లింల ఓట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోందని నితిన్ నబీన్ విమర్శించారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో అనేక హిందూ దేవాలయాలను కూల్చారంటూ మండిపడ్డారు నితిన్ నబీన్. ఆలయాలపై రాజకీయం చేస్తే.. బీజేపీ చూస్తూ ఊరుకోదన్నారు. అవసరమైతే తాము ప్రాణ త్యాగానికైనా సిద్ధమని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన విధానాలు మార్చుకోకపోతే ఎక్కువ రోజులు ఉండబోదంటూ హెచ్చరించారు. ప్రధాని మోదీ.. మహిళలను లక్షాధికారులను చేయాలని చూస్తే.. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం మహిళలను పూర్తిగా మోసం చేసిందన్నారు. రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు అధికమయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలపై జరుగుతున్న అన్యాయాలను ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలని కార్యకర్తలకు నితిన్ నబీన్ సూచించారు.

# ఫిలిం ఇండస్ట్రీకి కేంద్రంగా హైదరాబాద్

● సమాజం కోసం, కళల ద్వారా జీవితాన్ని త్యాగం చేసిన మహానుభావుడు గద్దర్
●గద్దర్ ఫిలిం అవార్డుల జ్యూరీ సభ్యుల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

తెలుగు సినీ పరిశ్రమకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుంది, దేశవ్యాప్తంగా ఫిలిం ఇండస్ట్రీకి హైదరాబాదును కేంద్రంగా చేయాలన్న ఆలోచనతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం సెక్రటేరియట్ లో గద్దర్ సినిమా అవార్డుల జ్యూరీ సభ్యుల సమావేశంలో మాట్లాడారు. బాంబే, కలకత్తా, చెన్నై వంటి పట్టణాల్లో సినీ ఇండస్ట్రీ పెరగడానికి అంతగా అవకాశాలు లేవు కానీ దేశంలో ఉన్న అన్ని భాషల ఇండస్ట్రీ హైదరాబాద్ లో విస్తరించడానికి సానుకూల అంశాలు అనేకంగా ఉన్నాయని డిప్యూటీ సీఎం తెలిపారు. సకల భాషల సినీ ఇండస్ట్రీ, హైదరాబాద్ కు తరలి వస్తే రాష్ట్ర యువతకు, టెక్నీషియన్లు, రైటర్లు, డైరెక్టర్లకు ఉపాధి లభిస్తుంది. సినీ ప్రపంచ మార్కెట్ కు హైదరాబాద్ కేంద్రంగా మారుతుందని తెలిపారు. ఇందుకు సంబంధించిన బ్లూ ప్రింట్ ప్రభుత్వం తయారు చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం కొన్ని దశాబ్ద కాలం పాటు సినిమా రంగానికి సంబంధించిన అవార్డుల విషయంలో నిర్లక్ష్యం వహించి వదిలేస్తే సమాజంలో అత్యంత ప్రభావం చూపే సామాజిక పరివర్తన తీసుకొచ్చే సినీ రంగాన్ని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అవార్డులు ఇచ్చి తిరిగి ప్రోత్సహించడం ప్రారంభించింది అని వివరించారు. సమాజం కోసం కళల ద్వారా తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహానుభావుడు గద్దర్ అని డిప్యూటీ సీఎం తెలిపారు. తెలంగాణ అంటే కళలు, విప్లవం, ప్రశ్నించడం, సున్నిత మనసుతో, ప్రేమను రాగాలతో కూడినదని, తెలంగాణ కళలు, సంస్కృతిని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి గద్దర్ అని తెలిపారు. అందుకే వారి పేరు మీద గత సంవత్సరం నుండి సినిమా అవార్డులు ఇవ్వడం ప్రారంభించి సినీ రంగాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ప్రతిభ, పారదర్శకత లే ప్రమాణంగా సినిమా అవార్డుల ఎంపిక ఉంటుందని, గత సంవత్సరం జ్యూరీ సభ్యులు అవార్డుల ఎంపికను గొప్పగా నిర్వహించి అభినందనలు పొందిన విషయాన్ని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. సినీ రంగ ప్రముఖులకు ఉన్న అనుభవాన్ని, నిబద్ధతను, సినిమా రంగం పట్ల వారికున్న అభిమానాన్ని దృష్టిలో పెట్టుకొని ఎఫ్ డి సి ద్వారా అందరితో సంప్రదింపులు జరిపి జ్యూరీ సభ్యులుగా ఎంపిక చేశారని ప్రభుత్వ నుంచి కావలసిన సహకారాన్ని పూర్తిస్థాయిలో అందజేస్తామని తెలిపారు. ప్రతి పని సమాజానికి ఉపయోగపడాలి, ప్రజలకు జవాబు దారిగా ఉండాలన్న లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. గద్దర్ అవార్డుకు

ఎంపిక చేసే సినిమాలో కమర్షియల్ అంశంతో పాటు సామాజిక సందేశం తప్పనిసరిగా ఉండేలా జాగ్రత్త తీసుకుంటే రాబోయే రోజుల్లో సమాజంలో మంచి సినిమాలను ప్రోత్సహించేందుకు అవకాశం ఉంటుందని డిప్యూటీ సీఎం తెలిపారు.



ఈనెల 6 నుంచి గద్దర్ సినిమా అవార్డుల స్క్రీనింగ్ కార్యక్రమం ప్రారంభమవుతుంది 19న ఉగాది పండుగ రోజు గద్దర్ అవార్డుల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని తెలిపారు.

గద్దర్ అవార్డుల పంపిణీ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా, ప్రపంచవ్యాప్తంగా ఓ గొప్ప సందేశం ఇచ్చేలా గత సంవత్సరం నిర్వహించాం, ఈ సంవత్సరం కూడా అదే రీతిలో పెద్ద ఎత్తున గద్దర్ అవార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించేందుకు ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్, ఐ అండ్ పి ఆర్

శాఖలకు పూర్తి స్వాతంత్రం, అవసరమైన సహాయం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నట్టు తెలిపారు. సమావేశంలో ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు, ఐ అండ్ పి ఆర్ కమిషనర్ ప్రియాంక, ఎఫ్ డి సి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కిషోర్ బాబుతో పాటు సినీ ప్రముఖులు తనికెళ్ల భరణి, కె ఎస్ రామారావు, రోజా రమణి, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వన దేవతల సన్నిధిలో భక్త జనసందోహం

తిరుగువారం రోజున కొనసాగిన భక్తుల రద్దీ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర బుధవారం తిరుగువారం సందర్భంగా వన దేవతల సన్నిధిలో భక్త జనసందోహం తో కోలాహలంగా మారింది.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు మొదట గా జంపన్న వాగు లో పుణ్య స్నానాలు ఆచరించి వన దేవతలకు బంగారం,ఓడి బియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.భక్తుల రద్దీ కొనసాగుతున్నా తరుణం లో అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.జాతర పరిసర ప్రాంతాలలోని వ్యర్థాలను పారిశుధ్య కార్మికుల ద్వారా తొలగిస్తూ వ్యాధులు ప్రబలకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.తిరుగువారం సందర్భంగా వన దేవతల పూజారులు కన్నేపల్లి ఆలయం లో శుద్ధి కార్యక్రమం నిర్వహించి వన దేవతలకు దీప దూప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అమ్మవార్ల పూజ సామాగ్రి,పట్టు వస్త్రాలను పూజారులు భద్రపరుస్తారు.

# కేంద్రం నుండి వరదలా నిధులు

● కాంగ్రెస్ వద్ద నిధులే లేవు...ఇచ్చిన హామీలను అమలు చేయలేదు ● బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజల రక్తాన్ని పీల్చుకున్నారు
● ఆ రెండు పార్టీలకు ఎందుకు ఓటేయాలి● బీఆర్ఎస్ కారు పూర్తిగా రిపేరైంది...ఇంటర్నేషనల్ మెకానిక్ వచ్చినా బాగు చేయలేరు
● అందుకే కేసీఆర్ ఫాంహౌజ్ కే పరిమితమయ్యారు ● స్థానిక ఎమ్మెల్యే, పోలీసుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన కేంద్ర మంత్రి
● తక్షణమే విధుల్లోంచి తప్పించకపోతే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరిక

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:వేములవాడ మున్సిపాలిటీని బీజేపీకి అప్పగిస్తే కేంద్రం నుండి వరదల్లా నిధులు తీసుకొచ్చే బాధ్యత తాను తీసుకుంటానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హామీ ఇచ్చారు. ఎములాడను అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని చెప్పారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో మున్సిపాలిటీకి నయాపైసా ఇయ్యలేదని, అసలు రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులే లేవని అన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేశారన్నారు. అట్లాంటి కాంగ్రెస్ పార్టీ మళ్లీ మోసపూరిత హామీలతో ఓట్ల కోసం మీ ముందుకు వస్తోందన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజల రక్తాన్ని పీల్చుకున్నారని, ఆ రెండు పార్టీలకు ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు. ప్రశాంతంగా ఎన్నికలు జరగాలని తాము కోరుకుంటుంటే... వేములవాడ ఎమ్మెల్యే బీజేపీ నేతలను బెదిరిస్తూ అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యే బెదిరింపులపై చర్యలు తీసుకోవాల్సిన పోలీసులు ఆయనకే వంతపాడుతున్నారని అన్నారు. నా మంచితనాన్ని అలుసుగా తీసుకుంటే ఊరుకునేది లేదని, డీజీపీ, ఎస్పీని ఇక్కడికి రప్పించాల్సి ఉంటుందని హెచ్చరించారు. వేములవాడ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని నాంపల్లి, తిప్పాపూర్, వేములవాడ అంజనీ నగర్, మహంకాళి చౌరస్తా వద్ద జరిగిన స్ట్రీట్ కార్నర్ మీటింగుల్లో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాజీమంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, బీజేపీ సిరిసిల్ల ఇంఛార్జ్ మీసాల చంద్రయ్య, జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపీ, మాజీ అధ్యక్షులు ప్రతాప రామక్రిష్ణ, రాష్ట్ర నాయకులు చెన్నమనేని వికాస్ రావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

పోలీసులు బిజెపి కార్యకర్తలను బెదిరిస్తున్నారని, పోలీసులకు నేను చెబుతున్నా మేం ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని చూస్తున్నం. కాంగ్రెసోళ్ల మాటలు విని శాంతి భద్రతల సృష్టిస్తే మీరే ఇబ్బందుల్లో పడతారు. వచ్చి వేములవాడలోనే కూర్చుంటా. మీ డీజీపీ, ఎస్పీ ఇక్కడికే రావాల్సి ఉంటుంది. నా రిక్వెస్ట్ చేతగానితనంగా భావిస్తే...ఏం చేయాలో మాకు తెలుసు. మీ తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదన్నారు. బీఆర్ఎస్ పాపాలు అన్నీ ఇన్నీ కావు. రాజన్నను మోసం చేశారు. కాళేశ్వరం కూలింది. మల్లన్న సాగర్ దెబ్బతిన్నది. ఆ పాపాలన్నీ పెరిగినయ్ కాబట్టే బీఆర్ఎస్ ప్రభుత్వం కూలింది. 10 ఏళ్లు రాజ్యమేలిన బీఆర్ఎస్ ప్రజల రక్తం పీల్చుకుంది. సాక్షాత్తు ఎములాడ రాజన్నకే కేసీఆర్ శఠగోపం పెట్టిండు. గుడిని అభివృద్ధి చేస్తానని మోసం చేసిండు. బీఆర్ఎస్ నేతలు ప్రజలను రాచిరంపాన పెట్టారు. అవినీతిని ఏరులై పారించారు. కేంద్రం నిధులిస్తే... కమీషన్లు దండుకుని నిధులను డైవర్ట్ చేసింది. మరి బీఆర్ఎస్ కు ఎందుకు ఓటేయాలి? మళ్లీ ఆ పార్టీకి ఎందుకు ఓటేయాలి? కాంగ్రెస్ కు ఎందుకు ఓటేయాలి. 6 గ్యారంటీలను అమలు చేశారా? మహిళలకు రూ.2500 ఇచ్చారా? తులం బంగారం, స్కూటీ ఇచ్చారా? అవ్వాతాతలకు రూ.4 వేల పెన్షన్ ఇచ్చారా? నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలిచ్చారా? విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు ఇచ్చారా?... వాళ్లు ఏం చేశారని కాంగ్రెస్ కు ఓటేయాలి? అసలు కాంగ్రెస్ ప్రభుత్వం దగ్గర పైసలే లేవు. నన్ను కోసినా నయాపైసా రాదని సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డే మాట్లాడుతున్నడు. తెలంగాణకు తండ్రిలాంటి ముఖ్యమంత్రే చేతులెత్తేస్తే... ఇగ కాంగ్రెస్ కు ఓట్లు వేసి ఏం లాభం? అందుకే ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నేతలను గల్లాపట్టి నిలదీయండి. మీకెందుకు ఓటేయాలి? ఎట్లా అభివృద్ధి చేస్తారు? గతంలో ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయలేదని నిలదీయాలన్నారు. ప్రధాని మోడీ పేద కుటుంబం వచ్చారు కాబట్టే కేంద్రం నుండి పెద్ద ఎత్తున నిధులిస్తున్నారు. ఎములాడకు 14, 15 ఆర్థిక సంఘం పేరుతో 16 కోట్ల రూపాయలు ఇచ్చినం. 4 కోట్లకుపైగా ఎంపీ లాడ్స్



నిధులిచ్చిన. 13 కోట్ల రూపాయలకుపైగా అమ్రుత్ పథకం కింద నిధులిచ్చిన. స్వనిధి కింద 4 వేల మందికిపైగా చిరు వ్యాపారులకు స్వనిధి కింద రూ.6 కోట్లకుపైగా నిధులిచ్చినం. పేద విద్యార్థులందరికీ 20 వేల సైకిళ్లు ఇచ్చిన. టెన్త్ విద్యార్థులకు పరీక్ష ఫీజు చెల్లించిన. ప్రభుత్వ ఆసుపత్రుల్లో 2 కోట్ల విలువైన అత్యాధునిక మెడికల్ ఎక్విప్ మెంట్స్ ఇచ్చిన. ఎములాడకు ప్రధానిని తీసుకొచ్చిన. మున్సిపాలిటీని అప్పగిస్తే ఎములాడకు పెద్ద ఎత్తున నిధులు ఇస్తానని మోదీ నాకు చెప్పారు. ఆయన మాటకు మీకు చెబుతున్నా... నిధులు ఇచ్చేది మోదీ... తెచ్చేది నేను. వడ్డించోడు మనోడైతే ఆఖరి బంతిలో అన్ని వడ్డీస్తారు. కాబట్టి నిధులిచ్చే, తెచ్చే బీజేపీకి ఓటేసి వేములవాడ మున్సిపాలిటీని మోదీకి అప్పగించాలని కోరుతున్నా. కాంగ్రెస్, బీఆర్ఎస్ మోసపూరిత మాటలు నమ్మి మోసం పోవద్దు. ఈనెల 11న జరిగే పోలింగ్ లో పువ్వు గుర్తుకు ఓటేసి మున్సిపాలిటీ ఛైర్మన్ పీఠాన్ని బీజేపీకి గెలిపించండి. మళ్లీ చెబుతున్నా మున్సిపాలిటీని బీజేపీకి అప్పగిస్తే కేంద్రం నుండి వరదలా నిధులు తెచ్చే బాధ్యత నేను తీసుకుంటానన్నారు.

## ఫోన్ ట్యాపింగ్‌లో మరో సంచలనం

సంతోష్ రావు విచారణలో కవిత పేరు ప్రస్తావన!

● ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణలో తవ్విన కొద్ది సంచలనాలు వెలుగు చూస్తున్నాయి.



బ్యూరో తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో తవ్విన కొద్ది సంచలనాలు వెలుగు చూస్తూనే ఉన్నాయి. ఈ కేసులో ఇప్పటికే బీఆర్ఎస్ కీలక నేతలు కేటీఆర్, హరీశ్ రావు, సంతోశ్ రావుతో పాటు ఆ పార్టీ చీఫ్ కేసీఆర్ ను సిట్ అధికారులు ప్రశ్నించారు. వారి స్టేట్ మెంట్లు రికార్డు చేసి దర్యాప్తును ముందుకు తీసుకువెళ్తున్నారు. ఈ క్రమంలో ఇటీవల జోగినపల్లి సంతోశ్ రావు విచారణలో కొత్త కోణం వెలుగు చూసిందని ఫోన్ ట్యాపింగ్ సమచారంతో ల్యాండ్ సెటిల్ మెంట్ల వ్యవహారాన్ని సిట్ గుర్తించిందని ఓ ఆంగ్ల వెబ్ సైట్ కథనం వెలువరించింది. అక్రమ నిఘా ద్వారా సేకరించిన సమాచారాన్ని ఉపయోగించి ధరణి పోర్టల్ ద్వారా కోట్లాది రూపాయల భూ కుంభకోణాలకు, రంగారెడ్డి జిల్లాలో అత్యంత విలువైన భూ సెటిల్మెంట్లకు పాల్పడినట్లు నివేదికలు వెల్లడించాయని ఈ కథనం పేర్కొంది.

కవిత పేరు ప్రస్తావన:కేసీఆర్ కు వెన్నంటి ఉండే మాజీ ఎంపీ సంతోశ్ రావును గత నెల 26వ తేదీన సిట్ ప్రశ్నించింది. అయితే సంతోష్ కుమార్ను విచారిస్తున్న సమయంలో రంగారెడ్డి జిల్లా మాజీ కలెక్టర్ ప్రమేయం ఉన్న ఓ భూ లావాదేవీ గురించిన సమాచారం బయటపడిందని సిట్ వర్గాలు తెలిపినట్లు ఈ వెబ్ సైట్ పేర్కొంది. భూ వివాదాల్లో ఉన్న వ్యక్తుల గురించిన రహస్య సమాచారాన్ని సేకరించి, తద్వారా వారిని బలవంతంగా సెటిల్మెంట్లకు ఒప్పించాలని ఈ కేసులో ప్రధాన నిందితుడు, మాజీ ఎస్ఐబి చీఫ్ టి.ప్రభాకర్ రావుకు ఆదేశాలు అందినట్లు వర్గాలు తెలిపాయని అలాగే, ఈ కార్యకలాపాల వల్ల డిజిటల్ ఆధారాలు మిగిలిపోతున్నాయని నాటి బీఆర్ఎస్ నాయకురాలు కె.కవిత గతంలోనే నల్గొండకు చెందిన ఒక మాజీ మంత్రిని హెచ్చరించినట్లు కూడా ఆ వర్గాలు వెల్లడించాయని ఈ కథనం పేర్కొంది.రాత్రికి రాత్రే మాయం:రంగారెడ్డి జిల్లాలోని కొన్ని నిర్దిష్ట సర్వే నంబర్ల వివరాలను సిట్ సేకరించిందని రాత్రే మార్చినట్లు ఆరోపణలు ఉన్నాయని వర్గాలు తెలిపాయి. మనీ లాండరింగ్ నిరోధక పరిమాణం విపరీతంగా ఉందని సిట్ కు చెందిన ఓ అధికారి తమకు తెలిపినట్లు సదరు వెబ్ సైట్ పేర్కొంది.



ఏదులాపురం మున్సిపాలిటీని రోల్ మోడల్గా తీర్చిదిద్దుతాం : మంత్రి పొంగులేటి "రాష్ట్రంలో మన ప్రభుత్వం ఉంది.. మీ శ్రీనన్న మంత్రిగా కీలక స్థానంలో ఉన్నాడు. మీ దీవెనలతో ఏదంటే అది చేయగలిగే శక్తి నాకు వచ్చింది.. ఇక అభివృద్ధి చేసి చూపిస్తా" అని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 10,

# మంచి ఉన్నంత కాలమే మర్యాద - లేదంటే యుద్ధమే

## శక్తి ఇచ్చారు.. అభివృద్ధి చేసి చూపిస్తా

11, 28, 29, 30 వార్డుల్లో ఆయన విస్తృతంగా పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గత పాలకుల తీరుపై నిప్పులు చెరిగారు.

రావణ కాష్టాన్ని పారద్రోలారు: రాష్ట్ర ప్రజలు పదేళ్ల 'రావణాసుర' పాలనను అంతం చేసి, ప్రజా పరిపాలనను తెచ్చుకున్నారని మంత్రి వ్యాఖ్యానించారు. "మంచి ఉన్నంత కాలమే మర్యాద ఉంటుంది.. అది లేనప్పుడు యుద్ధం చేయాల్సిందే" అని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వం కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిందని, పేదల ఇళ్ల కంటే దొరల ఇళ్లకే ప్రాధాన్యత ఇచ్చిందని ఆరోపించారు. కనీసం హాస్టల్ విద్యార్థులకు సరిగ్గా అన్నం పెట్టలేని వారు నేడు కబుర్లు చెబుతున్నారని, అలాంటి వారిని నమ్మవద్దని కోరారు.

పార్టీ రంగులు చూడబోం-పేదరికమే ప్రామాణికం:సొంతింటి కల నెరవేర్చే విషయంలో రాజకీయాలకు తావులేదని మంత్రి స్పష్టం చేశారు. "మీరు ఏ పార్టీకి ఓటు వేశారనేది నాకు అనవసరం. మీరు అర్హులైన పేదవాళ్లయితే చాలు.. పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి తీరుతాం" అని ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా రూ. 22,500 కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టామని, వచ్చే ఏప్రిల్ నుంచి మరో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ చేస్తామని వెల్లడించారు. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీఖునే జీతాలు వంటి వాటితో నేడు ప్రతి ఇల్లూ సంతోషంగా ఉందన్నారు.

పెద్ద కొడుకుగా బాధ్యత నాది:ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఒక మేటి (రోల్ మోడల్) మున్సిపాలిటీగా తీర్చిదిద్దే బాధ్యతను తాను తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు. "మీ ఇంటి పెద్ద కొడుకుగా మీ సమస్యలన్నీ తీరుస్తాను. తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ పనులన్నీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాను" అని భరోసా ఇచ్చారు. మాటలు చెప్పే వారిని కాకుండా, పని చేసే వారిని గుర్తించాలని ప్రజలను కోరారు.

డిపాజిట్లు రాకుండా బుద్ధి చెప్పండి:ఈ నెల 11న జరిగే ఎన్నికల్లో ప్రత్యర్థులకు డిపాజిట్లు రాకుండా బుద్ధి చెప్పాలని మంత్రి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థులు తుమ్మల బిక్షం (10వ వార్డు), పేరం వెంకటలక్ష్మి (11వ వార్డు),వెంపటి ఉమ (29వ వార్డు), కొట్టం శిరీష (30వ వార్డు)లను హస్తం గుర్తుపై ఓటర్లను అభ్యర్థించారు.




# తెలంగాణ మున్సిపల్ ప్రచారానికి పవన్ కల్యాణ్

● ఇప్పటికే బీజేపీకి మద్దతు ప్రకటించిన జనసేనాని ● 7, 8 తేదీల్లో ప్రచారానికి ఏర్పాట్లు
● పవన్ కల్యాణ్‌ను కలసి ప్రచారానికి ఆహ్వానించిన తెలంగాణ బీజేపీ నేతలు

హైదరాబాద్ : తెలంగాణ పురపాలక ఎన్నికల్లో జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రచారం నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 7,9 తేదీల్లో బీజేపీ అభ్యర్థుల తరపున మున్సిపాలిటీల్లో ప్రచారం చేసేందుకు ఆయన తెలంగాణ రానున్నారు. ఈ విషయాన్ని జనసేన కేంద్ర కార్యాలయం అధికారికంగా వెల్లడించింది. ఎన్నికల ప్రచారానికి సంబంధించిన రూట్మ్యాప్ను త్వరలో ప్రకటించనున్నారు.పవన్ కల్యాణ్తో తెలంగాణ బీజేపీ నేతల భేటీ : తెలంగాణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈసారి అత్యధిక స్థానాల్లో గెలుపొందడమే లక్ష్యంగా బీజేపీ వ్యూహాలను రచిస్తోంది. ఓవైపు పార్టీ శ్రేణులందరినీ ఒక్కతాటిపైకి తీసుకొస్తూ మరోవైపు ప్రముఖులతో ఎన్నికల ప్రచారం నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఏపీ ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ను తెలంగాణ బీజేపీ నేతలు కలవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సందర్భంగా వారి మధ్య పలు అంశాలు చర్చకు వచ్చినట్లుగా తెలిసింది.

పురపాలక ఎన్నికల్లో బీజేపీకి పవన్ కల్యాణ్ మద్దతు : కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావులు మంగళవారం ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులు, పురపాలక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించినట్లుగా ఆ పార్టీ నేతలు వెల్లడించారు. మున్సిపల్ ఎన్నికల్లో జనసేన తరపున బీజేపీకి సంపూర్ణ మద్ధతు ఇస్తున్నట్లుగా పవన్ స్పష్టం చేశారని పార్టీ వర్గాలు తెలిపాయి. ఏపీలో కూటమి ధర్మాన్ని ఏవిధంగానైతే పాటిస్తున్నారో ఇక్కడ కూడా అదే స్ఫూర్తితో బీజేపీ విజయానికి జనసేన సైనికులు కృషి చేస్తారని భరోసా ఇచ్చినట్లు తెలిపారు. బీజేపీ అభ్యర్థుల గెలుపునకు రాష్ట్రంలో పర్యటించేందుకు, బహిరంగ సభల్లో పాల్గొనేందుకు పవన్ సానుకూలంగా స్పందించారని రామచందర్ రావు వెల్లడించారు.

లేఖ విడుదల చేసిన జనసేన పార్టీ : మరోవైపు బీజేపీకి మద్దతు ప్రకటిస్తున్నట్లు జనసేన కేంద్రకార్యాలయం కూడా ఓ లేఖను విడుదల చేసింది. తెలంగాణలో జరగబోయే పురపాలక ఎన్నికల ప్రచారంలో జనసేన అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పాల్గొనాలని నిర్ణయించుకున్నట్లుగా అందులో పేర్కొంది. ఫిబ్రవరి 7,8 తేదీల్లో పలు మున్సిపాలిటీల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం తెలిపింది. అయితే పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ఇంకా విడుదల కావాల్సి ఉంది. సినీనటుడిగా, రాజకీయనేతగా పవన్కు ఉన్న చరిష్మాను బీజేపీ ఉపయోగించుకోవాలని భావిస్తోంది ఈ నేపథ్యంలోనే పురపాలక ఎన్నికల్లో ఆయనతో ప్రచారం చేయించాలని నిర్ణయించినట్లుగా తెలిసింది.

బీజేపీ దృష్టి ఈ మూడింటిపైనే : సార్వత్రిక ఎన్నికల్లో ఎనిమిది స్థానాలు కైవసం చేసుకున్న బీజేపీ ప్రస్తుతం జరిగే మున్సిపల్ ఎన్నికల్లో మంచి ఫలితాలను సాధించాలన్న ప్రయత్నాల్లో 7 నగరపాలక సంస్థలకు ఎన్నికలు జరుగుతుండగా



ఇందులో 3 చోట్ల బీజేపీ ఎంపీలున్నారు. నిజామాబాద్ ఎంపీతో పాటు ఎమ్మెల్యే కూడా ఉండగా, కరీంనగర్ నుంచి కేంద్రమంత్రి బండి సంజయ్, మహబూబ్నగర్ నుంచి పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డి.కె అరుణ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. రాష్ట్రంలో ఈ మూడింటిపై బీజేపీ పూర్తిగా దృష్టి కేంద్రీకరించగా జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ బుధవారం మహబూబ్నగర్ సభకు హాజరవ్వనున్నారు. కేంద్ర మంత్రి కిషన్రెడ్డి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, ఎంపీ లక్ష్మణ్ తదితరులతో పాటు కేంద్రం నియమించిన త్రిసభ్య కమిటీ సభ్యులు కూడా ఎన్నికల ప్రచారంలో పాల్గొనున్నారు.

# పోరాటం ఆగదు

● పార్లమెంటు ప్రాంగణంలో ఎంపీ నిరసన,
● బీజేపీ తీరుపై ఎంపీ కిరణ్ కుమార్‌రెడ్డి ఆగ్రహం




న్యూఢిల్లీ : లోక్సభ సమావేశాల్లో అధికార పార్టీ వైఖరి నిరసిస్తూ పార్లమెంటు ప్రాంగణంలో కాంగ్రెస్ ఎంపీలు నిరసనకు దిగారు. పిఎం ఈజ్ కాంప్రమైజ్ డ్ ' అనే పోస్టర్ పట్టుకుని నిరసన తెలిపారు. అంతేకాదు మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు సభ్యులు. ఉన్నట్లు సభ్యుల నిరసన వెనుక అసలేం జరిగింది?

మంగళవారం లోక్సభ నుంచి 8 మంది ఎంపీలను సస్పెండ్ చేశారు స్పీకర్. లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతున్న సమయంలో బీజేపీ సభ్యులు అనురాగ్ ఠాగూర్,నిశికాంత్ దూబే లాంటి నేతలు పదే పదే అడ్డుతగిలారు. ఆ తర్వాత స్పీకర్ మరొక సభ్యుడికి మైక్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో స్పీకర్ వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్ ఎంపీలు పోడియం వద్దకు వెళ్లారు.దీనిపై ఆగ్రహించిన స్పీకర్, 8 మంది ఎంపీలను సస్పెండ్ చేశారు. బుధవారం ఉదయం సమావేశాల ప్రారంభానికి ముందు సస్పెండ్ అయిన లోక్సభ మెయిన్ గేటు వద్ద నిరసనకు దిగారు. లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కూడా సభ్యుల నిరసనకు గొంతు కలిపారు. దీనికి కాంగ్రెస్ సహా విపక్షాల సభ్యులు మద్దతు తెలిపాయి.పాలకపక్షం వైఖరిని ఎండగట్టిన సభ్యులు, ఎంపీ కిరణ్కుమార్ రెడ్డి ఆగ్రహం ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్కుమార్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్లో వాస్తవాలు బయటకు రాకుండా బీజేపీ అడ్డుకుంటుందని దుయ్యబట్టారు. ఎంపీల నోరును నొక్కే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తోందన్నారు. పార్లమెంటు సమావేశాలను సజావుగా నడపాలనే ఉద్దేశం పాలక పక్షానికి లేదన్నారు.దేశంలో ప్రజా సమస్యలపై పార్లమెంటులో మాట్లాడనివ్వడం లేదని ఆరోపించారు. ఈ విషయంలో బీజేపీ ఇష్టానుసారంగా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. మమ్మల్ని ప్రజలు గెలిపించింది ప్రజా సమస్యలను పార్లమెంటులో ప్రస్తావించడం కోసమని అన్నారు. పాలక పక్షం చేస్తున్న ఇలాంటి పనులను తాము అడ్డుకుంటున్నామనే ఒక్క కారణంతో గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు.గొంతు నొక్కిన మాత్రాన ఆగే ప్రయత్నం చేయమని కుండబద్దలు కొట్టేశారు. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం, ఆర్మీ మాజీ చీఫ్ నరవణె పుస్తకం, టారిఫ్లపై మోదీ లొంగిపోయారని ఆరోపిస్తూ పార్లమెంట్ ఆవరణలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు కాంగ్రెస్ ఎంపీ సభ్యులు.

# గ్రేటర్ చుట్టుపక్కల పట్టు కోసం పార్టీల పోరు

● జీహెచ్ఎంసీ శివారు మున్సిపల్ ఎన్నికలపై పార్టీల దృష్టి ●అసెంబ్లీ ఎన్నికలను తలపిస్తున్న అభ్యర్థుల ప్రచారం
● గెలుపే లక్ష్యంగా నేతల వ్యూహ ప్రతివ్యూహాలు ● మూడు జిల్లాల పరిధిలో మొత్తం 11 మున్సిపాలిటీలు ఎన్నికలు

హైదరాబాద్ : హైదరాబాద్ నగర శివారు మున్సిపల్ ఎన్నికల్లో పాగా వేసేందుకు ప్రధాన రాజకీయ పార్టీలు వ్యూహప్రతివ్యూహాలు పన్నుతున్నాయి. ఈ కార్పొరేషన్లలో విజయావకాశాలు జీహెచ్ఎంసీపై పరోక్ష ప్రభావం ఉంటుందని అంచనా వేస్తున్నాయి. ఫిబ్రవరి 11న మున్సిపల్ ఎన్నికల పోలింగ్ జరుగనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శివారులో ఎన్నికల ప్రచారం జోరందుకుంది. ఆయా పార్టీల ఇన్చార్జులు, ఎమ్మెల్యేలు, జిల్లా అధ్యక్షులపై నగరాల్లో గెలుపు బాధ్యతల భారం మోపారు. ముఖ్యంగా శివారు పట్టణాల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీల మధ్య పోటీ రసవత్తరంగా సాగనుంది. సాధారణ ఎన్నికలను తలపించే విధంగా అభ్యర్థులు ప్రచారం ప్రారంభించారు. మూడు జిల్లాల పరిధిలో మొత్తం 11 మున్సిపాలిటీలకు ఎన్నికలు జరుగుతున్నాయి.

ఎమ్మెల్యేలదే బాధ్యత :కాంగ్రెస్ పార్టీ ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలకు, ఇంఛార్జి మంత్రికి బాధ్యతలు అప్పగించింది. రంగారెడ్డి జిల్లా ఇంఛార్జి మంత్రి శ్రీధర్బాబు మున్సిపాలిటీల బాధ్యత తీసుకున్నారు. మరోవైపు శివారు ప్రాంతాల్లో జెండా ఎగురవేసి కాంగ్రెస్కు చెక్ పెట్టాలని బీఆర్ఎస్ సైతం గట్టి ప్రయత్నాలు చేస్తోంది. బీజేపీ పట్టు నిలుపుకొనేందుకు పలు ప్రాంతాల్లో ఢీకొడుతోంది.

ఆమన్గల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ మధ్య ముక్కోణపు పోటీ ఉంది. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి (కాంగ్రెస్), మాజీ ఎమ్మెల్యే జైపాల్యాదవ్ (బీఆర్ఎస్), బీజేపీ సీనియర్ నేత ఆచారికి ఈ ఎన్నికలు ప్రతిష్ఠాత్మకంగా మారాయి. అలాగే జనరల్ కేటగిరి కావడంతో పలువురు పీఠంపై కన్నేశారు.

చేవెళ్ల, శంకర్పల్లి మున్సిపాలిటీలు జనరల్ కేటగిరి కింద ఉన్నాయి. మొయినాబాద్ ఎస్సీ జనరల్కు రిజర్వు అయింది. బీఆర్ఎస్ తరపున ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి బాధ్యతలు తీసుకున్నారు. కాంగ్రెస్ తరపున మంత్రి శ్రీధర్బాబు, బీజేపీ నుంచి ఎంపీ కొండా విశ్వేశ్వర్రెడ్డి వ్యూహాలు రూపొందిస్తున్నారు.గతంలో ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ చెరోసారి గెలుపొందాయి. ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్రెడ్డి తమ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం వారు శాయశక్తులా కృషి చేస్తున్నారు.షాద్నగర్ మున్సిపాలిటీని బీసీలకు కేటాయించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మంత్రి శ్రీధర్బాబు పర్యవేక్షిస్తున్నారు. బీఆర్ఎస్ తరపున మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పర్యవేక్షిస్తున్నారు.పటాన్చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ జనరల్ మహిళకు, ఇంద్రేశం ఎస్సీ మహిళకు రిజర్వు అయింది. ఎమ్మెల్యే మహిపాల్రెడ్డి బహిరంగంగా రాకున్నా సోదరుడు బీఆర్ఎస్ తరపున తిరుగుతున్నారు. కాంగ్రెస్ తరపున కాటా శ్రీనివాస్గౌడ్ బాధ్యతలు తీసుకున్నారు.మేడ్చల్ నియోజకవర్గం అలియాబాద్ జనరల్ మహిళకు, మూడు చింతలపల్లి ఎస్సీ మహిళకు, ఎల్లంపేట్ ఎస్టీ మహిళకు కేటాయించారు. కాంగ్రెస్ తరపున జిల్లా అధ్యక్షుడు వజ్రేష్యాదవ్, బీఆర్ఎస్ తరపున ఎమ్మెల్యే మల్లారెడ్డి వ్యూహాలు రూపొందిస్తున్నారు.

కాంగ్రెస్ : ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ అన్ని కార్పొరేషన్లు, అత్యధిక పురపాలక సంఘాలను దక్కించుకోవడానికి పలు ప్రయత్నాలు చేస్తోంది. లోక్సభ నియోజకవర్గాల వారీగా మంత్రులకు ఇన్చార్జి బాధ్యతలు అప్పగించింది. ఎన్నికల నోటిఫికేషన్ రాకముందు నుంచే మంత్రులతో పాటు పీసీసీ అధ్యక్షుడు మహేశు ్కమార్ గౌడ్ నగరపాలక, పురపాలక సంస్థల్లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొని ప్రచారానికి శ్రీకారం చుట్టారు. మంత్రులకు ఇప్పటికే దిశానిర్దేశం చేసిన ముఖ్యమంత్రి ఇన్చార్జి మంత్రుల పనితీరుకు ఈ ఎన్నికలు నిదర్శనంగా ఉంటాయని తెలిపింది. అంతేకాకుండా తమ నియోజకవర్గాల్లోని నగరపాలక, పురపాలక సంఘాలతో పాటు ఇన్చార్జులుగా ఉన్న చోట గెలిపించుకోవడానికి పెద్ద ఎత్తున ప్రచారానికి ఏర్పాట్లు చేసుకొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఎన్నికల జరిగే నగరపాలక, పురపాలక సంస్థల్లో కాకుండా సమీపంలోని గ్రామీణ ప్రాంతాల్లో 5 రోజులపాటు రోజుకో సభలో పాల్గొనే అవకాశం ఉంది.

బీఆర్ఎస్ ప్రచారం : రెండేళ్లలో కాంగ్రెస్ అన్ని రంగాల్లో విఫలమైందని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రానికి ఏమీ చేయలేదని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ వ్యూహరచన చేసింది. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఏమీ నెరవేర్చలేదని బాకీ కార్డు పేరుతో ఇంటింటికి ప్రచారం చేయాలని నిర్ణయించింది. నగరపాలక, పురపాలక సంఘాల వారీగా నియమించిన ఇన్చార్జులు, జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యేలు ప్రచారంలో ముమ్మరంగా పాల్గొననున్నారు. కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, శాసనసభలో పార్టీ ఉప చేయడం ద్వారా ఎక్కువ స్థానాలు దక్కించుకోవాలనే ప్రయత్నాల్లో పార్టీ ఉంది.

# ఎమ్మెల్యే సంజయ్‌పై దాఖలైన అనర్హత పిటిషన్ కొట్టివేత

● ఆధారాలు చూపలేకపోయారన్న స్పీకర్ ● బి ఆర్ ఎస్ శాసన సభ్యుడనే అంటున్న డాక్టర్ సంజయ్
● ఎమ్మెల్యేకు క్లీన్ చిట్ ఇవ్వడం స్పీకర్ పదవికున్న గౌరవాన్ని దెబ్బతీయడమేనన్న కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: జగిత్యాల శాసనసభ్యుడు సంజయ్కు ఊరట లభించింది. ఆయనపై దాఖలైన అనర్హత పిటిషన్ను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కొట్టేశారు. సంజయ్పై అనర్హత కోరుతూ బీఆర్ఎస్ నేతలు పిటిషన్ వేశారు. దానిని కొట్టేస్తూ స్పీకర్ ఇవాళ తీర్పును వెలువరించారు. పార్టీ మారారనడానికి సరైన ఆధారాలు లేవని సభాపతి పేర్కొన్నారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల విచారణకు సంబంధించి ఈ నెల 6లోపు పురోగతిని సుప్రీంకోర్టుకు స్పీకర్ నివేదించాల్సి ఉంది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్లోకి చేరినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న 10 మంది ఎమ్మెల్యేలపై విచారణ జరపాలని సుప్రీంకోర్టు స్పీకర్ను ఆదేశించిందిన విషయం తెలిసిందే. అందులో భాగంగా ఇప్పటికే 8మంది ఎమ్మెల్యేలకు సంబంధించి విచారణను స్పీకర్ పూర్తి చేశారు. ఇందులో సంజయ్ మినహా మిగతా ఏడుగురి పిటిషన్లను కొట్టేశారు. సంజయ్ పిటిషన్పై తీర్పును ఇవాళ ప్రకటించారు. కడియం శ్రీహరి, దానం నాగేందర్పై దాఖలైన పిటిషన్ల విచారణను ఫిబ్రవరి 19వ తేదీకి వాయిదా వేశారు.

నేను బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేనే : స్పీకర్ ప్రసాద్ కుమార్ తీర్పుపై జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ స్పందించారు. తాను బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేనని ఆయన స్పష్టం చేశారు. తన జీతం నుంచి నెలకు రూ.5వేలు ఆ పార్టీకి కట్ అవుతున్నట్లుగా తెలిపారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేనే అని అఫిడవిట్ ఇచ్చానని సంజయ్ తెలిపారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ బిల్లులు పెట్టి, విప్ జారీ చేస్తే మద్దతు ఇస్తానని స్పష్టం చేశారు. జగిత్యాల అభివృద్ధి కోసం సీఎం, కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నానని వివరించారు.

నేను బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేనే : డాక్టర్ సంజయ్

“నేనూ బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన. ఈనాటికి కూడా నేను బీఆర్ఎస్ ఎమ్మెల్యేనే. జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నా. నేను సీఎంను డిసెంబర్లో కలిసా. ఆరోజే సీఎంవో ఆఫీసు నుంచి లెటర్ కూడా వచ్చింది. తర్వాత కూడా కలిసి కొన్ని నిధుల విడుదలయ్యేందుకు కృషి చేశా. ఆ తర్వాత జూన్లో సీఎంను కలవడానికి పోతే తెల్లవారే ఎలాంటి అధికారిక సమాచారం లేకుండా నాకు కండువా కప్పితే బీఆర్ఎస్ నాయకులు వచ్చి నా హాస్పిటల్ మీద దాడి చేశారు. నాకు ఒక్క అవకాశం కూడా ఇవ్వలేదు వివరణ ఇవ్వడానికి. రేపటి రోజు బీఆర్ఎస్ పార్టీ ఏదైనా బిల్లు కోసం విప్ జారీ చేస్తే మద్దతు ఇవ్వమంటే ఇస్తా” అని జగిత్యాల ఎమ్మెల్యే –డాక్టర్ సంజయ్, చెప్పారు.

అలా చేయడం రాజ్యాంగానికే గొడ్డలిపెట్టు : ఎమ్మెల్యే సంజయ్పై దాఖలైన అనర్హత పిటిషన్ను స్పీకర్ కొట్టేయడంపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా కేటీఆర్ స్పందించారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లను శాసనసభాపతి వరుసగా కొట్టివేస్తున్న తీరు రాజ్యాంగానికే గొడ్డలిపెట్టని కేటీఆర్ విమర్శించారు. సాక్షాత్తూ ముఖ్యమంత్రే స్వయంగా జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్కు కండువా కప్పి కాంగ్రెస్లో చేర్చుకున్న ఫోటోలు, వీడియోలు కళ్లముందు కనిపిస్తున్నా ఆధారాలు లేవని అనర్హత పిటిషన్ను తిరస్కరించడం అర్థరహితమని ఆక్షేపించారు.అటు సుప్రీంకోర్టు తీర్పు, ఇటు ప్రజాతీర్పును కాలరాసి గోడ దూకిన ఎమ్మెల్యేలపై రాజ్యాంగబద్ధంగా చర్య తీసుకోకుండా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నడుచుకోవడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని కేటీఆర్ మండిపడ్డారు. ఓవైపు జగిత్యాలలో మున్సిపల్ ఎన్నికల వేళ అసలు కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డి దుమ్మెత్తిపోస్తున్న తరుణంలోనే ఫిరాయింపు ఎమ్మెల్యేకు క్లీన్ చిట్ ఇవ్వడం స్పీకర్ పదవికున్న గౌరవాన్ని దెబ్బతీయడమేనని విమర్శించారు. ఏకపక్ష నిర్ణయాన్ని ప్రజలు గమనిస్తున్నారు : స్పీకర్ నిర్ణయంపై



బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి స్పందించారు. ఆయన న్యాయబద్ధంగా పనిచేయట్లేదని ఆరోపించారు. బహిరంగంగా పార్టీ మారినట్లు అర్థమవుతున్నప్పటికీ చర్య తీసుకోకపోవడం దురదృష్టకరమని జగదీశ్రెడ్డి అన్నారు. స్పీకర్ ఏకపక్ష నిర్ణయం ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ చర్యల పట్ల ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని జగదీష్ రెడ్డి జోస్యం చెప్పారు.”బహిరంగంగానే మా పార్టీ మారిన ఎమ్మెల్యేలు గతంలోనే కాంగ్రెస్ సమావేశాల్లో, ఏఐసీసీ సభల్లో పాల్గొన్నారు. అవన్నీ స్పీకర్కు సబ్మిట్ చేసినప్పటికీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇంత స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ స్పీకర్ పిటిషన్ డిస్మిస్ చేయడం దురదృష్టకరం. అయినప్పటికీ మేం న్యాయస్థానాల్లో తేల్చుకుంటాం. స్పీకర్ ఏకపక్ష నిర్ణయాన్ని ప్రజలందరూ గమనిస్తున్నారు.

# మున్సిపోల్స్‌లో ‘సోషల్’ వార్

● సోషల్ మీడియాలో ప్రధాన పార్టీల పరస్పర ఆరోపణలు
● వార్డుల స్థాయిలో ప్రత్యేక వాట్సాప్ గ్రూపులు




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాజకీయ పోరు కొత్త మలుపు తిరిగింది. రోడ్లపై, వీధుల్లో ఫ్లెక్సీల ఏర్పాటు, పార్టీ కండువాలు కప్పుకొని గల్లీల్లో ప్రచారంతో పాటు సోషల్ మీడియాలోనూ ప్రధాన పార్టీలు తలబడుతున్నాయి. ఫేస్బుక్, వాట్సాప్ గ్రూపులు, ఎక్స్ వేదికగా చేసుకుని పరస్పర ఆరోపణలతో మెదక్ జిల్లాలో సోషల్ వార్ కొనసాగుతోంది. అధికార పార్టీ అభివృద్ధి పనుల ఫొటోలు, వీడియోలు విడుదల చేస్తున్నది. ప్రతిపక్ష పార్టీలు ఆయా పనులు కాగితాలకే పరిమితమయ్యాయని ఆరోపణలు చేస్తున్నాయి. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, అసంపూర్తిగా ఉన్న పనులను ప్రస్తావిస్తూ వీడియో క్లిప్పింగ్లు వైరల్ చేస్తున్నాయి.దీంతో ప్రధాన సమస్యలైన తాగునీరు, డ్రైనేజీలు, రోడ్ల గురించి చర్చ జరగడం లేదని విమర్శలు వస్తున్నాయి. ఇది చాలదన్నట్లు వాట్సాప్లో ఫేక్ మెసేజ్లు, ఎడిట్ చేసిన వీడియోలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. దీనిపై ఎన్నికల అధికారులు, సైబర్ విభాగం అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ప్రజలు భావిస్తున్నారు. సోషల్ మీడియా కోడ్ అమలుపై కఠిన చర్యలు తీసుకోవలన్న డిమాండ్ కూడా పెరుగుతోంది. మెదక్ జిల్లా కేంద్రంలో వార్డుస్థాయి యువ నాయకులతో పాటు ప్రత్యేక సోషల్ మీడియా టీమ్లు రంగంలోకి దిగాయి. ఒక పార్టీ చేసిన పోస్టుకు వెంటనే కౌంటర్ పోస్టులు, ట్రోల్స్ వస్తుండడంతో రాజకీయ చర్చలు వ్యక్తిగత విమర్శల దిశగా మళ్లుతున్నాయి. కొన్నిచోట్ల అభ్యర్థుల వ్యక్తిగత జీవితాలను టార్గెట్ చేస్తూ పోస్టులు పెట్టడం వివాదస్పదంగా మారుతోంది.వార్డు స్థాయిలో ప్రత్యేక వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి అభ్యర్థి ఫొటోలు, వీడియోలు, నినాదాలను విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. యువత రాజకీయాల్లోకి రావడానికి సోషల్ మీడియా సులువైన వేదికగా మారింది. నేరుగా నేతలతో భేటీ అవసరం లేకుండా తమ అభిప్రాయాలను బయట పెట్టే అవకాశం లభిస్తోంది. అభివృద్ధి పనుల ఫొటోలు, లోపాలపై విమర్శలు ప్రభుత్వ పథకాలపై చర్చలు... అన్నీ ఇప్పుడు ఫోన్ స్క్రీన్ మీదే జరుగుతున్నాయి. ఏదోవిధంగా యువత రాజకీయాల్లో భాగం కావడం రాజకీయ అవగాహన కంటే భావోద్వేగాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తూ, ధ్రువీకరణ లేని సమాచారాన్ని షేర్ చేయడం పెరిగిందన్న విమర్శలు ఉన్నాయి. ఎడిట్ చేసిన వీడియోలు, పాత ఫొటోలను తాజా సమాచారమంటూ ప్రచారం చేయడంతో యువ ఓటర్లలో గందరగోళం ఏర్పడుతోంది. వాస్తవమేదైనా తమ పోస్టులు ఎంత వైరల్ అయ్యాయన్నదే ముఖ్యంగా మారింది. దీంతో వార్డుల్లో సమస్యలు పక్కకు నెట్టబడుతున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మున్సిపాలిటీల్లో గత పాలనలో జరిగిన పనులపై సోషల్ మీడియాలో వాదోపవాదాలు హోరెత్తిస్తున్నారు. మీ హయాంలో ఏం చేశారంటే... మీ హయాంలో ఏం చేస్తున్నారు.. అంటూ ఒకరిపై ఒకరు విరుచుకుపడుతున్నారు. దీంతో ప్రధాన సమస్యలైన తాగునీరు, డ్రైనేజీలు, రోడ్ల గురించి చర్చ జరగడం లేదని విమర్శలు వస్తున్నాయి. ఇది చాలదన్నట్లు వాట్సాప్లో ఫేక్ మెసేజ్లు, ఎడిట్ చేసిన వీడియోలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. దీనిపై ఎన్నికల అధికారులు, సైబర్ విభాగం అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ప్రజలు భావిస్తున్నారు. సోషల్ మీడియా కోడ్ అమలుపై కఠిన చర్యలు తీసుకోవలన్న డిమాండ్ కూడా పెరుగుతోంది. మొత్తానికి మున్సిపల్ ఎన్నికల వేళ బ్యాలెట్కు ముందే డిజిటల్ బ్యాటిల్ హీటెక్కింది.

మున్సిపాలిటీల్లోని ఆయా పార్టీల సోషల్ మీడియా టీమ్లలో యువతే ఎక్కువగా కనిపిస్తున్నారు. వార్డు స్థాయిలో ప్రత్యేక వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి అభ్యర్థి ఫొటోలు, వీడియోలు, నినాదాలను విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. యువత రాజకీయాల్లోకి రావడానికి సోషల్ మీడియా సులువైన వేదికగా మారింది. నేరుగా నేతలతో భేటీ అవసరం లేకుండా తమ అభిప్రాయాలను బయట పెట్టే అవకాశం లభిస్తోంది. అభివృద్ధి పనుల ఫొటోలు, లోపాలపై విమర్శలు ప్రభుత్వ పథకాలపై చర్చలు... అన్నీ ఇప్పుడు ఫోన్ స్క్రీన్ మీదే జరుగుతున్నాయి. ఏదోవిధంగా యువత రాజకీయాల్లో భాగం కావడం ప్రజాస్వామ్యానికి మంచి సంకేతమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# గులాబీ పార్టీలో టికెట్ల అమ్మకం గోల..!

●టిక్కెట్లు వెళ్లినందుకు శాపనార్థాలు పెడుతున్న బిఆర్ఎస్ నేతలు ●పార్టీని నమ్ముకున్న వారిని మోసం చేస్తున్నారని ఆరోపణ
●రాజకీయ జీవితాన్ని పరీక్షించుకోవాల్సిన తమకు మోసం ఎందుకని ప్రశ్న ● రోడ్డున పడుతున్న వారు ఎలా గెలుస్తారు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:మున్సిపల్ ఎన్నికల వేళ బీఆర్ఎస్ పార్టీలో మరో కొత్త జగడం తెరపైకి వచ్చింది. చాలా కాలంగా పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న వారికి మున్సిపల్ ఎన్నికల్లో టికెట్ దక్కుతుందని, ఈసారైనా తమ రాజకీయ జీవితాన్ని పరిక్షించుకోవాలని ఆశగా ఎదురుచూసిన వారికి నిరాశే ఎదురైంది. దీంతో వారంతా సొంత పార్టీపైనే తీవ్ర విమర్శలు చేస్తున్నారు. పార్టీ కోసం మొదటి నుంచి పనిచేసిన వారికి కాకుండా ఇతరులకు ఎలా ఇస్తారని స్థానిక ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలను సదరు నేతలు నిలదీస్తున్నారు. అంతటితో ఆగకుండా మున్సిపల్ ఎన్నికల్లో ప్రచారం కోసం ముద్రించిన కరపత్రాలు, పార్టీ కండువాలను పలు చోట్ల తగలబెట్టారు. ఈ విషయం ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసింది. టికెట్లు అమ్ముకుంటారా?గత సర్పంచ్ ఎన్నికల్లో టికెట్లు ఆశించి భంగపడిన నేతలకు ఈసారి అవకాశం కల్పిస్తామని స్థానిక నేతలు ఆశలు కల్పించినట్టు తెలుస్తున్నది. అయితే, ఈసారి టికెట్ తమకే వస్తుందని సర్వం ఏర్పాట్లు చేసుకుని సిద్ధంగా ఉన్న వారికి చివరి నిమిషంలో టికెట్ రాలేదని తెలిసి తీవ్ర ఆవేదనకు గురైనట్టు తెలుస్తోంది. ఈ క్రమంలోనే పలు చోట్ల బీఆర్ఎస్ నేతలు రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టినట్టు సమాచారం. దీనికి తోడు పార్టీ నేతలకు శాపనార్థాలు పెట్టినట్టు తెలుస్తున్నది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఈ వ్యవహారం కాస్త సీరియస్గానే మారింది. మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఇంటి ఎదుట పలువురు బీఆర్ఎస్ నేతలు కరప్రతాలు, కండువాలను దగ్ధం చేశారు. టికెట్లు అమ్ముకుని మమ్మల్ని మోసం చేస్తావా? అంటూ ఆయన ఇంటి ఎదుట పెద్దఎత్తున నిరసనలు తెలిపినట్టు తెలుస్తున్నది. పురుగుల మందు డబ్బాతో..ఇక చొప్పదండిలోనూ ఇదే తరహా ఘటన దర్శనమిచ్చింది. ఓ మహిళ తనకు టికెట్ దక్కలేదని రోడ్డుపై బైఠాయించి బీఆర్ఎస్ స్థానిక లీడర్లపై దుమ్మెత్తిపోసింది. మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తమకు టికెట్ ఇస్తానని నమ్మించి చివరి నిమిషంలో వేరే వారికి అమ్ముకున్నారని ఆరోపిస్తూ దంపతులు ఆయన ఇంటి వద్ద పురుగుల మందు డబ్బా పట్టుకుని ఆత్మహత్యా చేసుకుంటామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే మున్సిపల్ ఎన్నికల వేళ పార్టీ పెద్దలకు సిట్ రూపంలో ప్రతికూల పరిస్థితులు ఏర్పడితే.. తాజాగా జిల్లా, స్థానిక నేతల తీరుతో కిందిస్థాయిలోనూ పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందని పార్టీలోనే అంతర్గతంగా చర్చ జరుగుతున్నట్టు తెలుస్తున్నది. పార్టీలో టికెట్ల అమ్ముడు వ్యవహారంపై గులాబీ పెద్దలు వెంటనే స్పందించి తమకు న్యాయం చేయాలని ఆశావహులు కోరుతున్నారు. ఇప్పటికే పార్టీ అధికారానికి దూరం అయ్యిందని.. నిజాయితీగా పార్టీ కోసం పనిచేసే వారికి టికెట్లు ఇవ్వకపోతే భవిష్యత్లో అధికారంలోకి రావడం కష్టమేనని పలువురు నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ప్రజలతో మమేకమై పార్టీ కోసం కష్టించి పనిచేసే వారికి కాకుండా, నిన్న గాక మొన్న వచ్చిన వారికి, డబ్బు పలుకుబడి ఉన్నాయని వారికి టికెట్లు కేటాయిస్తే అసలైన కార్యకర్తలు పార్టీని వీడే అవకాశం లేకపోలేదని పలువురు నేతలు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంపై గులాబీ అధిష్టానం దృష్టి సారించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇటు అధికార కాంగ్రెస్ పార్టీలో మున్సిపల్ టికెట్ల పంచాయతీ రాష్ట్ర రాజధానిలోని గాంధీభవన్కు చేరింది. పలు మున్సిపాలిటీల్లో రెండు, మూడు వర్గాలుగా విడిపోయిన నాయకులు తమ అనుచరులకు టికెట్లు ఇప్పించుకునేందుకు పట్టుబట్టారు. దీంతో ఈ టికెట్లలొల్లి ముదిరిపాకాన పడింది. ఈ టికెట్ల పంచాయితీని పరిష్కరించేందుకు టీపీసీసీ చీఫ్ మహేశ్కుమార్గౌడ్ ఆధ్వర్యంలో గాంధీభవన్లో సమన్వయ సమావేశం నిర్వహించాల్సి వచ్చింది. మహేశ్కుమార్గౌడ్తోపాటు, మంత్రులు దామోదర రాజనర్సింహ, అజారుద్దీన్, జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ముఖ్యనేతలు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఏకాభిప్రాయం కుదరని టికెట్ల విషయంలో ఆయా వర్గాల నేతలను సమన్వయం చేసి టికెట్లను ఖరారు చేశారు.

## కాంగ్రెసోళ్లను తొక్కుకుంటూ వచ్చిన చరిత్ర నీది

రేవంత్‌కు హరీశ్ రావు స్ట్రాంగ్ కౌంటర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి పార్టీ కండువాలు మార్చి, కాంగ్రెసోళ్లను తొక్కుకుంటూ వచ్చిన చరిత్ర రేవంత్ రెడ్డి ది అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఇవాళ మెదక్లో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మిర్యాలగూడ సభలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన ‘జాతిపిత’ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. తెలంగాణ కోసం పదవులను గడ్డిపోచల్లా త్యాగం చేసిన చరిత్ర కేసీఆర్ది అని ఆయన కొనియాడారు. ప్రాణాన్ని పణంగా పెట్టి కేసీఆర్ స్వరాష్ట్రాన్ని సాధించారని వ్యాఖ్యానించారు. తెలంగాణ కోసం రేవంత్ రెడ్డి ఏనాడైనా కొట్లాడారా? అని ప్రశ్నించారు. అసలు ‘జాతిపిత’ అంటే రేవంత్కు అర్థం తెలుసా? అని దుయ్యబట్ట గతంలో ఉద్యమకారులపై తుపాకీ గురిపెట్టిన చరిత్ర రేవంత్ రెడ్డిది కాదా..? అని హరీశ్ రావు సెటైర్లు వేశారు. పార్టీ కండువాలు మార్చి, కాంగ్రెస్ నేతలను తొక్కుకుంటూ పదవుల్లోకి వచ్చిన వ్యక్తి ఆయన అని విమర్శించారు. కేసీఆర్ తెలంగాణను సాధించకపోయి ఉంటే రేవంత్ రెడ్డికి సీఎం కుర్చీ వచ్చేదా? అని ప్రశ్నించారు. ఉద్యమ నాయకుడి గురించి మాట్లాడటానికి రేవంత్కు ఏం అర్హత ఉందని హరీశ్ రావు నిలదీశారు.

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ GHMC

సరూర్‌నగర్ సర్కిల్-12
ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

నిట్ నెం.30/EE12/SRNR/GHMC/2025-26, తేది: 03-02-2026

పని పేరు: (1) పనుల సంఖ్య: “శివాలయం ఆలయానికి వెళ్లే మార్గానికి మరమ్మతులు” అంచనా వ్యయం : 1.84 లక్షలు. బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం: 07-02-2026 మ॥ 3.10 గం॥లకు. అధికారి పేరు మరియు చిరునామా: శ్రీ వి కార్తిక్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సరూర్ నగర్ సర్కిల్ - 12, GHMC, మొబైల్: 9701365519. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా http://www.eprocurement.telangana.gov.in వద్ద చూడవచ్చును.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సరూర్ నగర్ సర్కిల్-12, GHMC

DIPR.RO.No.14970-PP/CL/Advt/1/2025-26 , Dt: 04-02-2026

# సంపాదకీయం

suryaeditpage@gmail.com

## చైనా ఆర్థిక ఆధిపత్యాన్ని ప్రపంచం ఎదుర్కోగలదా?

చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ ఇటీవల చేసిన ప్రకటనలు ప్రపంచ ఆర్థిక రంగంలో పెను సంచలనాన్ని సృష్టించాయి. చైనా సొంత కరెన్సీని ప్రపంచవ్యాప్త నిల్వ ద్రవ్యంగా మార్చడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం ప్రపంచ వాణిజ్యంలో అమెరికా కరెన్సీ ఏకచ్ఛత్రాధిపత్యం కొనసాగుతుండగా, దానికి ప్రత్యామ్నాయంగా తమ కరెన్సీని నిలబెట్టడం ద్వారా ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై పూర్తి పట్టు సాధించాలని చైనా భావిస్తోంది. ఇందుకోసం తన ఆర్థిక విధానాలను వేగవంతం చేస్తూ, అంతర్జాతీయ లావాదేవీల్లో తమ ద్రవ్యం వినియోగాన్ని పెంచడానికి తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఈ పరిణామం కేవలం ఆర్థిక మార్పు మాత్రమే కాదు, ప్రపంచ రాజకీయ ముఖచిత్రాన్ని మార్చే ఒక పెద్ద వ్యూహంగా నిపుణులు భావిస్తున్నారు. ముఖ్యంగా బ్రిక్స్ దేశాల కూటమిలో చైనా పాత్ర అత్యంత కీలకంగా మారింది. బ్రెజిల్, రష్యా, భారత్, చైనా మరియు దక్షిణ ఆఫ్రికా వంటి దేశాలతో కూడిన ఈ సమూహంలో చైనా తన ఆర్థిక బలాన్ని ఉపయోగించి ఒక కొత్త ఉమ్మడి కరెన్సీని తీసుకురావడానికి ప్రయత్నిస్తోంది. ఇతర దేశాల ఆంక్షల నుండి తప్పించుకోవడానికి కొన్ని దేశాలు చైనాకు మద్దతు ఇస్తున్న ప్పటికీ, ఇది మిగిలిన దేశాలకు అంత సురక్షితం కాకపోవచ్చు. ఈ కూటమి దేశాల మధ్య జరిగే వ్యాపారంలో చైనా కరెన్సీ ఆధిపత్యం పెరిగితే, ఆయా దేశాల ఆర్థిక స్వయంప్రతిపత్తి దెబ్బతినే ప్రమాదం ఉంది. చైనా తన కరెన్సీ విలువను తన సొంత అవసరాలకు అనుగుణంగా మార్చుకుంటుందనే ఆరోపణలు ఉన్నా యి, కాబట్టి వారి ద్రవ్యంపై ఆధారపడటం అంటే చైనా నియంత్రణలోకి వెళ్లడమే అవుతుంది. భారతదేశం విషయానికి వస్తే, మనం అత్యంత అప్రమత్తంగా ఉం డాల్సిన సమయం ఇది. చైనా ఇప్పటికే తన మౌలిక సదుపాయాల కల్పన పథకాల ద్వారా అనేక చిన్న దేశాలను అప్పుల ఊబిలోకి నెట్టి, వారి భూభాగాలను తన ఆధీనంలోకి తెచ్చుకుంది. ఇప్పుడు కరెన్సీ రూపంలో మరో మాయాజాలాన్ని ప్రయోగిస్తోంది. భారత్ తన రూపాయిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలని ప్రయత్నిస్తున్న తరుణంలో, చైనా కరెన్సీ విస్తరణ మన ప్రయోజనాలకు విఘాతం కలిగించవచ్చు. సరిహద్దు వివాదాలు ఉన్న దేశంతో ఆర్థికంగా అతిగా పెనవేసుకో వడం మన జాతీయ భద్రతకు కూడా ముప్పుగా పరిణమించే అవకాశం ఉంది. అందుకే భారత్ తన మిత్రదేశాలతో కలిసి ఇతర దేశాల కరెన్సీలపై ఆధారపడ టాన్ని తగ్గిస్తూనే, చైనా ఆర్థిక ఉచ్చులో పడకుండా ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలి. ప్రస్తుతం ప్రపంచం ఒక క్లిష్ట పరిస్థితిలో ఉంది. గతంలో అమెరికా తన ఆర్థిక శక్తితో ప్రపంచాన్ని శాసించినట్లుగానే, ఇప్పుడు చైనా ఆ స్థానాన్ని ఆక్రమించాలని చూస్తోంది. అయితే అమెరికా ప్రజాస్వామ్యవిలువలు కలిగిన దేశం కాగా, చైనా ఒక నియంతృత్వ ధోరణి కలిగిన దేశం. ఒకవేళ ప్రపంచ ఆర్థిక వ్యవస్థ చైనా చేతుల్లోకి వెళితే, అది మానవ హక్కుల నుండి అంతర్జాతీయ వాణిజ్య నియమాల వరకు అన్నింటిపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. చైనా తన ఆర్థిక శక్తిని ఆయుధంగా మలుచుకుని దేశాలను లొంగదీసుకునే ప్రమాదం ఉంది. కాబట్టి, ప్రపంచ దేశాలు కేవలం ఒక దేశానికి ప్రత్యామ్నాయం కోసం చూస్తూ మరో ప్రమాదకరమైన దేశం వైపు వెళ్లకుండా, బహుళ ధృవ ఆర్థిక వ్యవస్థ వైపు అడుగులు వేయడం శ్రేయస్కరం. చైనా అనుసరిస్తున్న అత్యంత ప్రమాదకరమైన వ్యూహం అప్పుల దౌత్యం. తమ కరెన్సీని ప్రపంచవ్యాప్తం చేయాలనే లక్ష్యంలో భాగంగా, అభివృద్ధి చెందుతున్న దేశాలకు చైనా భారీగా రుణాలు ఇస్తోంది. అయితే ఈ రుణాలు ఆ దేశాల ఆర్థిక శక్తికి మించి ఉ ంటున్నాయి. తీర్చలేని అప్పుల్లో కూరుకుపోయిన దేశాల నుండి చైనా తన వ్యూహా త్మక ప్రయోజనాల కోసం భూభాగాలను లేదా రేవులను లీజుకు తీసుకుంటోంది. ఉదాహరణకు శ్రీలంకలోని హంబన్‌తోట ఓడరేవును చైనా వశం చేసుకోవడం మనం చూశాం. ఇప్పుడు యువాన్ కరెన్సీని ప్రపంచ రిజర్వ్ కరెన్సీగా మార్చడం ద్వారా, ఈ రుణాలను తమ కరెన్సీలోనే చెల్లించాలని చైనా ఒత్తిడి చేసే అవకాశం ఉంది. దీనివల్ల ఆయా దేశాలు పూర్తిగా చైనా ఆర్థిక వ్యవస్థపై ఆధారపడాల్సి వస్తుంది.ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అమెరికా డాలర్ అత్యంత శక్తివంతమైనదిగా ఉంది. అయితే అమెరికాలో అంతర్గత ఆర్థిక ఒడిదుడుకులు, ద్రవ్యోల్బణం పెరగడం వంటి కారణాల వల్ల డాలర్ పట్ల నమ్మకం తగ్గుతోంది. ఇదే అదనుగా చైనా తన యువాన్‌ను ప్రత్యామ్నాయంగా చూపిస్తోంది. ఒకవేళ ప్రపంచ దేశాలు డాలర్ నుండి యువాన్ వైపు మళ్ళితే, చైనాకు తిరుగులేని అధికారం లభిస్తుంది. చైనా ప్రభుత్వం కరెన్సీ విలువను కృత్రిమంగా నియంత్రించగలదు కాబట్టి, వారు ప్రపంచ విపణిని తమకు అనుకూలంగా మార్చుకోగలరు. ఇది కేవలం ఆర్థిక నష్టం మాత్రమే కాదు, ప్రపంచ ప్రజాస్వామ్య వ్యవస్థలకే ముప్పుగా పరిణమిస్తుంది.

చైనా కేవలం భౌతిక రూపంలో ఉండే కరెన్సీతోనే కాకుండా, డిజిటల్ యువాన్ ద్వారా కూడా ప్రపంచంపై పట్టు సాధించాలని చూస్తోంది. ఆధునిక సాంకేతికతను ఉపయోగించి తన ద్రవ్యాన్ని అంతర్జాతీయ చెల్లింపుల వ్యవస్థలోకి చొప్పించడం ద్వారా, చైనా ప్రపంచవ్యాప్తంగా జరిగే ప్రతి లావాదేవీని పర్యవేక్షించే అవకాశం పొందుతుంది. ఇది ఇతర దేశాల ఆర్థిక గోప్యతకు పెద్ద ముప్పు. అమెరికా నేతృత్వంలోని ప్రస్తుత అంతర్జాతీయ చెల్లింపుల వ్యవస్థకు పోటీగా చైనా తన సొంత వ్యవస్థను బలోపేతం చేస్తోంది. దీనివల్ల రేపు ఏదైనా యుద్ధం లేదా వివాదం తలెత్తినప్పుడు, చైనా తన ఆర్థిక వ్యవస్థను ఆయుధంగా వాడుకుని ఇతర దేశాల నిధులను స్తంభింపజేయగలదు.చైనా కరెన్సీ ఆధిపత్యాన్ని అడ్డుకోవడానికి భారత్ ఇప్పటికే రూపాయిని ఇతర దేశాలతో నేరుగా వాణిజ్యం చేయడానికి ప్రోత్సహిస్తోంది. ఇప్పటికే రష్యా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వంటి దేశాలతో రూపాయి ద్వారా లావాదేవీలు ప్రారంభించడం ఒక శుభపరిణామం. భారత్ తన స్వయంసమృద్ధిని పెంచుకోవడమే కాకుండా, ఆగ్నేయాసియా మరియు ఆఫ్రికా దేశాలకు చైనా అప్పుల ఉచ్చు గురించి అవగాహన కల్పించాలి. చైనా ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం రియల్ ఎస్టేట్ మరియు జనాభా తగ్గుదల వంటి అంతర్గత సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. ఇలాంటి సమయంలో చైనా తన సమస్యలను ప్రపంచంపైకి నెట్టే ప్రమాదం ఉంది కాబట్టి, ఇతర దేశాలు తమ విదేశీ మారక నిల్వలను కేవలం ఒకే దేశంపై ఆధారపడకుండా వైవిధ్యీకరించుకోవాలి. ప్రపంచం ఇప్పుడు ఒక ఆర్థిక యుద్ధం ముంగిట ఉంది. అమెరికా తన ఆర్థిక శక్తిని కోల్పోతున్న తరుణంలో, ఆ స్థానాన్ని చైనా వంటి విస్తరణవాద దేశం ఆక్రమిస్తే అది ప్రపంచ శాంతికి విఘాతం కలిగిస్తుంది. ప్రజాస్వామ్య దేశాలన్నీ ఏకతాటిపైకి వచ్చి, పారదర్శకమైన మరియు సమతుల్యమైన ఆర్థిక వ్యవస్థను నిర్మించుకోవాలి. చైనా చేస్తున్న ఈ కరెన్సీ దండయాత్రను అడ్డుకోవడానికి కేవలం సైనిక శక్తి సరిపోదు, బలమైన ఆర్థిక విధానాలు మరియు దౌత్యపరమైన వ్యూహాలు అత్యవసరం. భారత్ తన ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసుకుంటూ, ప్రపంచ నాయకత్వ దిశగా అడుగులు వేయడమే ఈ ముప్పుకు సరైన సమాధానం.

ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఇప్పుడు ఒక చారిత్రాత్మక మలుపులో ఉంది. కేవలం ఒక దేశం యొక్క ఆర్థిక ఆధిపత్యం నుండి మరొక నియంతృత్వ దేశం వైపు అధికారం బదిలీ అవ్వడం అనేది ప్రపంచ శాంతికి మరియు స్థిరత్వానికి ఏమాత్రం క్షేమకరం కాదు. గత శతాబ్దపు ఆర్థిక పాఠాలను దృష్టిలో ఉంచుకుని, అభివృద్ధి చెందుతున్న దేశాలు తమ సొంత ఆర్థిక మూలాలను బలోపేతం చేసుకోవడమే ఏకైక మార్గం. చైనా చేస్తున్న ఈ కరెన్సీ ప్రయత్నాలను గమనిస్తుంటే, రాబోయే రోజుల్లో అంతర్జాతీయ వాణిజ్యం కేవలం లాభనష్టాల మీద కాకుండా, ఆయా దేశాల రాజకీయ మరియు వ్యూహాత్మక సంబంధాల మీద ఆధారపడి నడుస్తుందని స్పష్టమవుతోంది. భారతదేశం వంటి దేశాలు కేవలం ఒకే కూటమికి పరిమితం కాకుండా, ప్రపంచ వేదికపై తనదైన స్వతంత్ర ఆర్థిక ముద్రను వేయాలి. పారదర్శకత, నమ్మకం మరియు పరస్పర సహకారం ప్రాతిపదికన ఏర్పడే ఆర్థిక వ్యవస్థలే సుస్థిరమైన అభివృద్ధిని ఇస్తాయి. చైనా విస్తరణవాద ధోరణిని అడ్డుకోవడానికి ప్రపంచ దేశాల మధ్య దృఢమైన ఐక్యత, వేగవంతమైన నిర్ణయాలు మరియు సాంకేతిక స్వావలంబన అత్యవసరం. ఆర్థిక రంగంలో సంభవించబోయే ఈ భారీ మార్పులకు సిద్ధంగా ఉండటమే కాకుండా, వాటిని మనకు అనుకూలంగా మలుచుకోగలిగినప్పుడే దేశ భవిష్యత్తు మరియు ప్రపంచ భద్రత సురక్షితంగా ఉంటాయి.

# హింస,క్రూరత్వం,కుట్రలు @ వైసీపీ

- రాజకీయంగా ఉనికి కోసం ప్రజలను భయభ్రాంతులను చేసే వ్యూహం
- అధికారంలలో ఉన్నన్నాళ్లు ప్రభుత్వ అరాచకాలకే అందలం
- గంజాయి మత్తులో మారణాయుధాలతో స్వైర విహారాలకు ప్రోత్సాహం
- అధికారం పోయాక పార్టీ మూకలను రెచ్చగొడుతున్న వైసిపి అధినేత
- రప్పా రప్పా డైలాగులతో కత్తులు,తల్వార్లు చూపిస్తూ చేసే హెచ్చరికలు దేనికి సంకేతం
- జంతు బలులతో రక్తాభిషేకాల వరకు.. ఒక పకడ్బందీ కుట్రలకు ప్రణాళికలు



వాసంశెట్టి సుభాష్
ఏపీకార్మికశాఖ మంత్రి
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



రాజకీయంగా ఉనికి కోసం ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడాన్ని ఒక వ్యూహంగా వైసీపీ మార్చుకుంది. అధికారంలో ఉంటే పీకలు కోయడం, హింసాత్మక దాడులను ప్రోత్సహించిన జగన్.. అధికారం పోయాక కూడా అదే తరహాలో తన పార్టీ మూకలను రెచ్చగొడుతున్నారు. స్వయంగా అధినేతే హింసను, దాడులను ప్రోత్సహిస్తుండడంతో, వైసీపీ మూకలు గంజాయి మత్తులో మారణాయుధాలతో రాష్ట్రంలో స్వైర విహారం చేస్తున్నాయి.

వైసీపీ నేతల హింసోన్మాదం సమాజ ప్రశాంతతను, రాష్ట్ర భవిష్యత్తుకు ఆటంకంగా తయారయింది. వైసీపీ అనుసరిస్తున్న తీరు గమనిస్తే, అది కేవలం రాజకీయ విమర్శలకు పరిమితం కాకుండా, ఒక రకమైన సామాజిక ఉన్మాదాన్ని ప్రేరేపించేలా ఉందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

సోషల్ మీడియా వేదికల నుండి ప్రత్యక్ష దాడుల వరకు.. రప్పా రప్పా డైలాగుల నుండి కత్తులు,తల్వార్లు చూపిస్తూ చేసే హెచ్చరికల వరకు.. జంతు బలులతో రక్తాభిషేకాల వరకు.. ఇవన్నీ ఒక ప్రకడ్బందీ కుట్రలా కనిపిస్తున్నాయి. ఒకప్పుడు బీహార్లో ఉండే అరాచక సంస్కృతిని నేడు ఆంధ్ర రాష్ట్రానికి వైసీపీ నేతలు తీసుకువస్తున్నారు

ప్రభుత్వాలు మారినప్పుడు కక్షసాధింపు చర్యలు సహజమని భావించే కాలంలో, ప్రస్తుత ప్రభుత్వం చట్టాన్ని గౌరవిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంముందుకు వెళ్లడాన్ని కొందరు అలుసుగా తీసుకుంటున్నారు. చట్టబద్ధమైన పాలన దిశగా అడుగులు వేస్తున్న కూటమి ప్రభుత్వ పాలననీ చేతగాని తనం అనుకోవడం వైసిపి అవివేకానికి తార్కాణం.గతంలో విపక్ష నేతలపై దాడులు జరిగినప్పుడు భావప్రకటన స్వేచ్ఛ అని సమర్థించుకున్న వారు, ఇప్పుడు అదే స్వేచ్ఛను దుర్వినియోగం చేస్తూ హద్దులు దాటుతున్నారు. చట్టాన్ని అమలు చేయడం అంటే హింస చేయడం కాదు, తప్పు చేసిన వారికి చట్టం ద్వారా శిక్ష పడేలా చూడటం. ఈ మౌనాన్ని చేతకానితనంగా భావిస్తే, చట్టం తన పని తాను చేసుకుపోయినప్పుడు వచ్చే ఫలితం తీవ్రంగా ఉంటుంది.

అయితే చట్టమన్నా,న్యాయస్థానాలన్నా వైసీపీ నేతలకు గౌరవమనేది ఎప్పుడు లేదు.అందుకే అధికారంలో ఉన్నప్పుడు విచ్చలవిడి తనానికి అలవాటు పడ్డారు. సాక్షాత్తూ చంద్రబాబుపై దాడి చేసి డీజీపీతో భావవ్యక్తీకరణ అని చెప్పించారు. అంత ఘోరమైన పరిపాలన చేసిన తర్వాత.. అత్యంత ఘోరంగా ఓడిపోయినప్పటికీ వారు ప్రశాంతంగా ఉన్నారు. తాము ఎన్నో చిత్రహింసలు పెట్టినా వారు ఏమీ చేయడం లేదని అలుసుగా తీసుకున్నారు. చట్టాన్ని పాటిస్తూ.. వచ్చిన ప్రభుత్వతీరును చేతకానితనంగా తీసుకున్నారు. అడ్డగోలుగా తిట్లు ప్రారంభించారు. ఇలాంటి వారికి సరైన రీతిలో బుద్ధి చెప్పకపోతే కాలకేయుల్లా జనాల మీద పడిపోతారు.

రాజకీయాల్లో గెలుపు ఓటములు అనేవి సహజం. గెలిస్తే తన ఇష్టారాజ్యంగా పాలిస్తామంటే కుదరదు. ప్రజల్లో ఒక రకమైన భయాందోళన సృష్టించి, ఏవేవో అంశాలను తెరపైకి తెచ్చి ప్రజలను తప్పుదోవ పట్టించడం అనేది తగదు. అధికారంలో ఉన్నప్పుడు సమర్థించి.. ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నాం కదా అని వ్యతిరేకిస్తాము అంటే కుదరదు. ప్రజలు నిశితంగా గమనిస్తున్నారు కూడా.

ఒక రాజకీయ నాయకుడిగా పాటించాల్సిన కనీస విలువలు, ఒక రాజకీయ పార్టీకి ఉండాల్సిన కనీస విశ్వసనీయత లేకుండా వైసీపీ రాజకీయం నడిపింది. ఇప్పుడు కూడా అలానే నడపాలని చూస్తోంది. ప్రత్యర్థి పార్టీల నేతలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తోంది. అయితే 15 ఏళ్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రస్థానంలో ఒక సిద్ధాంతాన్ని నమ్ముకున్నట్టు కనిపిస్తోంది ఆ పార్టీ. తాను చేస్తే నీతి, ప్రత్యర్థి చేస్తే బూతు అన్నట్టు వైసిపి రాజకీయం చేస్తోంది.

**ఎక్కువగా తిరస్కరణ..** 15 ఏళ్ల వైయస్సార్ కాంగ్రెస్ ప్రస్థానంలో.. ఒక ఐదేళ్లు మాత్రమే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. మిగిలిన కాలంలో ఏపీ ప్రజలు ఆ పార్టీని తిరస్కరించారు. అయితే దానిపై ఎంత మాత్రం ఆలోచన చేయడం లేదు. బూతు మాటలతో, కవ్వింపు చర్యలతో వైసిపి 2.0 కోసం కలలు కంటున్నారు జగన్మోహన్ రెడ్డి. ఇప్పుడేదో తాను సుపరిపాలన అందించానని.. తన హయాంలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ ఐదేళ్ల పాలనలో జరిగిన ఘటనలు గుర్తు చేసుకుంటే ఆ పార్టీకి నిద్ర పట్టదు. అయితే తాము చేసిన దాని గురించి పట్టించుకునే స్థితిలో ఉండదు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అలా చేసుకుంటే ఆ పార్టీ పాతాళంలోకి వెళుతుంది. అంతలా అప్పట్లో తప్పులు జరిగాయి. కానీ అంతా సవ్యంగా జరిగింది అన్నట్టు ఇప్పటి ప్రభుత్వంపై అదే తరహా పోరాటం చేస్తున్నారు వైసీపీ నేతలు.

**వాలంటీర్ల కంటే ఘోరమైన బతుకులు!** రాష్ట్రవ్యాప్తంగా వాలంటీర్లను రాజకీయ అవసరాలకు వాడుకుని రోడ్డున పడేసిన జగన్, ఇప్పుడు తన సొంత పార్టీ నేతలను కూడా అదే బాటలో నడిపిస్తున్నారు. బూతులు మాట్లాడితేనే పదవులు, గుర్తింపు దక్కుతాయనే భ్రమలో ఉన్న నేతలు.. ఆ భాష వల్లే ప్రజల్లో చీదరింపుకు గురవుతున్నారు. వ్యక్తిగత ప్రతిష్టను పణంగా పెట్టి పార్టీ కోసం తిట్లు తింటున్నా, కనీసం నైతిక మద్దతు ఇచ్చే నాథుడు లేకపోవడం వైసీపీ నేతల దుస్థితికి అద్దం పడుతోంది. వాలంటీర్లకైనా కనీసం గుర్తింపు ఉండేదేమో కానీ, ఈ కాలకేయ నేతలకు మాత్రం సొంత పార్టీలోనే గౌరవం లేని పరిస్థితి నెలకొంది. ఇన్ని అవమానాలు, ఇంతటి నిర్లక్ష్యం ఎదురవుతున్నా ఇంకా ఆ పార్టీలో కొనసాగడం అంటే ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టడమే. తప్పు చేసినప్పుడు చట్టం తన పని తాను చేసుకుపోతుంటే, కాపాడే వారు లేక, కనీసం ఓదార్చే వారు లేక బిక్కుబిక్కుమంటూ బతుకుతున్న ఈ నేతలు తమ భవిష్యత్తుపై పునరాలోచించుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. వాడుకుని వదిలేసే సంస్కృతి ఉన్న చోట విధేయత చూపడం అంటే, తమ రాజకీయ జీవితాన్ని తామే చేజేతులా సమాధి చేసుకోవడమే. సిగ్గులేని ఈ బానిస బతుకుల కంటే, స్వతంత్రంగా ఉండటమే మేలనే చర్చ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది. జగన్ రెడ్డి రాజకీయాన్ని నమ్ముకుని ఆయన వెంట నడిచిన వారు బాగుపడిన చరిత్ర లేదు. ఆ విషయం గుర్తు తెచ్చుకుంటే.. వైసీపీ నేతలకు తమకు ఓ క్లారిటీ వస్తుంది

**నాటి సంఘటనలు మరచిపోయారా?**

పల్నాడులో బోండా ఉమామహేశ్వరరావు కారుపై జరిగిన దాడి ఇప్పటికీ సోషల్ మీడియాలో కనిపిస్తూనే ఉంటుంది. ఇనప రాడ్లతో దాడి చేశారు అప్పట్లో. దానిని ప్రోత్సహించింది అప్పటి వైసిపి పాలకులు కాదా? అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబు ఇంటిపై జోగి రమేష్ దండయాత్ర చేశారు. కర్రలతో దాడికి దిగారు. అందులో తప్పేముంది అని ప్రశ్నించి జగన్ సమర్థించుకున్నారు. అప్పటి వైసీపీ నేతలు గంట అరగంట భాగోతాలు, అనంతబాబు డోర్ డెలివరీ అరాచకాలు, గోరంట్ల మాధవ్ విశ్వరూపాలు ఆస్వాదించిన జగన్ ఇప్పుడు అరవ శ్రీధర్ విష యంలో విలువలు అంటూ ఉపన్యాసాలు చేస్తున్నారు. తాను చేస్తే నీతి.. ఎదుటి వాడు చేస్తే బూతు అన్నట్టు హంగామా చేస్తున్నారు. నాడు చంద్రబాబు అరెస్టు సక్రమం అన్నారు. ఇప్పుడు మాత్రం అరెస్టులు చేస్తే అక్రమం అంటున్నారు. అయితే జనాలు అన్ని గమనిస్తున్నారన్న విషయాన్ని మరిచిపోతున్నారు. తమదైన మార్కు రాజకీయంతో ముందుకు వెళుతున్నారు. ప్రజల ఆలోచన గతి తప్పితే మాత్రం పాచిక పారుతుంది. లేకుంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మరింత పతన స్థితికి చేరుకుంటుంది. ఏదైనా ప్రజల చేతుల్లోనే ఉంది.

**బూతులతో దాడి చేయడం రాజకీయం కాదు** రాజకీయ విమర్శలు సిద్ధాంతపరంగా ఉండాలి కానీ, వ్యక్తిగత దూషణలుగా మారకూడదు. వైసీపీ నేతలు ఉద్దేశపూర్వకంగా వాడుతున్న భాష రాష్ట్ర రాజకీయ సంస్కృతిని దిగజారుస్తోంది. దీన్ని ఆదిలోనే అరికట్టకపోతే, భవిష్యత్ తరాలకు తప్పుడు సంకేతాలు వెళ్తాయి. కాలకేయ ధోరణితో రెచ్చిపోతున్న వారికి చట్టపరమైన కఠిన చర్యలే సరైన మందు. నోటి పారుదలని ప్రజాస్వామ్య హక్కుగా భావించలేము. ప్రజల్లో అలజడి సృష్టించి, ప్రభుత్వంపై వ్యతిరేకత పెంచాలనేది ఒక వ్యూహాత్మక కుట్రలా కనిపిస్తోంది. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం ద్వారా ప్రభుత్వం సహనం కోల్పోయేలా చేసి, ఆపై బాధితుడి కార్డు ప్లే చేయాలనేది పాత పద్ధతి. ఇలాంటి వ్యూహాలను చిత్తు చేయాలంటే, ప్రభుత్వం ఊహించని రీతిలో, పక్కా ఆధారాలతో చట్టపరమైన ట్రీట్‌మెంట్ ఇవ్వాల్సిన అవసరం ఉంది.

**వణుకుపుట్టిస్తేనే కాలకేయులకు భయం !**గతంలో డీజీపీ వంటి రాజ్యాంగ బద్ధమైన పదవుల్లో ఉన్న వారిని కూడా రాజకీయ అవసరాలకు వాడుకున్న తీరు ఆంధ్రప్రదేశ్ ప్రజల కళ్ల ముందే ఉంది. ఇప్పుడు ఆ వ్యవస్థలను మళ్లీ గాడిలో పెట్టే ప్రయత్నం జరుగుతోంది. చట్టం తన పని తాను చేయనివ్వడం అంటే అధికారులకు స్వేచ్ఛనివ్వడం. దీన్ని ప్రభుత్వం బలహీనతగా భావించడం వైసీపీ నేతల అవివేకం. వ్యవస్థలు ఒక్కసారి యాక్టివేట్ అయితే, అరాచక శక్తులకు పారిపోయే దారి కూడా దొరకదు. ప్రజాస్వామ్యంలో ఓర్పుకు కూడా ఒక హద్దు ఉంటుంది. అడ్డగోలుగా తిడుతూ, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న వారిని ఉపేక్షించడం అంటే పరోక్షంగా వారిని ప్రోత్సహించడమే అవుతుంది. మిగిలిన వారు ఇలాంటి ధైర్యం చేయకుండా ఉండాలంటే మొదట్లోనే చెలరేగే వారిపై కఠినంగా వ్యవహరించాలి. రౌడీయిజానికి రాజకీయం ముసుగు వేస్తే అది చెల్లదని నిరూపించాల్సిన సమయం ఆసన్నమైంది.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# ప్రపంచ వృద్ధిలో భారత్ జోరు

- ప్రపంచ ఆర్థిక రంగంలో మారుతున్న సమీకరణాలు
- తాజాగా గణాంకాలు విడుదల చేసిన అంతర్జాతీయ ద్రవ్య నిధి
- అధికార సమతుల్యత మారుతోంది అని ఎలోన్ మస్క్ వ్యాఖ్యలు
- అగ్రస్థానంలో చైనా- రెండోస్థానమందుకున్న భారత్ -మూడో స్థానానికి అమెరికా పరిమితం
- మౌలిక సదుపాయాల కల్పన, ప్రైవేట్ రంగం బలోపేతంతో ఎదిగిన భారతావని



తేజస్విని
హైదరాబాద్

(నిన్నటి సంచిక తరువాయి)

ముఖ్యంగా సెమీకండక్టర్ రంగంలో స్వయంసమృద్ధి సాధించడం వల్ల ఎలక్ట్రానిక్స్ మరియు వాహన రంగాల్లో దిగుమతుల భారం గణనీయంగా తగ్గుతుంది. దీనికి తోడు, దేశవ్యాప్తంగా నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసి, యువతకు కృత్రిమ మేధ , రోబోటిక్స్ మరియు డేటా సైన్స్ వంటి భవిష్యత్తు రంగాలలో శిక్షణ ఇస్తున్నారు. ఈ విధమైన నైపుణ్య విప్లవం ద్వారా నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తూనే, అంతర్జాతీయ సంస్థలకు కావాల్సిన నిపుణులను మన దేశం నుండే అందించడం ప్రభుత్వ వ్యూహం.

దేశీయ వాణిజ్యాన్ని మరియు ఎగుమతులను ప్రపంచ స్థాయిలో పోటీ పడేలా చేయడానికి పీఎం గతి శక్తి జాతీయ మాస్టర్ ప్లాన్ ఒక గేమ్ ఛేంజర్‌గా మారింది. రైల్వేలు, జాతీయ రహదారులు, విమానాశ్రయాలు మరియు ఓడరేవులను ఒకదానితో ఒకటి అనుసంధానించడం ద్వారా రవాణా సమయాన్ని మరియు ఖర్చును భారీగా తగ్గించవచ్చు. ప్రస్తుతం భారతదేశంలో లాజిస్టిక్స్ ఖర్చులు జీడీపీలో దాదాపు 14% ఉండగా, ప్రభుత్వం దీనిని 8-9% కు తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుంది. రవాణా వ్యవస్థ మెరుగుపడితే వ్యాపారం చేయడం సులభతరం అవ్వడమే కాకుండా, మారుమూల ప్రాంతాల్లో ఉన్న చిన్న పరిశ్రమలు కూడా తమ ఉత్పత్తులను తక్కువ ఖర్చుతో నగరాలకు మరియు విదేశాలకు పంపగలుగుతాయి. ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా, దేశీయ ఉత్పత్తుల నాణ్యతను మరియు గిరాకీని పెంచుతుంది.

పర్యావరణ పరిరక్షణతో పాటు ఇంధన భద్రత సాధించడానికి భారత్ గ్రీన్ ఎనర్జీ పై భారీగా పెట్టుబడులు పెడుతోంది. సౌర విద్యుత్, పవన శక్తి మరియు గ్రీన్ హైడ్రోజన్ రంగాలలో ప్రపంచ నాయకుడిగా ఎదగడానికి భారత్ సిద్ధమవుతోంది. శిలాజ ఇంధనాల (పెట్రోల్, డీజిల్) పై ఆధారపడటం తగ్గించడం వల్ల విదేశీ మారక ద్రవ్యం ఆదా అవ్వడమే కాకుండా, దేశీయంగా కాలుష్యం తగ్గుతుంది. దీనివల్ల దీర్ఘకాలంలో విద్యుత్ ఖర్చులు తగ్గి, పరిశ్రమలకు మరియు గృహాలకు చౌకగా శక్తి అందుబాటులోకి వస్తుంది. ఈ విధమైన స్వదేశీ వనరుల వినియోగం, అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాలు (భారత్-అమెరికా వంటివి) మరియు ప్రభుత్వ స్థిరమైన విధానాలు కలిసి 2026 నాటికి భారత్‌ను ఒక తిరుగులేని ఆర్థిక శక్తిగా నిలబెట్టబోతున్నాయి. భారత ఆర్థిక వ్యవస్థను మరింత ముందుకు తీసుకెళ్లడానికి ప్రభుత్వం ఇప్పుడు సేవా రంగం నుండి తయారీ రంగం వైపు తన దృష్టిని మళ్లిస్తోంది. దీనివల్ల కేవలం నగరాలకే పరిమితమైన సంపద, గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరించే అవకాశం ఉంది.

చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలకు డిజిటల్ మౌలిక సదుపాయాలను అనుసంధానం చేయడం ద్వారా, మన దేశీయ ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తంగా అమ్ముడయ్యేలా ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. అంతేకాకుండా, విద్య మరియు ఆరోగ్య రంగాలలో ప్రభుత్వ పెట్టుబడులు పెరగడం వల్ల దేశంలో మానవ వనరుల నాణ్యత మెరుగుపడి, దీర్ఘకాలంలో స్థిరమైన ఆర్థిక వృద్ధికి దారితీస్తుంది.

అంతర్జాతీయ స్థాయిలో భారత్ తన దౌత్య నీతిని ఆర్థిక ప్రయోజనాలతో ముడిపెడుతోంది. వివిధ దేశాలతో కుదుర్చుకుంటున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు మన ఎగుమతిదారులకు కొత్త మార్కెట్లను తెరుస్తున్నాయి. ముఖ్యంగా రక్షణ మరియు అంతరిక్ష పరిశోధన రంగాలలో మనం సాధిస్తున్న పురోగతి, ప్రపంచ దేశాలను భారత్ వైపు చూసేలా చేస్తోంది. ఇది కేవలం ఆర్థిక వృద్ధి మాత్రమే కాదు, దేశానికి ఒక బలమైన ఆత్మగౌరవాన్ని మరియు ప్రపంచ వేదికపై ఒక శక్తివంతమైన స్థానాన్ని కల్పిస్తోంది.

అంతర్జాతీయ ద్రవ్య నిధి, విజువల్ క్యాపిటలిస్ట్ నివేదికలు స్పష్టం చేస్తున్నట్లుగా, 2026 నాటికి ప్రపంచ ఆర్థిక వృద్ధిలో భారత్ 17% వాటాతో అమెరికాను అధిగమించి, రెండో అతిపెద్ద చోదక శక్తిగా నిలవబోతుండటం మన దేశ ఆర్థిక సార్వభౌమాధికారానికి నిదర్శనం. చైనా, భారత్ కలిసి ప్రపంచ వృద్ధిలో దాదాపు 44% భాగాన్ని భరించబోతుండటం వల్ల, ప్రపంచ అధికార కేంద్రం ఇప్పుడు పశ్చిమ దేశాల నుండి తూర్పు వైపునకు, ముఖ్యంగా భారత్ వైపునకు మళ్లిందని స్పష్టమవుతోంది. ఎలోన్ మస్క్ వంటి ప్రముఖులు సైతం ఈ మార్పును గుర్తించి ప్రశంసించడం భారతీయ ఇన్వెస్టర్లలో మరియు యువతలో కొత్త ఆశలను నింపుతోంది. సవాళ్లు ఉన్నప్పటికీ, ఈ గణాంకాలు భారత్ ఒక అంతర్జాతీయ ఆర్థిక అగ్రరాజ్యంగా ఎదగబోతోందని చాటి చెబుతున్నాయి.

# తెలంగాణ దొరలది కాదు ప్రజలది

- ఉద్యమాలు బహుజనులవి ఉత్సవాలు దొరలవి
- బిలియన్ ఇయర్ లు గా మారుతున్న అగ్ర వర్గాలు
- రాష్టానికి కొత్త రాజకీయ శక్తి అవసరం
- వ్యక్తుల మధ్య పోరాటం కాదు వ్యవస్థ మధ్య జరగాలి
- 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి





టి చిరంజీవులు - రిటైర్డ్ ఐఏఎస్
చైర్మన్ - బీసీ ఇంటలెక్చువల్ ఫోరం
9849058266

నిన్నటి తరువాయి భాగం...

దేశానికి స్వతంత్రం సిద్ధించి 77 సంవత్సరాలు పూర్తయినప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో అగ్రవర్ణాల అధిపత్యమే నడుస్తోంది. తెలంగాణ రాష్ట్రం దొరలది కాదు ప్రజలది అని చెప్పక తప్పదు. రాష్ట్రం అప్పుల్లో దోపిడీదారులు బిలియనీర్లుగా ఆధిపత్య కులాలు తెలంగాణను పీల్చి పీల్చి పిప్పి చేస్తున్నాయి. ప్రభుత్వ నిధులు ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచాల్సిన బదులు, రాజకీయంగా బలమైన వర్గాల ఆర్థిక సామ్రాజ్యాలను పెంచే సాధనంగా మారాయి. ఒకవైపు రాష్ట్రం అప్పుల ఊబిలోకి నెట్టబడుతుంటే, మరోవైపు ఆధిపత్య కులాలకు చెందిన వారు బిలియనీర్లుగా రికార్డులు సృష్టిస్తున్నారు. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం. దీని ఫలితంగా ఆర్థిక అసమానతలు తీవ్రంగా పెరిగి, సామాన్య ప్రజల జీవితాలు అసహ్యంగా, అస్థిరంగా మారాయి. నియామకాలు బీసీ యువతకు నిరుద్యోగ శిక్ష -- పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (పి ఎల్ ఎఫ్) ప్రకారం 202223లో తెలంగాణ నిరుద్యోగ రేటు సుమారు 4.4 శాతం, ఇది జాతీయ సగటుకన్నా ఎక్కువ. కానీ ఈ సగటు గణాంకం వెనుక దాగి ఉన్న వాస్తవం మరింత భయంకరం. గ్రామీణ ప్రాంతాలు, పట్టణ స్లమ్‌లలో నివసిస్తున్న బీసీ యువతలో నిరుద్యోగం, అర్ధనిరుద్యోగం విపరీతంగా ఉంది. ఉద్యమ కాలంలో "తెలంగాణ వస్తే ఇంటికో ఉద్యోగం" అని హామీ ఇచ్చిన పాలకులు, ఇప్పటివరకు రెండున్నర లక్షల ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేకపోయారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీలు దీర్ఘకాలంగా కొనసాగుతూనే ఉన్నాయి. పదవీ విరమణ వయసును పెంచుతూ, నిరుద్యోగ యువత జీవితాలను బుగ్గిపాలు చేస్తున్నారు. ఈ విధానాల వల్ల ఎక్కువగా నష్టపోతున్నది బీసీ అభ్యర్థులే. 42 శాతం బీసీ రిజర్వేషన్ విషయం లో పాలకులు బీసీ లను నమ్మించి మోసం చేశారు . ఇది బీసీ సమాజంలో తీవ్ర నిరాశను, అసంతృప్తిని పెంచింది. ప్రభుత్వాల మోసపూరిత వైఖరిని బహిర్గతం చేసింది. వృత్తులు నశించాయి ప్రత్యామ్నాయం లేదు- బీసీలకు చెందిన సంప్రదాయ వృత్తులు క్రమంగా క్షీణిస్తున్నాయి. గ్లోబలైజేషన్ పేరుతో చేతివృత్తులు నాశనం అయ్యాయి. కానీ వాటికి ప్రత్యామ్నాయ ఉపాధి మాత్రం కల్పించలేదు. ఉద్యోగ భర్తీలు నెమ్మదిగా సాగుతున్నాయి. ఉన్న రిజర్వేషన్లు కూడా సరిగా అమలు కావడం లేదు. ముఖ్యమంత్రి స్వయంగా "2026 నాటికి 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తాం" అని ప్రకటించినప్పటికీ, గత రెండేళ్లలో 60 వేలకూ మించి భర్తీ చేయలేకపోయారు. గత రెండు సంవత్సరాలలో రాష్ట్రంలోని 14 విశ్వవిద్యాలయంలలో ఒక్క ఉపాధ్యాయ పోస్ట్ ను కూడా భర్తీ చేయ లేదు . ఇంకో వైపు ప్రైవేట్ విశ్వ విద్యాలయములు వచ్చి రిజర్వేషన్స్ లేకుండ ఆధిపత్య కులాల వారితో నింపి వేస్తున్నాయి బహుజనుల పొట్ట కొడు తు న్నాయి ఇప్పటికీ అనేక శాఖల్లో ఖాళీలు అలాగే ఉన్నాయి. ఈ ఆలస్యం వల్ల అత్యధికంగా నష్టపోతున్నది బీసీ యువతే. డిగ్రీలు, పీజీలు చేతుల్లో పెట్టుకుని నిరుద్యోగిగా తిరుగుతున్నారు. మీకే అన్ని మాకు మాత్రం నిరుద్యోగమే- అసెంబ్లీలో ఎమ్మెల్యేలు మీరే, పార్లమెంట్‌లో ఎంపీలు మీరే, నామినేటెడ్ పోస్టుల్లో మీరే, ప్రభుత్వ ఉద్యోగాల్లో మీరే, ఐఏఎస్ ప్రమోషన్లలో మీరే, లాభదాయక పదవులు మీకే, కాంట్రాక్టులు మీకే, పరిశ్రమలు మీకే, వ్యాపారాలు మీకే, సినిమా రంగం మీకే ఏ రంగంలో చూసినా మీకే నియామకాలు మాకు మాత్రం నిరుద్యోగమే! ఉద్యమాలు బహుజనులవి, ఉత్సవాలు దొరలవి- ఉద్యమాల సమయంలో రోడ్లపై నిలబడి పోరాడింది బీసీ యువత. లాఠీచార్జీలు భరించింది, కేసులు ఎదుర్కొన్నది కూడా బీసీలే. కానీ రాష్ట్రం వచ్చిన తరువాత ప్రశ్నించిన వారిపై దమనకాండ కొనసాగుతోంది. ప్రభుత్వాలు మారినా, ప్రజాస్వామ్యంపై ఆంక్షలు అలాగే ఉన్నాయి. ఇది ప్రజాస్వామ్యానికి మాత్రమే కాదు ప్రత్యేకంగా సామాజిక న్యాయానికి ప్రమాదకరమైన పరిణామం. రాజకీయ ప్రాతినిధ్యం జనాభా కు తగ్గ హక్కు లేదు- బీసీలు జనాభాలో మెజారిటీ అయినప్పటికీ, స్థానిక సంస్థలు, శాసనసభ, పరిపాలనా వ్యవస్థల్లో వారి ప్రాతినిధ్యం ఇప్పటికీ తక్కువగానే ఉంది. ఇక ఇప్పుడు ఉద్భవిస్తున్న ప్రశ్న ఒక్కటే తెలంగాణ ఎవడబ్బ సొమ్మయింది? ఈ రాష్ట్రం దొరలది కాదు. ఇది ప్రజలది. ముఖ్యంగా బీసీబహుజనుల త్యాగాల ఫలితం. ఆ త్యాగాలకు న్యాయం జరగకపోతే, తెలంగాణ భావన శుష్క నినాదంగా మిగిలిపోతుంది. కొత్త రాజకీయ దిశ అవసరం - ఇప్పుడు తెలంగాణకు కావాల్సింది కొత్త రాజకీయ దిశ. బీసీలకు సంఖ్యాబలం ఉంది కానీ అది ఇంకా రాజకీయ శక్తిగా మారలేదు. ఆ సంఖ్యాబలాన్ని సంఘటిత శక్తిగా మార్చాల్సిన సమయం ఇది. సామాజిక న్యాయం, 42% రిజర్వేషన్ల అమలు, వనరుల సమాన పంపిణీ, రాజ్యాధికారం ఇవే బీసీ ఉద్యమానికి కేంద్ర బిందువులుగా మారాలి. ఇది వ్యక్తులపై పోరాటం కాదు. ఇది వ్యవస్థపై పోరాటం. తెలంగాణను నిజంగా ప్రజల రాష్ట్రంగా మార్చాలంటే బీసీలకు హిస్సా కావాలి, ఇజ్జత్ కావాలి, హుకుమత్ కావాలి. తెలంగాణను కేవలం భౌగోళిక రాష్ట్రంగా దోపిడీదారుల అడ్డాగా మార్చనివ్వకూడదు. సామాజిక తెలంగాణ సాధించే వరకు మన పోరాటం ఆగకూడదు. ఆ రోజే తెలంగాణ అమరవీరుల ఆత్మకు శాంతి. ఆ రోజే తెలంగాణ తల్లికి నిజమైన ప్రశాంతత లభిస్తుందని చెప్పక తప్పదు.

# బిజినెస్

## సూచీలు స్థిరంగా.. ఐటీ షేర్లు కుదింపు



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం స్వల్ప లాభాలతో ముగిశాయి. సెన్సెక్స్ 78 పాయింట్ల లాభంతో 83,817 వద్ద ముగియగా, నిఫ్టీ 48 పాయింట్లు పెరిగి 25,776 వద్ద స్థిరపడింది. మార్కెట్ ప్రారంభంలో సూచీలు 83,252 వద్ద ప్రారంభమై, ఒక దశలో 83,947 వద్ద గరిష్ఠాన్ని తాకాయి. రూపాయి డాలర్‌కి 9 పైసలు తగ్గి 90.41 వద్ద స్థిరపడింది.

ఓఎన్‌జీసీ, ఎటర్నల్, ట్రెంట్, పవర్ గ్రిడ్, ఎన్‌టీపీసీ షేర్లు లాభాల్లో ముగిశాయి. అయితే, ఐటీ రంగంలో ఇన్ఫోసిస్, టీసీఎస్, టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, విప్రో షేర్లు భారీ నష్టాలను చవిచూశాయి. ఇది కొత్తగా ఆంత్రోపిక్ కంపెనీ తీసుకొచ్చిన ఏఐ టూల్స్ ప్రకటన కారణంగా మదుపర్ల సెంటిమెంట్ దెబ్బతీశిందని విశ్లేషకులు సూచిస్తున్నారు.

ఆంత్రోపిక్ కొత్త ఏఐ టూల్స్ డాక్యుమెంట్ రివ్యూస్, డేటా విశ్లేషణలో సామర్థ్యం కలిగి ఉండటంతో, మల్టీ నేషనల్ కంపెనీలు సాధారణంగా భారత్ ఐటీ సర్వీస్ ప్రొవైడర్లకు అప్పజెప్పున్న పనులను స్వయంగా నిర్వహించగలవని అంచనా. దాంతో, భారత ఐటీ షేర్లలో 7 శాతం వరకు పతనం నమోదయింది. ఇక సిగాచీ కంపెనీ షేర్లు ఈరోజు 20 శాతం రాణించాయి. గతేడాది కంపెనీ కర్మాగారంలో జరిగిన పేలుడు కేసులో 40 మందికి పైగా ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో, మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ అమిత్ రాజ్ సిన్హాకు బెయిల్ రావడం ఈ షేర్ వృద్ధికి ప్రధాన కారణమైంది. అదనంగా, నిఫ్టీ మరియు సెన్సెక్స్ సూచీల స్థిరంగా ముగింపు, మార్కెట్‌లో మిశ్రమ సెంటిమెంట్‌ను సూచిస్తోంది. కొన్ని రంగాల షేర్లు లాభాల్లో ఉండగా, ఐటీ మరియు టెక్నాలజీ రంగం ప్రభావితమై కుదినందున మిశ్రమమైన పరిణామం ఏర్పడింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువలో 9 పైసల తగ్గుదల కూడా విదేశీ పెట్టుబడిదారుల సెంటిమెంట్‌పై కొంత ప్రభావం చూపింది.

మొత్తంగా, ఈరోజు ట్రేడింగ్‌లో మ్యూచువల్ ఫండ్స్, పెట్రోకెమికల్ మరియు పవర్ రంగాల షేర్లు సహజంగా స్థిరంగా ప్రవర్తించగా, ఐటీ రంగంలో ఎదురైన ఒత్తిడి మదుపర్లను జాగ్రత్తగా వ్యవహరించడానికి నోటీసు ఇచ్చింది. వచ్చే రోజులలో ఆంత్రోపిక్ ఏఐ టూల్స్ ప్రభావం, గ్లోబల్ మార్కెట్ పరిణామాలు, మరియు రూపాయి మారకం విలువలో మార్పులు సూచీల దిశపై కీలకంగా ప్రభావం చూపవచ్చు.

## సుజుకి మోటార్‌సైకిల్ ఇండియా కొత్త యాక్సెస్ ఏబిఎస్



సుజుకి మోటార్‌సైకిల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రోజువారీ ప్రయాణ భద్రతను మరింత పెంచేలా కొత్త యాక్సెస్ స్కూటర్‌ను ఒక ఛానల్ ఏబిఎస్‌తో విడుదల చేసింది. బ్రేక్ వేస్తే చక్రం లాక్ కాకుండా నియంత్రించే ఈ సహాయక వ్యవస్థతో పాటు, వినియోగదారులు నమ్మే వేగం, మైలేజ్, సౌకర్యం మరియు విశ్వసనీయత కొనసాగుతాయి. ఈ మోడల్‌లో అనుసంధాన సౌకర్యాలున్న రూపాంతరం మరియు రంగుల సమాచార తెరతో ఉన్న మరో రూపాంతరం అందుబాటులో ఉన్నాయి. దేశవ్యాప్తంగా విక్రయ కేంద్రాల్లో ఈ స్కూటర్ లభ్యమవుతుండగా, తక్కువ వడ్డీతో రుణ సదుపాయం, నిర్వహణ రుసుము మినహాయింపు మరియు అదనపు బహుమతి అవకాశాలు కూడా ఉన్నాయి. ఏబిఎస్ సహాయక వ్యవస్థ మాత్రమేనని, సురక్షితంగా నడపడం మరియు తగిన దూరం పాటించడం అవసరమని సంస్థ స్పష్టం చేసింది.

## బిట్స్ పిలానీకి చారిత్రక భారీ విరాళం



అమెరికాలో నివసిస్తున్న బిట్స్ పిలానీ పూర్వ విద్యార్థి చంద్ర గార్గ్ మరియు ఆయన భార్య మంజు గార్గ్ సంస్థకు నాలుగు మిలియన్ డాలర్ల భారీ విరాళం అందించి కొత్త చరిత్ర సృష్టించారు. ఈ విరాళంతో బిట్స్ పిలానీ ఏర్పాటు చేసిన నిధి మొత్తం ముప్పై నాలుగు మిలియన్ డాలర్లను దాటింది. ఈ నిధి అధ్యాపక నాణ్యత, పరిశోధన సామర్థ్యం, విద్యార్థి ఉపకార వేతనాలు మరియు అంతర్జాతీయ భాగస్వామ్యాలను బలోపేతం చేయడానికి ఉపయోగించబడుతుంది. ప్రతి సంవత్సరం ఆర్థికంగా వెనుకబడిన ప్రతిభావంతులైన పదహారు మంది విద్యార్థులకు, ముఖ్యంగా బాలికలకు, చదువు కొనసాగించే అవకాశం కల్పించడమే ఈ దానం యొక్క లక్ష్యం. విద్య తన జీవితానికి పునాది అని పేర్కొన్న గార్గ్ దంపతులు, భవిష్యత్ తరాలకు అదే అవకాశాలు అందాలని ఆకాంక్షించారు.

## జీ తెలుగు ఆట ఘన ఆరంభం నృత్య సంబరం




జీ తెలుగు ప్రతిష్ఠాత్మక నృత్య రియాలిటీ కార్యక్రమం ఆట ఫిబ్రవరి ఏడవ తేదీ రాత్రి తొమ్మిది గంటలకు ఘనంగా ప్రారంభం కానుంది. సుధీర్ ఆతిథ్యంతో సాగనున్న ఈ కార్యక్రమంలో కావ్య, విష్ణుప్రియ, వంశీ, సమీరా మార్గదర్శకులుగా వ్యవహరించగా, రాధిక శరత్‌కుమార్, జానీ మాస్టర్, నిహారిక కొణిదెల న్యాయనిర్ణేతలుగా పాల్గొంటారు. పదహారు మంది ప్రతిభావంతులైన నర్తకులపై పోటీగా ఎంపిక జరిగి, వారిని తారలుగా తీర్చిదిద్దే ప్రయాణమే ఈ కార్యక్రమం ప్రధాన ఆకర్షణ. ఉత్సాహభరిత నృత్యాలు, భావోద్వేగ క్షణాలు, వ్యూహాత్మక పోటీతో ఆట ఈ సీజన్ ప్రేక్షకులకు మరపురాని అనుభూతిని అందించనుంది. ఫిబ్రవరి ఐదవ తేదీ నుంచే డిజిటల్ వేదికపై ముందస్తుగా వీక్షించే అవకాశం కూడా ఉంది.

## గోద్రేజ్ ప్రాపర్టీస్ సహయోగ మానసిక సంరక్షణ



గోద్రేజ్ ప్రాపర్టీస్ సంస్థ నిర్మాణ కార్మికుల మానసిక ఆరోగ్యం, సంక్షేమం కోసం సహయోగ అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. ప్రయోగాత్మకంగా ముంబయి ప్రాంతంలోని ఆరు నిర్మాణ స్థలాల్లో విజయవంతంగా అమలు చేసిన తర్వాత, ఇప్పుడు దేశవ్యాప్తంగా డెబ్బై తొమ్మిది నిర్మాణ ప్రదేశాల్లో సుమారు ముప్పై వేల మంది కార్మికులకు ఈ పథకం విస్తరించనుంది. కుటుంబాల నుండి దూరంగా జీవించే కార్మికుల భావోద్వేగ, మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు గుంపు సమావేశాలు, వ్యక్తిగత సలహాలు, ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే సహాయ సేవలు ఇందులో భాగం. శారీరక భద్రతతో పాటు మానసిక ఆరోగ్యాన్ని కూడా పనిస్థల సంక్షేమంలో భాగం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం ప్రారంభించబడింది. ఇది కార్మిక గౌరవాన్ని గుర్తిస్తూ, సమగ్రమైన మానవ కేంద్ర అభివృద్ధి పట్ల సంస్థ నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.

## డీఎస్పీ మ్యూచువల్ ఫండ్ మల్టీ అసెట్ ఓమ్ని ఫండ్ ప్రారంభం

DSP ASSET MANAGERS

డీఎస్పీ మ్యూచువల్ ఫండ్ పెట్టుబడిదారుల కోసం డీఎస్పీ మల్టీ అసెట్ ఓమ్ని ఫండ్ ఆఫ్ ఫండ్స్ అనే కొత్త ఓపెన్ ఎండెడ్ పథకాన్ని ప్రారంభించింది. మార్కెట్లను నిరంతరం గమనించడం కష్టంగా అనిపించే వారికి ఒకే వేదికపై బహుళ అసెట్, బహుళ మేనేజర్ మరియు బహుళ రంగ వ్యూహాన్ని అందించడమే దీని లక్ష్యం. డీఎస్పీ నెట్రా అనే అంతర్గత మార్కెట్ విశ్లేషణ వ్యవస్థ ఆధారంగా ఈ ఫండ్ ఈక్విటీ, డెట్, బంగారం, వెండి వంటి వివిధ అసెట్ తరగతుల్లో పెట్టుబడులను డైనమిక్‌గా సర్దుబాటు చేస్తుంది. మార్కెట్ పరిస్థితులను బట్టి రిస్క్‌ను నియంత్రిస్తూ దీర్ఘకాలిక వృద్ధి అవకాశాలను అందించేందుకు రూపొందించిన ఈ ఫండ్, పెట్టుబడిదారులకు ఒక ప్రొఫెషనల్‌గా నిర్వహించబడే సమగ్ర పరిష్కారంగా నిలుస్తుంది.

## యూఫ్లెక్స్ ప్యాకేజింగ్ నూతన ఆవిష్కరణల ప్రదర్శన




యూఫ్లెక్స్ లిమిటెడ్ ప్లాస్టిండియా రెండు వేల ఇరవై ఆరు ప్రదర్శనలో ప్యాకేజింగ్ రంగంలోని మొత్తం విలువ శ్రేణిని కవర్ చేసే వినూత్న పరిష్కారాలను ఆవిష్కరించనుంది. ఆధునిక యంత్రాలు, ప్యాకేజింగ్ ఫిల్ములు, పెట్ రెసిన్, రసాయనాలు, ముద్రణ సిలిండర్లు మరియు పర్యావరణ బాధ్యతకు అనుగుణమైన స్థిరమైన పరిష్కారాలు ఇందులో భాగం. ఉత్పత్తి సామర్థ్యం, ఖచ్చితత్వం, నాణ్యత మరియు వృత్తాకార ఆర్థిక విధానాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ సాంకేతికతలు రూపొందించబడ్డాయి. ముడి పదార్థాల నుంచి తుది ప్యాకేజింగ్ వరకు అన్ని దశల్లో మెరుగైన పనితీరును అందిస్తూ, ప్యాకేజింగ్ పరిశ్రమ భవిష్యత్తును సాంకేతికత ఆధారంగా మలిచే యూఫ్లెక్స్ దృక్పథాన్ని ఈ ప్రదర్శన ప్రతిబింబిస్తుంది.

## తిరుపతి ఎంఎస్‌ఎంఈల డిజిటలైజేషన్‌లో కీలక అవగాహన




తిరుపతి ప్రాంత ఎంఎస్‌ఎంఈల అకౌంటింగ్ మరియు పన్ను విధానాలను డిజిటల్ సాధనాల ద్వారా మెరుగుపరచడంలో ప్రముఖ పాత్ర పోషిస్తుంది. టాలీ సొల్యూషన్స్ వారి సహకారాన్ని గుర్తించి, 'టాక్స్ అండ్ అకౌంటింగ్ టైటాన్స్' కార్యక్రమంలో మొత్తం 9 ఎంఎస్‌ఎంఈ నిపుణులను సత్కరించింది. ఈ కార్యక్రమం ద్వారా నిపుణుల సేవలు, వృత్తిపట్ల అంకితభావం మరియు ఎంఎస్‌ఎంఈల కోసం డిజిటల్ పరిష్కారాలను సమర్థవంతంగా వినియోగించడంలో వారు అందించిన విలువ గుర్తించబడింది.

క్రమబద్ధమైన ఎంఎస్‌ఎంఈల వృద్ధిలో మూడు విభాగాలను గుర్తించారు. అకౌంటింగ్ మాస్ట్రో విభాగం 15 సంవత్సరాలకు పైగా సేవలందించిన అనుభవజ్ఞులైన వృత్తిపరులను గౌరవించింది. ఎమర్జింగ్ స్టార్ విభాగం ఐదేళ్ల లోపు ప్రాక్టీస్ అనుభవంతో ఎంఎస్‌ఎంఈలకు సమర్థవంతమైన పరిష్కారాలు అందించిన కొత్త తరం జీఎస్టీ నిపుణులను సత్కరించింది. టెక్ ఇన్నోవేటర్ విభాగం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించి మెరుగైన ఫలితాలు అందిస్తున్న నిపుణులను ప్రశంసించింది.

ఎంఎస్‌ఎంఈల డిజిటలైజేషన్ ప్రక్రియ ద్వారా పనితీరును వేగవంతం చేయడం, ఆర్థిక లావాదేవీలను సులభతరం చేయడం, నియమావళి పాటింపును బలపరచడం వంటి లాభాలు సాధ్యమయ్యాయి. తిరుపతి ఎంఎస్‌ఎంఈల వృద్ధి స్థానిక ఆర్థిక వ్యవస్థను ప్రేరేపిస్తూ ఉపాధి సృష్టికి దోహదపడుతోంది. ప్లగ్-అండ్-ప్లే ఎంఎస్‌ఎంఈ పార్కులు, బలమైన పారిశ్రామిక మౌలిక సదుపాయాలు ప్రాంతీయ వృద్ధికి ప్రాతిపదికగా నిలుస్తున్నాయి.

ప్రాంతీయ ఎంఎస్‌ఎంఈలు అంతర్జాతీయ మార్కెట్లకు చేరుకోవడం, గ్లోబల్ కొనుగోలు అవకాశాలను విస్తరించడం, మరియు సింగిల్-విండో క్లియరెన్స్ విధానాలు అనుమతి ప్రక్రియలను వేగవంతం చేయడం వంటి అవకాశాలను పొందుతున్నారు.

సాంకేతిక పరిజ్ఞానంపై ఆధారపడి, ఎంఎస్‌ఎంఈలు మరింత స్థిరమైన వృద్ధిని సాధిస్తూ, సమర్థవంతమైన వ్యాపార వాతావరణాన్ని నిర్మించాయి. తిరుపతి ఎంఎస్‌ఎంఈల నిబద్ధత మరియు ఆవిష్కరణలను టాలీ సొల్యూషన్స్ గుర్తించి గౌరవించడం ద్వారా ఎంఎస్‌ఎంఈల డిజిటలైజేషన్ లో పెద్ద స్ఫూర్తి సృష్టించబడింది.

## 'మాస్సే డైనస్టార్ కాంటెస్ట్' సీజన్ 3ని ప్రారంభించిన టాఫే




హైదరాబాద్: ప్రాథమిక స్థాయిలోని నైపుణ్యం మరియు గ్రామీణ వ్యవస్థాపకతను విజయవంతంగా ప్రతిబింబించిన రెండు అత్యంత విజయవంతమైన సీజన్ల స్ఫూర్తితో, ప్రపంచంలోని ప్రముఖ ట్రాక్టర్ తయారీ సంస్థలలో ఒకటైన టాఫే ట్రాక్టర్స్ అండ్ ఫార్మ్ ఎక్విప్ మెంట్ లిమిటెడ్, అలాగే భారతదేశపు ప్రతిష్ఠాత్మక మాస్సె పెర్గూసన్ ట్రాక్టర్ల తయారీదారు, ఈ రోజు 'మాస్సె డైనాస్టార్ కాంటెస్ట్ 2026 సీజన్ ప్రారంభాన్ని ప్రకటించింది.

టాఫే నిర్వహిస్తున్న మాస్సె డైనస్టార్ సీజన్ 3, ఇప్పటివరకు నిర్వహించిన వాటిలో అతిపెద్ద ఎడిషన్గా, రైతులు, వ్యవస్థాపకులు, విద్యార్థులు, స్టార్టప్లు మరియు గ్రామీణ మార్పుకు దోహదపడే వారిని శక్తివంతం చేసే జాతీయ స్థాయి ఆవిష్కరణ వేదికగా రూపుదిద్దుకుంది. వ్యవసాయం మరియు గ్రామీణ వ్యవస్థాపకతలో వినూత్న ఐడియాలను గుర్తించి ప్రోత్సహించే తన ప్రగతిశీల దృక్పథానికి పేరుగాంచిన మాస్సి డైనస్టార్ పోటీ, రైతులు, వ్యవస్థాపకులు, విద్యార్థులు, విద్యావేత్తలు మరియు మాస్సి ఫెర్గూసన్ ట్రాక్టర్లను ఉపయోగించి అర్థవంతమైన మార్పును తీసుకురాగల సృజనాత్మక భావనలతో ముందుకు వచ్చే ఆవిష్కర్తలకు ఒక సమగ్ర ఆన్లైన్ వేదికగా పనిచేస్తుంది.

సీజన్ 3లో, వ్యవసాయం, అనుబంధ రంగాలు మరియు గ్రామీణ వ్యాపారాలలో కొత్త అవకాశాలను తెరచే ఏదైనా మాస్సీ ఫెర్గూసన్ ట్రాక్టర్ ఆధారత వినూత్న ఆలోచనలను పోటీకి ఆహ్వానిస్తున్నారు. ఈ విస్తృత పరిధి వల్ల పాల్గొనేవారికి ఆకర్షణీయమైన బహుమతులు పొందే అవకాశం తో పాటు, తమ సృజనాత్మకతను జాతీయ స్థాయిలో ప్రదర్శించే వేదిక లభిస్తుంది. పాల్గొనిన్న వారిలో షార్టిస్ట్ అయిన వారికి జాతీయ గుర్తింపు లభించడంతో పాటు, పరిశ్రమ నిపుణులు మరియు టాఫే సీనియర్ నాయకులతో కూడిన నిపుణుల జ్యూరీ ముందు తమ కాన్సెప్టులను వివరించే అవకాశం ఉంటుంది. మాస్సి డైనస్టార్ సీజన్ 3 విజేతకు, పనితీరు, బహుముఖ ప్రజ్ఞ మరియు ఆధునిక రూపకల్పనకు పేరుగాంచిన సుమారు 78.2 లక్షల విలువైన మాస్సీ పెర్గూసన్ 254 డైనస్మార్ట్ ట్రాక్టర్ బహుమతిగా అందించబడుతుంది.

పాల్గొనేవారు ఆన్లైన్లో నమోదు చేసుకోవచ్చు మరియు వారి ఐడియాలను వీడియో లేదా టెక్స్ట్ ఫార్మాట్లో ఆంగ్లంలో లేదా ఏదైనా భారతీయ ప్రాంతీయ భాషలో సమర్పించవచ్చు. ప్రతి ప్రజెంటేషన్ వ్యవసాయ పద్ధతులను పెంచే, కొత్త వ్యాపార అవకాశాలను కల్పించే లేదా సానుకూల సామాజిక మరియు ఆర్థిక మార్పును నడిపించే మాస్ఫ్ ఫెర్గూసన్ ట్రాక్టర్ యొక్క ఆచరణాత్మక మరియు సాధ్యమయ్యే అప్లికేషను ప్రదర్శించాలి. పార్ట్ లిస్ట్ చేయబడిన ఫైనలిస్టులు గ్రాండ్ ఫినాలే ఈవెంట్లో జ్యూరీకి తమ సొల్యూషన్లను ప్రెజెంట్ చేయడానికి ఆహ్వానించబడతారు, ఇక్కడ అత్యంత వినూత్నమైన మరియు ప్రభావవంతమైన కాన్సెప్టులను గుర్తించి ప్రదానం చేస్తారు.

## అశోక్ లెయ్‌ల్యాండ్-పిటి పిందాద్ సుస్థిర వాహనాల భాగస్వామ్యం




భారత కంపెనీ అశోక్ లెయ్‌ల్యాండ్ మరియు ఇండోనేషియా ప్రభుత్వ సంస్థ పిటి పిందాద్ మధ్య ముఖ్యమైన ఒప్పందం బాండుంగ్ లో సంతకం చేయబడింది. ఈ ఒప్పందం రెండు దేశాల మధ్య సుస్థిర రవాణా మరియు రక్షణ సాంకేతికతలలో బలమైన సహకారాన్ని ప్రతిబింబిస్తుంది. ఎలక్ట్రిక్ బస్సులు మరియు రక్షణ వాహనాల ఉత్పత్తి, అభివృద్ధిలో భాగస్వామ్యం ముఖ్య ఉద్దేశ్యం.

ఈ భాగస్వామ్యం ద్వారా అశోక్ లెయ్‌ల్యాండ్ యొక్క ప్రపంచ స్థాయి వాణిజ్య మరియు రక్షణ వాహన పరిష్కారాలను, పిటి పిందాద్ యొక్క స్థానిక ఇంజనీరింగ్ మరియు తయారీ సామర్థ్యాలను సమీకరించడం లక్ష్యం. ఇండోనేషియాకు తగిన భూభాగం, మార్గాలు, మరియు కార్యకలాప అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తులను అభివృద్ధి చేయడం ప్రధాన ధ్యేయం. ఇండోనేషియా సుస్థిర రవాణా వైపు వేగవంతమైన మార్పును అనుసరిస్తోంది. దేశంలో విద్యుత్ వాహనాల వినియోగం, శక్తి సామర్థ్యం ఉన్న రవాణా పరిష్కారాలను ప్రోత్సహించడం, స్థానికంగా తయారు చేయబడిన రక్షణ వాహనాలను ఉపయోగించడం వంటి ప్రయత్నాలను ఈ అవగాహన ఒప్పందం ప్రోత్సహిస్తుంది. అశోక్ లెయ్‌ల్యాండ్ అంతర్జాతీయ మార్కెట్లలో విశ్వసనీయ వాణిజ్య మరియు రక్షణ వాహనాలను అందించిన అనుభవం కలిగి ఉంది. పిటి పిందాద్ తో భాగస్వామ్యం ద్వారా, భారత్-ఇండోనేషియా సుస్థిర వాహనాలు, విద్యుత్ బస్సులు, మరియు రక్షణ వాహనాలను స్థానిక పరిస్థితులకు అనుగుణంగా అభివృద్ధి చేయడం సులభం అవుతుంది.

## అమెజాన్ గ్రేట్ రిపబ్లిక్ డే సేల్ 2026 విశ్లేషణ




అమెజాన్ ఇండియా యొక్క గ్రేట్ రిపబ్లిక్ డే సేల్ 2026లో కస్టమర్ పాల్గొనటం గణనీయంగా పెరిగింది. మెట్రో మరియు టియర్ 2, 3 నగరాల కస్టమర్లు అధిక సంఖ్యలో కొత్తగా షాపింగ్ చేయగా, ప్రైమ్ సభ్యుల సేమ్-డే డెలివరీ ఆర్డర్స్ గత ఏడాది కంటే 2.5 రెట్లు పెరిగాయి. ఫీచర్ రిచ్ స్మార్ట్‌ఫోన్లు, హోం అప్లయెన్సులు మరియు ప్రీమియం ఫ్యాషన్ బ్రాండ్లలో ప్రీమియమైజేషన్ ప్రధాన ధోరణిగా నిలిచింది.

ఫ్యాషన్, బ్యూటీ మరియు జ్యువెలరీ విభాగాల్లో గణనీయమైన వృద్ధి నమోదైంది. వివాహ సీజన్ మరియు న్యూ ఇయర్ వర్డ్రోబ్ రిఫ్రెష్ కారణంగా ప్రీమియం ఎత్నిక్ వేర్, ల్యాబ్-గ్రో డైమండ్స్, ప్రీమియం వాచ్‌లు, మరియు కేర్ బ్యూటీ ఉత్పత్తులపై వినియోగదారులు భారీగా ఖర్చు చేశారు. ఫుట్‌వేర్, హ్యాండ్‌బ్యాగ్‌లు మరియు స్పోర్ట్స్ షూలలో కూడా ప్రీమియం విభాగంలో వృద్ధి గణనీయంగా ఉంది.

హోమ్ డెకార్, స్మార్ట్ లివింగ్ మరియు సుస్థిర ఉత్పత్తులపై వినియోగదారుల ఆసక్తి పెరిగింది. ఫర్నిచర్, స్టోరేజ్ సొల్యూషన్స్, మెట్రెస్సులు, లైటింగ్ మరియు కర్టెన్స్‌లో 1.2ఎక్స్ నుండి 3ఎక్స్ వృద్ధి నమోదయింది. బిఎల్‌డీసీ ఫ్యాన్స్, ఇంటెలిజెంట్ వాటర్ ప్యూరిఫాయర్, ఎకో-ఫ్రెండ్లీ అప్లయెన్సులు, సౌర ప్యానెల్స్ మరియు అవుట్‌డోర్ పవర్ స్టేషన్లకు 1.5ఎక్స్ వృద్ధి గమనించబడింది.

ఆహార, ఆరోగ్య, వ్యాయామ మరియు ఫిట్‌నెస్ విభాగాలు 1.4ఎక్స్--2ఎక్స్ వృద్ధిని సాధించాయి. ప్రోటీన్, న్యూట్రిషనల్ ఫుడ్, స్పోర్ట్స్ న్యూట్రిషన్, బేబీ కేర్, పర్సనల్ కేర్, హోమ్ ఫిట్నెస్ గేర్, ఇంటీరియర్ స్పోర్ట్స్ మరియు ఆటోమోటివ్ యాక్సెసరీస్ విభాగాలు కస్టమర్ల దృష్టిని ఆకర్షించాయి. అమెజాన్ బజార్, అమెజాన్ బిజినెస్ మరియు అమెజాన్ పే ద్వారా బహుళ కొత్త కస్టమర్లు చేరడం, దీ2దీ డిమాండ్ పెరగడం మరియు ట్రావెల్ బుకింగ్స్‌లో వృద్ధి ఈ సేల్ యొక్క విజయాన్ని నిరూపించాయి.

## ఇపిఎఎమ్ ప్రేరణతో హైదరాబాద్‌లో ఏజెంట్‌ఏఐ రికార్డు సృష్టి




హైదరాబాద్‌లో గూగుల్ డెవలపర్ గ్రూప్స్ (జిడిజి) నిర్వహించిన ఏజెంట్‌థాన్‌లో ఇపిఎఎమ్ సిస్టమ్స్ కీలక భాగస్వామిగా నిలిచింది. ఈ కార్యక్రమం "ఏజెంటిక్ ఏఐ హాకథాన్‌లో అత్యధిక పాల్గొనేవారు" గినీస్ వరల్డ్ రికార్డు నమోదు చేయడంలో విజయవంతమయింది. 2,600 కి పైగా డెవలపర్లు పాల్గొని, 2,000 మంది 36 గంటల సవాలు పూర్తిచేశారు.

ఇపిఎఎమ్, సాంకేతిక భాగస్వామిగా, డెవలపర్లకు ప్రామాణిక ఇంజనీరింగ్, ఎంటర్ప్రైజ్-గ్రేడ్ ఏఐ ఉత్పత్తి దృష్టిని అందిస్తూ, ఏజెంటిక్ ఏఐ ఆర్కిటెక్చర్లు, స్కేలబిలిటీ, విశ్వసనీయత మరియు వాస్తవ ప్రపంచంలో వర్తింపచేసే విధానాలపై మార్గనిర్దేశనం చేసింది. ఈ విధంగా, డెవలపర్లు సవాళ్లను విజయవంతంగా ఎదుర్కొని అత్యాధునిక పరిష్కారాలను నిర్మించారు.

ఏజెంట్‌థాన్ భారతదేశంలోని ఏఐ ప్రతిభను ప్రదర్శించడమే కాక, విద్యార్థులు, యువ ఇంజనీర్లు మరియు అనుభవజ్ఞుల మధ్య అనుసంధానాన్ని కూడా పెంపొందించింది. ఈ హాకథాన్ ద్వారా కొత్త ఏఐ వినియోగకేసులను పరిశీలించటం, అభివృద్ధి చేయటం, స్కేల్ చేయటం సులభమైంది.

ఇపిఎఎమ్ భవిష్యత్తులో కూడా డెవలపర్ కమ్యూనిటీ, ఎంటర్ప్రైజ్‌లు మరియు ఎకోసిస్టమ్ నాయకులతో కలిసి ఏఐలో నాణ్యత, స్కేల్, ఇంజనీరింగ్ ప్రావీణ్యత మరియు బాధ్యతాయుతమైన అనుసరణను ప్రేరేపించనున్నదని సంస్థ ప్రకటించింది.

ఈ కార్యక్రమం ద్వారా పాల్గొనిన డెవలపర్లు సృజనాత్మకత మరియు సాంకేతిక నైపుణ్యాలను ప్రదర్శించగలిగారు. ఏజెంటిక్ ఏఐ పరిష్కారాలు వాస్తవ ప్రపంచ సమస్యలకు సమాధానాలుగా రూపుదిద్దబడటంతో, ఈ హాకథాన్ రియల్-టైమ్ డేటా, ఎంటర్ప్రైజ్ అవసరాలు, మరియు వినియోగదారుల అవసరాలను సమీకరిస్తూ నిర్మాణాత్మక దృష్టిని ప్రోత్సహించింది.

భవిష్యత్తులో, ఇలాంటి కార్యక్రమాలు భారతదేశంలోని ఏఐ ట్యాలెంట్‌కు అంతర్జాతీయ గుర్తింపును తెచ్చే అవకాశాన్ని కల్పిస్తాయి. ఇపిఎఎమ్ వంటి సంస్థల భాగస్వామ్యం, సాంకేతిక మద్దతు, మరియు మెంటారింగ్‌తో, దేశీయ డెవలపర్లు ప్రపంచవ్యాప్తంగా ఆవిష్కరణలకు దోహదపడే స్థాయిలో ఎదగగలుగుతారు.

## రైతులపై ఫైఫా హెచ్చరిక పొగాకు పన్నుల ప్రభావం




పొగాకు ఉత్పత్తులపై ఇటీవల పెంచిన అధిక పన్నులు లక్షలాది పొగాకు రైతులు మరియు వ్యవసాయ కార్మికుల జీవనాధారంపై తీవ్రంగా మరియు తిరుగులేని ప్రభావం చూపుతాయని ఫైఫా హెచ్చరించింది. నిపుణుల అధ్యయనం ప్రకారం ఈ పన్నుల వల్ల ఎఫ్‌సీవీ పొగాకు కొనుగోళ్లు గణనీయంగా తగ్గి, కోట్ల మానవ పనిదినాల ఉపాధి నష్టం ఏర్పడే ప్రమాదం ఉంది. ధరల పెరుగుదలతో వినియోగదారులు అక్రమ పొగాకు ఉత్పత్తుల వైపు మళ్లే అవకాశం ఉండటంతో చట్టబద్ధ పరిశ్రమ క్షీణించి, రైతుల ఆదాయం పడిపోతుంది. ఇప్పటికే సాగు విస్తీర్ణం మరియు రైతుల సంఖ్య తగ్గుతున్న పరిస్థితుల్లో ఈ విధానం దక్షిణ భారత పొగాకు రైతులను శాశ్వతంగా అంచున పడేసే ప్రమాదం ఉందని నివేదిక పేర్కొంది. ప్రభుత్వం తక్షణమే ఈ పన్ను విధానాన్ని పునఃపరిశీలించి రైతుల జీవనోపాధిని కాపాడాలని ఫైఫా కోరుతోంది.

## ఊపిరితిత్తుల క్యాన్సర్‌పై అపోహలు నిజాలు



ఊపిరితిత్తుల క్యాన్సర్ ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా మరియు భారతదేశంలో క్యాన్సర్‌తో సంబంధిత మరణాలకు ప్రధాన కారణాల్లో ఒకటైనా, దీనిపై అనేక అపోహలు ఉన్నాయి. ఇది కేవలం పొగ తాగే వారికే వస్తుందనే భావన ఇక నిజం కాదు; పట్టణాల్లో గాలి కాలుష్యం, ఇంటి లోపలి కాలుష్యం, పరోక్ష పొగతాగడం, వృత్తి సంబంధిత ప్రభావాలు కూడా ముఖ్య కారణాలుగా మారాయి. ఆధునిక నిర్ధారణ పద్ధతులు, మాలిక్యులర్ పరీక్షలు, లక్ష్యిత చికిత్సలు మరియు రోగనిరోధక చికిత్సలతో ఇప్పుడు ఫలితాలు ఎంతో మెరుగయ్యాయి, ముఖ్యంగా వ్యాధిని తొలిదశలో గుర్తిస్తే. దగ్గు మాత్రమే లక్షణమని భావించడం, అందరూ ఒకే రకమైన క్యాన్సర్‌నే ఎదుర్కొంటారని అనుకోవడం, ఇది వృద్ధ పురుషులకే వస్తుందనే నమ్మకాలు తప్పని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. ఈ అపోహలను తొలగించడం ద్వారా సమయానికి పరీక్షలు చేయించుకోవడం, సరైన చికిత్స పొందడం సాధ్యమై, జీవన నాణ్యత మరియు జీవనకాలం మెరుగుపడతాయని నిపుణులు సూచిస్తున్నారు.

## ఆథర్ ఎనర్జీ రికార్డు త్రైమాసిక ప్రదర్శన



ఆథర్ ఎనర్జీ ఆర్థిక సంవత్సరం ఇరవై ఆరు మూడవ త్రైమాసికంలో ఇప్పటివరకు అత్యధిక ఆదాయాన్ని నమోదు చేస్తూ బలమైన వృద్ధిని సాధించింది. వాహన విక్రయాలు, సాఫ్ట్‌వేర్ ఆధారిత సేవలు, చార్జింగ్ మౌలిక సదుపాయాల విస్తరణతో ఆదాయం గణనీయంగా పెరిగి, నష్టాలు స్పష్టంగా తగ్గాయి. దేశవ్యాప్తంగా మార్కెట్ వాటా పెరగడమే కాక దక్షిణ భారతంలో ఆధిపత్యాన్ని కొనసాగిస్తూ మధ్య మరియు ఇతర ప్రాంతాల్లో వేగంగా విస్తరించింది. అనుభవ కేంద్రాల విస్తరణ, వినియోగదారుల నుంచి సాఫ్ట్‌వేర్ సేవలకు పెరుగుతున్న స్పందన, మెరుగైన వ్యయ నియంత్రణతో ఆథర్ ఎనర్జీ దీర్ఘకాలికంగా స్థిరమైన లాభదాయక వృద్ధి దిశగా ముందుకెళ్తోందని సంస్థ వెల్లడించింది.

## జిహెచ్‌ఆర్ ఇన్ఫ్రా: హైదరాబాద్ రియల్ ఎస్టేట్ ప్రగతి




సంఘ బడ్జెట్ 2026 ప్రకటనల వల్ల భారత్, ముఖ్యంగా హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగానికి కొత్త అవకాశాలు ఏర్పడుతున్నాయి. వేగవంతమైన రైలు కనెక్టివిటీ మరియు విదేశీ క్లౌడ్ డేటా కేంద్రాలకు 2047 వరకు పన్ను మినహాయింపు వంటి విధానాలు నగర అభివృద్ధిని వేగవంతం చేస్తాయి. ఇప్పటికే అమాజాన్ వెబ్ సర్వీసెస్, మైక్రోసాఫ్ట్ అజ్యూర్, గూగుల్ క్లౌడ్ వంటి పెద్ద కంపెనీలు హైదరాబాద్‌లో సదుపాయాలను ఏర్పాటు చేశారు. దీని ద్వారా, మరిన్ని అంతర్జాతీయ కంపెనీలు నగరానికి వస్తాయి, ఫలితంగా ఉన్నత స్థాయి నివాసాలు, సమగ్ర పట్టణ వనరులు మరియు జీవన ప్రమాణాలు మెరుగవుతాయి. జిహెచ్‌ఆర్ ఇన్ఫ్రా మన్నికైనది మరియు ఆరోగ్యకరమైన సమూహాల రూపకల్పనపై దృష్టి సారిస్తూ, హైదరాబాద్‌ను భవిష్యత్తుకి సిద్ధమైన నగరంగా తీర్చిదిద్దడంలో భాగంగా ఉంది.

## ఏఎస్బీఎల్: హైదరాబాద్ కనెక్టివిటీ ఆధారిత అభివృద్ధి



సంఘ బడ్జెట్ 2026 ప్రకటనలు హైదరాబాద్‌ను భారత్ యొక్క తదుపరి కనెక్టివిటీ-ఆధారిత అభివృద్ధి దశలో కీలక కేంద్రంగా నిలుపుతున్నాయని సూచిస్తున్నాయి. బెంగళూరు, చెన్నై, పూణే వంటి నగరాలను వేగవంతమైన రైలు నెట్‌వర్క్ ద్వారా అనుసంధానం చేయడం, కేవలం ప్రయాణ వేగాన్ని మాత్రమే కాకుండా, హైదరాబాద్‌ను ఆర్థిక మేధస్సు కలిగిన మూడు ప్రధాన సమూహాల మిళిత కేంద్రంగా మార్చుతుంది. ఫార్మాస్యూటికల్స్, గ్లోబల్ కాపాసిటీ సెంటర్స్, ఏరోస్పేస్ మరియు ఆధునిక తయారీ రంగాలలో నగరం ఇప్పటికే బలంగా ఉంది. ఈ కనెక్టివిటీ నగరానికి పెట్టుబడులు, నాణ్యతైన ఉద్యోగాలు, జీడీపీ విస్తరణ వంటి అవకాశాలను వేగవంతం చేస్తుంది. ఏఎస్బీఎల్ ప్రకారం, బడ్జెట్ సూత్రాలు రియల్ ఎస్టేట్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ రంగాల పట్ల దీర్ఘకాల విశ్వాసాన్ని మరింత పెంపొందిస్తాయి, హైదరాబాద్ తదుపరి నగరాభివృద్ధి చక్రంలో ముందంజలో నిలుస్తుంది.

## అమెజాన్: వ్యవసాయ వ్యర్థాల నుండి ప్యాకేజింగ్




అమెజాన్ ఇండియా ఐఐటి రూర్కీతో కలిసి వ్యవసాయ వ్యర్థాలను ఉపయోగించి పునర్వినియోగపరచే, బలమైన, పర్యావరణ హితమైన ప్యాకేజింగ్ సాంకేతికతను అభివృద్ధి చేయనుంది. గోధుమ పొట్టు, బాగాస్ వంటి పంట శేషాలను పేపర్ తయారీలోకి మార్చడం ద్వారా చెరుకుతీగలు కాల్చే సమస్యను తగ్గించడం, అరణ్యపు వనరులపై ఆధారాన్ని తగ్గించడం మరియు రైతులకు అదనపు ఆదాయం సృష్టించడం లక్ష్యం. ఈ పరిశోధన 15 నెలలుగా ల్యాబ్ స్థాయిలో కొనసాగుతూ, విజయవంతమైతే పారిశ్రామిక స్థాయికి తీసుకురావడం, వాణిజ్య ఉత్పత్తి కోసం మద్దతు ఇవ్వడం జరుగుతుంది. ఈ ప్రాజెక్ట్ భారతదేశంలో పునర్వినియోగ ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహిస్తూ, సుస్థిరతను పెంపొందించడంలో ఒక కీలక పయనంగా ఉంటుంది.

## డా. అగర్వాల్ హెల్త్‌కేర్: లాభాల వృద్ధి రికార్డు

Dr Agarwals

డా. అగర్వాల్ హెల్త్‌కేర్ లిమిటెడ్ 9 నెలల ఫైనాన్షియల్ ఫలితాల్లో బలమైన వృద్ధి సాధించింది. మొత్తం ఆదాయం 1,548 కోట్లు, గత సంవత్సరం కంటే 20.8% పెరిగింది, ఇబిఐటిడిఎ 440 కోట్లు, 23.6% వృద్ధితో, మరియు నికర లాభం 118 కోట్లు, 74.3% వృద్ధితో నమోదైంది. 272 సౌందర్య దృష్టి కేంద్రాలలో 238,283 శస్త్రచికిత్సలు జరిపారు, పాత కేంద్రాల వృద్ధి, కొత్త కేంద్రాల ప్రారంభం, మరియు భారతదేశంలో కార్యకలాపాలు ప్రధానంగా ఆదాయాన్ని నడిపించాయి. కంపెనీ గ్రీన్‌ఫీల్డ్ విస్తరణ, మార్కెట్ లో లోతైన ప్రస్థానం, మరియు సుస్థిర వృద్ధి ద్వారా భవిష్యత్తులో మరింత వృద్ధిని లక్ష్యంగా పెట్టింది. కంపెనీ దూకుడుగా గ్రీన్‌ఫీల్డ్ విస్తరణ ద్వారా సేంద్రీయ వృద్ధిని వేగవంతం చేయడం, కొత్త భౌగోళిక ప్రాంతాలను ఎంపిక చేసుకుని ప్రవేశిస్తూనే ప్రస్తుత మార్కెట్లలో తన ఉనికిని మరింతగా పెంచుకోవడంపై దృష్టి సారించింది.

తన బ్రాండ్ బలం మరియు స్కేలబుల్ ప్లాట్‌ఫామ్‌ను ఉపయోగించుకుంటూ, డాక్టర్ అగర్వాల్స్ హెల్త్‌కేర్ రోగి భద్రత మరియు క్లినికల్ నాణ్యత యొక్క అధిక ప్రమాణాలను కొనసాగిస్తూ స్థిరమైన వృద్ధిని కొనసాగిస్తోంది.



# మణిపూర్ నూతన సీఎంగా యుమ్నమ్ ఖేమ్‌చంద్ సింగ్ ప్రమాణం

● లోక్ భవన్ లోప్రమాణస్వీకారం చేయించిన గవర్నర్ అజయ్ కుమార్ బల్లా ● ఎన్డీయే భాగస్వామ్య పక్షాల భేటీలో శాసనసభాపక్ష నేతగా ఎన్నిక ● మణిపూర్ కొత్త సీఎంగా యుమ్నమ్ ఖేమ్‌చంద్ సింగ్

న్యూఢిల్లీ : మణిపూర్ నూతన ముఖ్యమంత్రిగా యుమ్నమ్ ఖేమ్‌చంద్ సింగ్ ప్రమాణస్వీకారం చేశారు. లోక్భవన్లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ అజయ్ కుమార్ బల్లా ఆయనతో ప్రమాణం చేయించారు. అంతకుముందు మణిపూర్ ఎన్డీఏ శాసనసభాపక్ష నేతగా ఖేమ్చంద్ ఎన్నికయ్యారు. ఢిల్లీలోని మణిపూర్ భవన్‌లో రాష్ట్ర ఎన్డీయే భాగస్వామ్య పక్షాల భేటీ జరిగింది. బిజేపీ, ఎన్ పిపి, ఎన్ పిఎఫ్ ఎమ్మెల్యేలతో పాటు ముగ్గురు స్వతంత్ర శాసన సభ్యులు హాజరయ్యారు. వారంతా ఖేమ్‌చంద్‌ను తమ నేతగా ఎన్నుకున్నారు.



అంతకుముందు, మణిపూర్ బీజేపీ ఎమ్మెల్యేలు ఢిల్లీలోని తమ పార్టీ ప్రధాన కార్యాలయంలో సమావేశమై ఖేమ్‌చంద్‌ను పార్టీ శాసనసభాపక్ష నేతగా ఎన్నుకున్నారు. తైక్వాండోలో ప్రావీణ్యమున్న ఖేమ్‌చంద్ 2017 నుంచి 2022 వరకు మణిపూర్ అసెంబ్లీ స్పీకర్‌గా పనిచేశారు. 2022లో బీరెన్‌సింగ్ సర్కారులో మంత్రిగా నియమితులయ్యారు. మణిపూర్‌లోని మూడు కీలక సామాజిక వర్గాలతోనూ సత్సంబంధాలు కలిగి ఉండటం ఖేమ్‌చంద్‌కు కలిసొచ్చినట్లు తెలుస్తోంది. మాజీ మంత్రి, కుకీ నాయకురాలు నెమ్చా కిప్‌గెన్ కొత్త ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రి పదవిని చేపట్టనున్నట్లు తెలుస్తోంది. నాగాలకు చెందిన ఎమ్మెల్యేను మరో డిప్యూటీ సీఎంగా ఉంచాలన్న ప్రతిపాదన కూడా ఉన్నట్లు సమాచారం.



# రాహుల్‌కు బీజేపీ కౌంటర్?

● నెహ్రూ-లేడీ మౌంట్ బాటన్ రిలేషన్‌పై పుస్తక ప్రదర్శన ● గందరగోళంగా మారిన లోక్ సభ వాతావరణం

న్యూఢిల్లీ :పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు కాస్త బీజేపీ, కాంగ్రెస్ మధ్య పుస్తకాల వివాద సమావేశాలుగా మారాయి. లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ నిన్న చైనా సరిహద్దు అంశంపై మాజీ ఆర్మీ చీఫ్ మనోజ్ నరవణే రాసి పుస్తకంలోని కొన్ని అంశాలు ప్రస్తావించగా ఇవాళ ఏకంగా ఆపుస్తకాన్ని పార్లమెంట్?కు తీసుకుని వచ్చారు. దీంతో రాహుల్ గాంధీకి కౌంటర్?గా బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే.. నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ హాయంలో జరిగిన అంశాలపై వచ్చిన పుస్తకాలను సభలో ప్రదర్శించారు. యాక్సిడెంట్ ప్రైమ్ మినిస్టర్, ఎమర్జెన్సీ కాలం, బోఫోర్స్ కుంభకోణం, మిత్రోంకి ఆర్కైవ్ పుస్తకాలను దూబే ప్రస్తావించారు.

**నెహ్రూ-లేడీ మౌంట్ బాటన్ రిలేషన్ పై పుస్తకం**

అలాగే నవరనే పుస్తకం ఇంకా ప్రచురితం కాకముందే రాహుల్ గాంధీ ఆ పుస్తకాన్ని ప్రస్తావిస్తున్నారని కానీ నేను మాత్రం ఇప్పటికే ప్రచురితమై అందుబాటులో ఉన్న పుస్తకాలలోని అశాలను ప్రస్తావిస్తున్నట్టు చెప్పారు. ఈ క్రమంలో నెహ్రూ-లేడీ మౌంట్ బాటన్ రిలేషన్ కు సంబంధించిన ఓ పుస్తకాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా నిశికాంత్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఆయన వ్యాఖ్యలపై కాంగ్రెస్ భగ్గుమంది. స్పీకర్ పైకి కాంగ్రెస్ ఎంపీలు కాగితాలు విసిరివేశారు. ఇరు పార్టీల సభ్యుల నినాదాలతో సభలో గందరగోళం ఏర్పడటంతో లోక్ సభ రేపు ఉదయం11 గంటలకు వాయిదా పడింది.

# ఎన్సీపీ చీఫ్‌గా అజిత్ సతీమణి!



● పవార్ కుటుంబంలో 'పవర్' పాలిటిక్స్.. ● ఇప్పటికే మహాయుతి సంకీర్ణ ప్రభుత్వంలో, సునేత్రా పవార్ డిప్యూటీ సీఎం

ముంబై: విమాన ప్రమాదంలో అజిత్ పవార్ మరణించిన తరువాత, మహారాష్ట్ర రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారిపోయింది. మారిన పరిస్థితుల కారణంగా ఇప్పుడు నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ ( ఎన్‌సిపి) కొత్త అధ్యక్షుడి కోసం వెతుకుతోంది. ఎన్‌సిపి లో అజిత్ పవార్ శకం ముగిసిన తర్వాత పార్టీ గణనీయమైన మార్పులకు లోనవుతుందని అందరూ భావిస్తున్నారు. ఇదే సమయంలో రాష్ట్రంలోని మహాయుతి సంకీర్ణ ప్రభుత్వంలో, అజిత్ పవార్ భార్య సునేత్రా పవార్ ఆయన స్థానంలో ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే.

కానీ పార్టీ స్థాయిలో ఇంకా మార్పులు చేయాల్సి ఉంది. ఎన్సీపీలో నాయకత్వ మార్పు ఆసన్నమైందని, సునేత్రా పవార్ పార్టీ పగ్గాలు చేపట్టే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పార్టీ జాతీయ అధ్యక్షురాలిగా సునేత్రా పవార్‌ను నియమించాలని చాలా మంది పార్టీ నాయకులు ఇప్పటికే డిమాండ్ చేస్తున్నారు. నిజానికి అజిత్ పవార్ మరణం తరువాత, మహారాష్ట్ర రాజకీయాలు గణనీయమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. పలు నివేదికల ప్రకారం.. ఇప్పుడు నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ పూర్తిగా సునేత్రా పవార్ చేతుల్లో వెళ్తుందని సమాచారం. ఇప్పటివరకు పార్టీ పగ్గాలు అజిత్ పవార్ నిర్వహించేవారు. లోక్‌సభ ఎన్నికలు అయినా, జిల్లా స్థాయి ఎన్నికలు అయినా, టికెట్ల పంపిణీ నుంచి ప్రచార వ్యూహం వరకు ప్రతిదానికీ అజిత్ పవార్ బాధ్యత వహించారు. అయితే ఆయన ఆకస్మిక మరణం తరువాత, పార్టీలో అజిత్ పవార్ పేరు ప్రముఖంగా ఉండేలా చూసేందుకు పార్టీ నాయకులు ఈ బాధ్యతను సునేత్రా పవార్‌కు అప్పగించాలని కోరుకుంటున్నారు. ఈ మేరకు పార్టీ త్వరలో జాతీయ కార్యవర్గ సమావేశం ఏర్పాటుకు ప్లాన్ చేస్తోంది.

**సునేత్రీ చుట్టూ ఎన్సిపి రీజకీయం..**

రాబోయే కాలంలో ఎన్‌సిపి రాజకీయ శక్తి అంతా సునేత్రా పవార్ చుట్టూ కేంద్రీకృతమై ఉంటుందని అందరూ అభిప్రాయపడుతున్నారు. పార్టీ నాయకత్వం నుంచి ప్రభుత్వ బాధ్యతల వరకు ప్రతి స్థాయిలో కొత్త సమీకరణాలు ఏర్పడే అవకాశం ఉందని సమాచారం. అజిత్ పవార్ మరణం తరువాత ఎన్సీపీలో ఏర్పడిన నాయకత్వ శూన్యతను పూడ్చడానికి ఇప్పటికే జోరుగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇంతలోపార్టీలో నాయకత్వ మార్పు కోసం కూడా డిమాండ్లు పెరుగుతున్నాయి. సునేత్రా పవార్‌ను జాతీయ అధ్యక్షురాలిగా నియమించాలని అధికారికంగా డిమాండ్ చేస్తూ 30 ప్రధాన ఎన్‌సిపి సెల్‌ల అధ్యక్షులు, తాత్కాలిక అధ్యక్షుడు ప్రఫుల్ పటేల్‌కు ఒక లేఖను కూడా రాశారు. ఈ అంశంపై చర్చించడానికి త్వరలో ఎన్‌సిపి జాతీయ కార్యవర్గ సమావేశం ఏర్పాటు కానుంది, ఈ సమావేశంలో పార్టీ నాయకత్వ మార్పుకు అధికారికంగా ఆమోదం లభించే అవకాశం ఉందని పలు వర్గాలు తెలిపాయి. ఇదే జరిగితే ఎన్‌సిపి చరిత్రలో ఇది ఒక ప్రధానమైన, నిర్ణయాత్మక మలుపుగా మారుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# అగ్నికన్య న్యాయపోరాటం



● లాయర్ కోటు ధరించి కోర్టుకు హాజరైన మమత ● బెంగాల్‌ను టార్గెట్ చేస్తున్నారు, ప్రజాస్వామ్యాన్ని కాపాడండని వినతి
● ఓటర్ల జాబితా సవరణపై సర్వోన్నత న్యాయస్థానంలో హైడ్రామా ● ధర్మాసనం ముందు స్వయంగా వాదించిన ముఖ్యమంత్రి

కోల్‌కతా: "ప్రజాస్వామ్యాన్ని కాపాడండి, మా రాష్ట్ర ప్రజలను ఎస్ఐఆర్ పేరుతో అణిచివేయడమే లక్ష్యంగా పని చేస్తున్నారు" అని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆవేదన వ్యక్తం చేశారు. బంగాల్‌ను ఉద్దేశపూర్వకంగా టార్గెట్ చేశారని, ఎస్ఐఆర్ ప్రక్రియ కేవలం తమ రాష్ట్రంలో అసలైన ఓటర్లను తొలగించడానికే ఉపయోగపడుతోందని ఆరోపించారు. బంగాల్‌లో కొనసాగుతున్న ఓటర్ల జాబితా 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' (ॠ×=) ప్రక్రియపై ఆమె సుప్రీంకోర్టు వేదికగా వాదనలు వినిపించారు. బుధవారం జరిగిన విచారణలో ఆమె స్వయంగా ధర్మాసనం ముందుకు వచ్చి మాట్లాడారు. ఆమె విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు, కేంద్ర ఎన్నికల సంఘానికి, బంగాల్ ప్రధాన ఎన్నికల అధికారికి నోటీసులు జారీ చేసింది. ఫిబ్రవరి 9వ తేదీలోగా సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. ఒక సిట్టింగ్ ముఖ్యమంత్రి ఇలా నేరుగా కోర్టులో వాదనలు వినిపించడం అత్యంత అరుదైన విషయం.

**బంగాల్‌నే టార్గెట్ చేశారు!**

"బంగాల్‌ను ఉద్దేశపూర్వకంగా టార్గెట్ చేశారు. అసోం రాష్ట్రంలో ఎస్ఐఆర్ కోసం ఏ నిబంధనలు పాటించారు? అక్కడ పాటించిన ప్రమాణాలను ఇక్కడెందుకు పాటించడం లేదు? మాకు ఎక్కడా న్యాయం జరగడం లేదు. ఇప్పటికే ఎన్నికల సంఘానికి నేను ఆరు లేఖలు రాశాను. అయినా స్పందన లేదు" అని ఆమె ధర్మాసనానికి వివరించారు. విచారణ ముగిసే సమయంలో, తన వాదనలు వినిపించే అవకాశం ఇచ్చినందుకు ధర్మాసనానికి కృతజ్ఞతలు తెలిపారు.

**1.36 కోట్ల మందికి నోటీసులు**

మమత తరపున సీనియర్ న్యాయవాది శ్యామ్ దివాన్ కోర్టుకు గణాంకాలను సమర్పించారు. "రాష్ట్రంలో 'లాజికల్ డిస్క్రిపెన్సీ' లేదా సాంకేతిక లోపాల పేరుతో ఏకంగా 1.36 కోట్ల మంది ఓటర్లకు నోటీసులు ఇచ్చారు. తల్లిదండ్రుల పేర్లలో చిన్న చిన్న తేడాలు ఉన్నాయని, వయసు వ్యత్యాసం తక్కువగా ఉందనే సాకుతో ఓట్లు తొలగిస్తున్నారు. ఫిబ్రవరి 14తో ఈ ప్రక్రియ ముగుస్తుంది. తప్పులు సరిదిద్దుకోవడానికి ప్రజలకు సమయం లేదు. ఇది కోట్లాది మంది ఓటు హక్కును హరించే ప్రమాదం ఉంది" అని దివాన్ వాదించారు.

**సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు**

ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ విపుల్ ఎం పంచోలిలతో కూడిన ధర్మాసనం ఈ అంశంపై స్పందించింది. "ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుంది. అర్హులైన, నిజమైన ఓటర్ల పేర్లు జాబితాలో కచ్చితంగా ఉండాలి. ఏ ఒక్క అమాయక పౌరుడి పేరు జాబితా నుంచి తొలగించకూడదు. బంగాలీ మాండలికం వల్ల ఓటర్ల స్పెల్లింగ్‌లో తేడాలు రావడం సహజం. దాన్ని సాకుగా చూపి ఓట్లు తొలగించకూడదు" అని సీజేఐ వ్యాఖ్యానించారు. ఈసీ తీరుపై మమత మరిన్ని ఆరోపణలు చేశారు. "బతికున్న మనుషులను ఈసీ అధికారులు చనిపోయినట్లుగా రికార్డుల్లో చూపిస్తున్నారు. ఓటర్ల జాబితా సవరణ కోసం ఆధార్ కార్డును అనుమతించడం లేదు. ఇతర పత్రాలు అడుగుతూ ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు" అని ఆమె ధర్మాసనానికి తెలిపారు.

**ఈసీ ఎదురుదాడి**

ఎన్నికల సంఘం తరఫున సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేది వాదనలు వినిపిస్తూ, "ఎస్ఐఆర్ పర్యవేక్షణ కోసం మమతా బెనర్జీ ప్రభుత్వం తగినంత మంది అధికారులను ఇవ్వడం లేదు. ఎస్‌డీఎం స్థాయి అధికారులను కేవలం 80 మందినే ఇచ్చారు. ఎక్కువగా అంగన్‌వాడీ కార్యకర్తలను, కింది స్థాయి సిబ్బందిని కేటాయించారు" అన్నారు. దీనిని మమత ఖండించారు. ఈసీ అడిగినవన్నీ సమకూర్చామని బదులిచ్చారు. గతంలోనూ మమత బెనర్జీ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు రాసిన లేఖలో తీవ్ర హెచ్చరికలు చేశారు. ఇప్పుడు జరుగుతున్న ప్రక్రియ ప్రణాళికా రహితంగా ఉందని, దీనివల్ల భారీగా ఓట్లు గల్లంతయ్యే ప్రమాదం ఉందని, ఇది ప్రజాస్వామ్య పునాదులను దెబ్బతీస్తుందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.

**మమతీ బెనర్జీ వర్సెస్ ఎన్నికల సంఘం**

చారిత్రాత్మక అడుగు దేశ చరిత్రలో ఒక సిట్టింగ్ ముఖ్యమంత్రి న్యాయస్థానంలో స్వయంగా నిలబడి వాదనలు వినిపించడం ఇదే తొలిసారి కానుంది. మమతా బెనర్జీ వృత్తిరీత్యా న్యాయవాది అయినప్పటికీ, ఆమె ఇప్పటివరకు ముఖ్యమంత్రి హోదాలో ఎప్పుడూ కోర్టులో వాదించలేదు. అయితే, పశ్చిమ బెంగాల్‌లోని ఓటర్ల జాబితా సవరణలో జరుగుతున్న అన్యాయాలపై నేరుగా అత్యున్నత న్యాయస్థానానికి వివరించాలని ఆమె నిర్ణయించుకున్నారు. ఇది కేవలం న్యాయపరమైన పోరాటమే కాకుండా, ప్రజాస్వామ్య రక్షణ కోసం చేస్తున్న పోరాటమని ఆమె అభివర్ణించారు. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన సర్ ప్రక్రియ ద్వారా పశ్చిమ బెంగాల్‌లోని లక్షలాది మంది ఓటర్ల పేర్లను తొలగిస్తున్నారని తృణమూల్ కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఈ ప్రక్రియ అవకతవకలతో కూడుకున్నదని, దీనివల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని మమతా బెనర్జీ వాదిస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు కూడా గంటల తరబడి క్యూలలో నిలబడాల్సి వస్తోందని, ఇది మానవ హక్కుల ఉల్లంఘన అని ఆమె తన పిటిషన్‌లో పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ పరిణామం రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. ఎన్నికల సంఘాన్ని బీజేపీ తన స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకుంటోందని, కావాలనే ప్రతిపక్షాల ఓటు బ్యాంకును దెబ్బతీసేలా సర్ నిర్వహిస్తున్నారని మమత ఆరోపిస్తున్నారు. అందుకే న్యాయవాదులకు బాధ్యత అప్పగించకుండా, క్షేత్రస్థాయిలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను తానే స్వయంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనానికి వివరించనున్నారు. ఈ విచారణ కోసం మమతా బెనర్జీ ఇప్పటికే ఢిల్లీ చేరుకున్నారు. ఆమె జెడ్ ప్లస్ (జెడ్ం) కేటగిరీ భద్రతలో ఉన్నందున, సుప్రీంకోర్టు ప్రాంగణంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

తానే న్యాయవాదిగా మారి వాదించడానికి ఆమె సుప్రీంకోర్టు నుంచి ప్రత్యేక అనుమతి కోరారు. న్యాయవాదిగా కాకుండా, ఒక బాధ్యతాయుతమైన పౌరురాలిగా, రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రజల గొంతుకను వినిపించేందుకు కోర్టు ఆమెకు అవకాశం ఇచ్చే ఛాన్స్ ఉంది.

కేంద్ర దర్యాప్తు సంస్థలు, ఎన్నికల సంఘం వంటి రాజ్యాంగ సంస్థల స్వయం ప్రతిపత్తిపై చర్చ జరుగుతున్న తరుణంలో, మమత తీసుకున్న ఈ నిర్ణయం హాట్ టాపిక్‌గా మారింది. సుప్రీంకోర్టు ఈ కేసులో ఎలాంటి తీర్పు ఇస్తుంది? ఓటర్ల జాబితా సవరణపై ఎలాంటి స్టే విధిస్తుంది? అనే అంశాలపై దేశమంతా ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఈ కేసు ఫలితం రాబోయే బెంగాల్ ఎన్నికల భవిష్యత్తును నిర్ణయించడంలో కీలక పాత్ర పోషించనుంది.

# జైశంకర్, రూబియో భేటీ



● భారత్,అమెరికా ట్రేడ్ డీల్‌పై హర్షం ● కీలక ఖనిజాల అన్వేషణపై ఫోకస్ ● క్రిటికల్ మినరల్స్, ఇంధనం, అణు, రక్షణ సహకారంపై చర్చ ● వాషింగ్టన్ డీసీలో కలసిన జైశంకర్, మార్కో రూబియో

న్యూఢిల్లీ : వాణిజ్య ఒప్పందంపై ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అవగాహనకు రావడాన్ని భారత్, అమెరికా విదేశాంగమంత్రులు జైశంకర్, మార్కో రూబియో స్వాగతించారు. అమెరికా నిర్వహిస్తున్న తొలి కీలక ఖనిజాల మంత్రుల సమావేశానికి ముందు వాషింగ్టన్‌డీసీలో రూబియోతో జైశంకర్ భేటీ అయ్యారు. అరుదైన ఖనిజాల అన్వేషణ, మైనింగ్‌పై సహకారాన్ని బలోపేతం చేసుకోవడంపై ఇరువురు నేతలు చర్చలు జరిపారు. క్వాడ్ ద్వారా ద్వైపాక్షిక, బహుపాక్షిక సహకారాన్ని విస్తరించేందుకు కట్టుబడి ఉన్నట్లు ప్రకటించారు. మార్కో రూబియోతో భేటీ అయ్యి చర్చలు జరిపినట్లు జైశంకర్ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. ప్రాంతీయ, ప్రపంచ అంశాలతో పాటు వాణిజ్యం, ఇంధనం, అణు, రక్షణ, సాంకేతికత వంటి అంశాలపైనా చర్చలు జరిపినట్లు తెలిపారు. ఇరు దేశాల ఉమ్మడి ప్రయోజనాలను మరింత ముందుకు తీసుకెళ్లడానికి మరిన్ని సమావేశాలను నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

**'కీలక ఖనిజాల అన్వేషణపై సహకారం'** : కొత్త ఆర్థిక అవకాశాలను అందిపుచ్చుకోవడానికి, ఉమ్మడి ఇంధన భద్రత లక్ష్యాలను సాధించడానికి కట్టుబడి ఉండాలని జైశంకర్, రూబియోలు నిర్ణయించారని అమెరికా విదేశాంగశాఖ ప్రకటన విడుదల చేసింది. క్వాడ్ ద్వారా ద్వైపాక్షిక, బహుపాక్షిక సహకారాన్ని విస్తరించేందుకు నిబద్ధతతో ఉన్నారని పేర్కొంది. ప్రపంచ దేశాల సహకారంతో క్రిటికల్ మినరల్స్ సరఫరా గొలుసును వైవిధ్యపర్చేందుకు, మరింత బలోపేతం చేసేందుకు ఈ సమావేశాలను నిర్వహిస్తున్నట్లు వివరించింది.

**సుసంపన్నమైన ఇండో- పసిఫిక్కు పిలుపు** : భారత్ దిగుమతులపై సుంకాలను 25శాతం నుంచి 18శాతంకు తగ్గించిన తాజా వాణిజ్య ఒప్పందాన్ని జైశంకర్, మార్కో రూబియో స్వాగతించారు. ఇది ద్వైపాక్షిక ఆర్థిక సంబంధాలను మరింత బలపరుస్తుందని అభిప్రాయపడ్డారు. ఉమ్మడి ప్రయోజనాలను ప్రోత్సహించడానికి కీలకమైన సుసంపన్నమైన ఇండో- పసిఫిక్ ప్రాంతం కోసం ఇరువురు నేతలు పిలుపునిచ్చారు. క్వాడ్ ద్వారా సహకారాన్ని మరింత విస్తరించేందుకు తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు. క్వాడ్‌లో భారత్, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా భాగస్వాములుగా ఉన్నాయి.

**అమెరికా ట్రెజరీ కార్యదర్శితో జైశంకర్ భేటీ** : అమెరికా పర్యటనలో భాగంగా ఆ దేశ ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్‌తో జైశంకర్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో సరఫరా గొలుసులు, భద్రతతో పాటు పరస్పర ఆర్థిక, జాతీయ భద్రత అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ విషయాన్ని ఇరువురు నేతలు ఎక్స్ వేదికగా తెలిపారు. భారత మంత్రి జైశంకర్తో భేటీ సంతోషకరమని స్కాట్ బెసెంట్ తెలిపారు. తమ చర్చల్లో సరఫరా గొలుసుల భద్రతతో పాటు పరస్పర జాతీయ, ఆర్థిక భద్రత అంశాలను ప్రస్తావించినట్లు పేర్కొన్నారు. మరోవైపు భారత్-అమెరికా ఆర్థిక భాగస్వామ్యం, వ్యూహాత్మక సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే అంశాలపై ఉపయోగకరమైన చర్చలు జరిగాయని జైశంకర్ వెల్లడించారు

అఝిస్త్రవ. జూఅస్త్ర

**జైశంకర్ అమెరికా పర్యటన** : జైశంకర్ ప్రస్తుతం మూడు రోజుల అమెరికా పర్యటనలో ఉన్నారు. ఫిబ్రవరి 4న వాషింగ్టన్లో జరిగే మొదటి క్రిటికల్ మినరల్స్ మినిస్టీరియల్ సమావేశంలో పాల్గొంటారు. ఈ సమావేశానికి 50కి పైగా దేశాల ప్రతినిధులు హాజరవుతారు. ప్రపంచ క్రిటికల్ మినరల్స్ సరఫరా గొలుసులను భద్రపరచడం, వైవిధ్యపరచడం లక్ష్యంగా చర్చలు జరగనున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోమవారం ట్రూత్ సోషల్‌లో భారత్--అమెరికా ట్రేడ్ డీల్‌ను ప్రకటించారు. ప్రధాని మోదీతో ఫోన్‌లో చర్చలు జరిపిన ట్రంప్, వాణిజ్య భారత్‌తో వాణిజ్య ఒప్పందానికి అంగీకారం తెలిపినట్లు సోషల్ మీడియాలో ప్రకటించారు. భారత్‌పై విధించిన ప్రతీకార సుంకాలను 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గిస్తున్నట్లు పేర్కొన్నారు. భారత్ భారీ స్థాయిలో తెలిపారు. గతంలో ఆగస్టు 2025లో అమెరికా భారత్‌పై 50శాతం సుంకాలు విధించింది.




# షాదీ డాట్ కామ్‌పై సుప్రీంకోర్టు ఫైర్

● ఎమ్మెల్యే ప్రొఫైల్‌తో యువతులకు ఎర
● సైబర్ నేరాలకు మార్గం సులువుగా మారిందని ఘాటు వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : షాదీ డాట్ కామ్కు సంబంధించిన అనేక మోసాలు తరచూ వెలుగు చూస్తుంటాయి. తాజాగా ఓ ఎమ్మెల్యే పేరుతో జరిగిన భారీ మోసం వెలుగులోకి వచ్చింది. ఈ కేసును సుప్రీంకోర్టు విచారించింది. ఈ సందర్భంగా కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. "షాదీ డాట్ కామ్"తో సైబర్ నేరాలకు మార్గం సులువుగా మారిందని కోర్టు పేర్కొంది.

రాజమహేంద్రవరం ప్రాంతానికి చెందిన చెరుకూరి హర్ష అలియాస్ జోగడ వంశీకృష్ణ అనే వ్యక్తి షాదీ డాట్ కామ్ వెబ్సైట్లో యానాం ఎమ్మెల్యే ఫొటోతో ప్రొఫైల్ సృష్టించి, పెళ్లి కాని యువతులను మోసం చేశాడు. ఆ ప్రొఫైల్ జూబ్లీహిల్స్ ప్రాంతానికి చెందిన ఒక వైద్యురాలు చూసి కాంటాక్ట్ చేసింది. ఆమెను పెళ్లి చేసుకుంటానని నమ్మించి, ఐటీ శాఖ తన బ్యాంకు ఖాతాలను జప్తు చేసిందని చెప్పి రూ.11 లక్షలు దోచేశాడు. డబ్బులు తిరిగి ఇవ్వాలని అడగగా, ఫోటోలు మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పెడతానని బెదిరించడంతో బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది. ఇదే తరహాలో ముంబై, బెంగళూరు ప్రాంతాల్లో తమను మోసం చేసినట్లు నిందితుడి మీద పలువురు యువతులు ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంలో నిందితుడితో పాటు, షాదీ డాట్ కామ్ డైరెక్టర్ అనుపమ్ మిట్టల్, టీమ్ లీడర్ విఘ్నేష్, మేనేజర్ సతీష్ల మీద పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. తమ మీద నమోదు చేసిన ఎఫ్ఐఆర్ కొట్టివేయాలని నిందితులు దాఖలు చేసిన పిటిషన్ను తెలంగాణ హైకోర్టు తిరస్కరించింది. దీంతో వీళ్లు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ విచారిస్తూ షాదీ డాట్ కామ్ సైబర్ నేరగాళ్లకు మార్గాన్ని సులువుగా చేసిందని, అందుకే మీ మీద కేసు నమోదు చేశారని సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఫైర్ అయ్యారు. ఈ కేసు గురించి తెలంగాణ హైకోర్టు పునఃసమీక్షించుకుని, స్వతంత్రంగా నిర్ణయం తీసుకోవాలని ఆదేశిస్తూ విచారణను ముగించారు.

# నియంత గడాఫీ కుమారుడి దారుణ హత్య

● స్వగృహంలోకి చొరబడిన హత్య చేసిన దుండగులు
● సయిఫ్ అల్ ఇస్లాం హత్యకు కారణాలపై పోలీసుల దర్యాప్తు



జింటాన్ : లిబియా నియంత ముమ్మార్ గడాఫీ కుమారుడు 56 ఏళ్ల సయిఫ్ అల్ ఇస్లాం గడాఫీ హత్యకు గురయ్యాడు. జింటాన్ నగరంలోని ఆయన ఇంట్లోకి చొరబడి గడాఫీని సాయుధ దుండగులు హత్య చేసినట్లు లిబియన్ భద్రత అధికారులు తెలిపారు. అయితే హత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదని వెల్లడించారు. సయిఫ్ మరణాన్ని ఆయన రాజకీయ సలహదారు అబ్దుల్లా ఉస్మాన్ అబ్దు రహీం అధికారికంగా ధ్రువీకరించారు. ఈ మేరకు ఫేస్బుక్లో పోస్ట్ చేశారు. ఈ ఘటన ప్రణాళిక ప్రకారమే జరిగినట్లు సయిఫ్ సలహాదారుడు పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో నలుగురు వ్యక్తులు ముసుగు వేసుకుని జింటాన్ నగరంలోని సయిఫ్ ఇంట్లోకి చొరబడినట్లు తెలిపారు. వెంటనే ఇంట్లోని సీసీటీవీ కెమెరాలను ధ్వంసం చేసి, ఆ తర్వాత తుపాకులతో ఆయనను కాల్చి చంపినట్లు తెలిపారు. అయితే హత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదని వెల్లడించారు. అయితే ఈ ఘటనకు కొన్ని రోజుల ముందు తన భద్రత గురించి సయిఫ్ తన స్నేహితుడి వద్ద ఆందోళన వ్యక్తం చేసినట్లుగా సమాచారం. ఈ నేపథ్యంలోనే గడాఫీ తెగకు చెందిన పెద్దలు ఆయనకు అదనపు భద్రతను పంపిస్తామని ప్రతిపాదించినప్పటికీ, సయిఫ్ దానిని తిరస్కరించినట్లు తెలుస్తోంది.

ముమ్మార్ గడాఫీ రెండో కుమారుడైన అల్ ఇస్లాం గడాఫీ 1972లో జన్మించారు. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్లో పీహెచ్డీ చేశారు. దీంతో అప్పటి నుంచి రాజకీయ అస్థిరత కొనసాగుతోంది. అయితే సుదీర్ఘకాలంగా వాయిదా పడుతూ వస్తున్న ఎన్నికల నిర్వహణను సజావుగా చేపట్టేలా కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని దేశంలోని ముగ్గురు కీలక నేతలు 2024 మార్చిలో అంగీకరించారు. కానీ, ప్రధాని మాత్రం ఎన్నికలు జరిగే వరకు పదవి నుంచి తప్పుకునేది లేదని తేల్చి చెప్పారు. 2024లో లిబియా ప్రధానమంత్రి అబ్దుల్ హమీద్ అల్-దబేబా నివాసంపై రాకెట్ గ్రనేడ్ దాడి జరిగింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి హాని జరగలేదు కానీ భవనం మాత్రం స్వల్పంగా ధ్వంసమైంది. తండ్రి హయాంలో ఈయన అనేక సంస్కరణలు చేపట్టారని చెబుతుంటారు. ఈ ఘటన ప్రణాళిక ప్రకారమే జరిగినట్లు సయిఫ్ సలహాదారుడు పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో నలుగురు వ్యక్తులు ముసుగు వేసుకుని జింటాన్ నగరంలోని సయిఫ్ ఇంట్లోకి చొరబడినట్లు తెలిపారు. వెంటనే ఇంట్లోని సీసీటీవీ కెమెరాలను ధ్వంసం చేసి, ఆ తర్వాత తుపాకులతో ఆయనను కాల్చి చంపినట్లు తెలిపారు. లిబియాను 40 ఏళ్లకు పైగా నియంత మాదిరిగా పాలించిన గడాఫీని 2011లో ప్రజా తిరుగుబాటుతో పదవి కోల్పోయాడు. అదే ఏడాది అంతర్యుద్ధంలో హత్యకు గురయ్యాడు. అల్-ఇస్లాం నైజర్కు పారిపోతుండగా జింటాన్ ఫైటర్లు పట్టుకుని జైల్లో వేశారు.

ఎన్నికల్లో పోటీ : తిరుగుబాటులో పాల్గొన్న నిరసనకారుల హత్యల్లో హస్తం ఉందన్న కేసులో 2015లో ఆయనకు కోర్టు మరణశిక్ష కూడా విధించింది. తర్వాతి కాలంలో ఆయనకు క్షమాభిక్ష లభించింది. ఇక 2021లో లిబియా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు సెయిఫ్ ప్రకటించారు. ఆయనకు గడాఫీ మద్దతుదారులు అందరూ మద్దతు ఇచ్చారు. అయితే పలు కారణాల వల్ల ఆ ఎన్నికలు నివధికంగా వాయిదా పడ్డాయి. అప్పటి నుంచి సయిఫ్ జింటాన్లోని తన నివాసంలో ఉంటున్నారు.

2011 నుంచి లిబియాలో శాంతిభద్రతల సమస్యలు కొనసాగుతున్నాయి. పాలనపై పట్టుకోసం 2014లో తూర్పు, పశ్చిమ కింద వైరి వర్గాలు ఏర్పడి ఎవరికి వారు సొంతంగా పాలనను కొనసాగిస్తున్నాయి. 2021లో అబ్దుల్ హమీద్ అల్-దబేబా నేతృత్వంలోని నేషనల్ యూనిటీ ప్రభుత్వాన్ని ఐక్యరాజ్య సమితి ఏర్పాటు చేసింది. కానీ, ఆ ఏడాది చివరికల్లా తూర్పు ప్రాంతంలోని పార్లమెంట్ దీన్ని అధికారికంగా గుర్తించడానికి నిరాకరించింది. జాతీయ స్థాయి ఎన్నికల నిర్వహణకు చేసిన ప్రయత్నం ఫలించకపోవడమే దీనికి కారణం. దీంతో అప్పటి నుంచి రాజకీయ అస్థిరత కొనసాగుతోంది. అయితే సుదీర్ఘకాలంగా వాయిదా పడుతూ వస్తున్న ఎన్నికల నిర్వహణను సజావుగా చేపట్టేలా కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని దేశంలోని ముగ్గురు కీలక నేతలు 2024 మార్చిలో అంగీకరించారు. కానీ, ప్రధాని మాత్రం ఎన్నికలు జరిగే వరకు పదవి నుంచి తప్పుకునేది లేదని తేల్చి చెప్పారు. 2024లో లిబియా ప్రధానమంత్రి అబ్దుల్ హమీద్ అల్-దబేబా నివాసంపై రాకెట్ గ్రనేడ్ దాడి జరిగింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి హాని జరగలేదు కానీ భవనం మాత్రం స్వల్పంగా ధ్వంసమైంది. ఆ సమయంలో ప్రధాని ఇంటికి సమీపంలో పెద్ద పేలుడు శబ్దాలు వినిపించినట్లు పరిసర ప్రాంతాల్లో ఉన్న పౌరులు చెప్పారు.




# ముడి పొగాకు ఉత్పత్తులపై సున్నా సుంకం

**● కేంద్ర ఆర్థిక శాఖ జారీ చేసిన గెజిట్‌కు మద్దతు తెలిపిన ఏపీ ● రాష్ట్రంలోని పొగాకు రైతులు, చిరువ్యాపారులకు ప్రయోజనమన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఎలాంటి బ్రాండ్ లేని ముడి పొగాకు ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకాన్ని సున్నాకు తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు స్వాగతించారు. ఇది రాష్ట్రంలో జరిగే అన్ బ్రాండెడ్ పొగాకు వాణిజ్యానికి ప్రయోజనం చేకూరుస్తుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈమేరకు కేంద్ర ఆర్థిక శాఖ జారీ చేసిన గెజిట్ ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంది. శుద్ధి చేయని పొగాకుకు(హెచ్ఎస్ కోడ్ 2401) వర్తించే సుంకం విధానాన్ని స్పష్టం చేస్తూ ఆర్థిక శాఖ ఈ గెజిట్ ను జారీ చేసింది. ఇక నుంచి అన్ బ్రాండెడ్ పొగాకు రీటైల్ విక్రయాలకు ఎక్సైజ్ సుంకం సున్నా గా పేర్కొంటూ ఈ గెజిట్ ను కేంద్రం విడుదల చేసింది. పొగాకు విక్రయాలపై పన్నుల విషయంలో ఏకరూపత, స్పష్టత, పారదర్శకంగా ఉండేలా ఈ గెజిట్ ను కేంద్ర ఆర్థిక శాఖ జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం కీలకమైన ముందడుగని ముఖ్యమంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. గతంలో ఎలాంటి బ్రాండ్ లేని బల్క్ పొగాకు క్రయ విక్రయాలు, వాణిజ్యానికి స్పష్టమైన తేడా లేకపోవటంతో చట్టంలోని వేర్వేరు నిబంధనల కారణంగా ఇబ్బందులు తలెత్తేవి. ఈ తరహా అస్పష్ట విధానాల కారణంగా రైతులు, వ్యాపారులు నష్ట పోతున్న నేపథ్యంలో అన్ బ్రాండెడ్ ఉత్పత్తుల సుంకాన్ని సున్నా శాతానికి తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ గెజిట్ ద్వారా ఎక్సైజ్ డ్యూటీ విధింపులో వేర్వేరు వర్గీకరణల వల్ల జరిగే ఇబ్బందులు తగ్గనున్నాయి. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పొగాకు రైతులందరికీ మేలు చేసే నిర్ణయమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రైతులకు మంచి ధర దక్కటంతో పాటు వ్యాపారులకు, ఎగుమతులకు కూడా ప్రయోజనం చేకూర్చనుందని వివరించారు. స్పష్టమైన మార్గదర్శకాలు, నిబంధనల కారణంగా ఎక్సైజ్ డ్యూటీ ఎగవేత గణనీయంగా తగ్గుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. తప్పుడు మార్గాల్లో పన్ను ప్రయోజనాలు పొందకుండా అడ్డుకునేలా ఉన్న ఈ విధానాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమర్థిస్తుందని అన్నారు. ఈ నోటిఫికేషన్‌ను దేశవ్యాప్తంగా ఒకేలా కఠినంగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని, కేంద్ర పరోక్ష పన్నులు, కస్టమ్స్ బోర్డుకు ఏపీ ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.

**ఈ ఏడాది ఫిబ్రవరి 1 నుంచే ఈ మార్పులు అమలు**

పొగాకు హెచ్ఎస్ 2401 కోడ్ కిందకు వచ్చే బ్రాండ్ లేని, రీటైల్ విక్రయాలకు కోసం ప్యాక్ చేయని పొగాకు ఉత్పత్తులకు సున్నా శాతం ఎక్సైజ్ సుంకం వర్తించనుంది. రైతులు సంచులలో విక్రయించే పొగాకు ఈ పరిధిలోకి రానుంది. ఇక దుకాణాల కోసం చిన్న చిన్న ప్యాకెట్లలో ప్యాక్ చేసిన పొగాకు ఉత్పత్తులకు, కంపెనీ బ్రాండ్ పేరు ముద్రించిన పొగాకు సంచులు, ప్యాకెట్లకు కూడా 18 శాతం ఎక్సైజ్ సుంకం వర్తిస్తుందని కేంద్ర ఆర్థిక శాఖ తన గెజిట్ లో పేర్కొంది. ఎక్సైజ్ సుంకంలో తాజా మార్పులతో ముడి పొగాకు సరఫరా వ్యవస్థకు ఉపశమనం లభిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. వాణిజ్య ప్రయోజనాల కోసం విక్రయించే ఉత్పత్తుల నుంచి ప్రభుత్వ ఆదాయానికి కూడా ఇబ్బంది ఉండదని వెల్లడించింది. ముడి పొగాకు రీటైల్ విక్రయాలు పన్ను పరిధిలోకి వస్తుందా లేదా ప్యాకింగ్ వల్ల పన్ను రేటు మారుతుందా అన్న అంశాలపై నిబంధనలు అస్పష్టంగా ఉండేవని.. ప్రస్తుత గెజిట్ నోటిఫికేషన్ తో సందేహాలు తొలగిపోయాయని ఆర్థిక శాఖ వెల్లడించింది. బ్రాండ్ లేని ప్యాకింగ్ లేని పొగాకు రీటైల్ విక్రయాలపై 2026 ఫిబ్రవరి 1 తేదీ నుంచి సున్నా ఎక్సైజ్ సుంకం వర్తిస్తుందని నోటిఫికేషన్ లో పేర్కొన్నారు. మిగిలిన పొగాకు ఉత్పత్తులన్నిటి పైనా 18 శాతం మేర ఎక్సైజ్ సుంకం వర్తిస్తుందని తద్వారా ఆడిటింగ్, బిల్లింగ్ సమయంలో తలెత్తే వివాదాలు తగ్గనున్నాయని ప్రభుత్వం తెలియచేసింది. ఈ నిర్ణయం ద్వారా రైతులు, చిరువ్యాపారులకు ప్రయోజనం కలుగనుంది. రైతులు సాగు చేసిన పొగాకును యథాతథంగా ఎలాంటి బ్రాండ్ లేకుండా సంచుల్లో బల్క్ గా విక్రయిస్తున్నందున దీనికి ఎలాంటి సుంకమూ ఇక వర్తించదని నోటిఫికేషన్ పేర్కొంది. తద్వారా వారికి నేరుగా ప్రయోజనం కలుగుతుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. గతంలో అస్పష్టమైన నిబంధనల వల్ల అధికారులు రైతులను కూడా ప్రశ్నించే పరిస్థితి ఉండేది. ప్రస్తుత నిర్ణయంతో రైతులకు ఇబ్బందులు తప్పాయి. బల్క్ పొగాకుపై ఎలాంటి పన్నూ లేకపోవటంతో రైతులకు మెరుగైన ధర కూడా లభించే అవకాశం ఉందని రాష్ట్రప్రభుత్వం తెలియచేసింది. దీంతో పాటు బ్రాండెడ్ ఉత్పత్తుల రీటైల్ విక్రయాల్లో ముడి పొగాకు పేరుతో జరిగే దుర్వినియోగానికి కొత్తగా జారీ చేసిన మార్గదర్శకాలు అడ్డుకట్ట వేయనున్నాయి.

## ముడి పొగాకు ఉత్పత్తులపై సున్నా ఎక్సైజ్ సుంకం హర్షణీయం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : బ్రాండ్ లేని ముడి పొగాకు ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకాన్ని సున్నా శాతానికి తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన గెజిట్ నిర్ణయాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వాగతిస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ నిర్ణయం రాష్ట్రంలోని పొగాకు రైతులు, చిరువ్యాపారులకు ప్రత్యక్షంగా లాభం చేకూరుస్తుందని పేర్కొన్నారు., రీటైల్ విక్రయాల కోసం ప్యాక్ చేయని అన్ బ్రాండెడ్ ముడి పొగాకుపై ఇకపై ఎలాంటి ఎక్సైజ్ డ్యూటీ వర్తించదని తెలిపారు. గతంలో అస్పష్టమైన నిబంధనల వల్ల రైతులు, వ్యాపారులు ఎదుర్కొన్న ఇబ్బందులు ఈ గెజిట్‌తో తొలగిపోతాయని చెప్పారు. అయితే బ్రాండెడ్‌గా ప్యాక్ చేసిన పొగాకు ఉత్పత్తులపై 18 శాతం ఎక్సైజ్ సుంకం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ నిర్ణయంతో పన్నుల విషయంలో స్పష్టత, పారదర్శకత పెరుగుతాయని, రైతులకు మెరుగైన ధర లభించే అవకాశం ఉందని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ఈ మార్పులతో ముడి పొగాకు సరఫరా వ్యవస్థకు ఉపశమనం లభిస్తుందని, ప్రభుత్వ ఆదాయానికి ఎలాంటి భంగం కలగదని మంత్రి స్పష్టం చేశారు. గతంలో ప్యాకింగ్, రీటైల్ విక్రయాలపై పన్ను వర్తింపుపై ఉన్న సందేహాలు ప్రస్తుత గెజిట్‌తో పూర్తిగా తొలగిపోయాయని మంత్రి తెలిపారు. బల్క్ ముడి పొగాకుపై ఎలాంటి పన్ను లేకపోవడం వల్ల రైతులకు నేరుగా లాభం చేకూరుతుందని, మెరుగైన ధర లభించే అవకాశం ఉందన్నారు. అలాగే బ్రాండెడ్ ఉత్పత్తుల పేరుతో జరిగే దుర్వినియోగానికి ఈ కొత్త మార్గదర్శకాలు అడ్డుకట్ట వేస్తాయని మంత్రి పేర్కొన్నారు.

# 14న ఏపీ బడ్జెట్

**● సంక్షేమం-అభివృద్ధి సమతుల్యమే లక్ష్యం ! ● 2026 బడ్జెట్‌పై ఆర్థిక శాఖ కసరత్తులు ● ఐదు కీలక సంక్షేమ పథకాలపై ప్రత్యేక దృష్టి ● అభివృద్ధి పనులకు వేగం చేకూర్చేలా నిర్ణయాలు**

ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఫిబ్రవరి 14న అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న రాష్ట్ర బడ్జెట్ 2026 కోసం విస్తృత స్థాయిలో కసరత్తు ప్రారంభించింది. సంక్షేమ కార్యక్రమాలకు భరోసా ఇస్తూనే, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులకు వేగం చేకూర్చేలా సమతుల్య బడ్జెట్ రూపొందించడమే ప్రభుత్వ లక్ష్యంగా ఉంది. బడ్జెట్ ప్రాధాన్యాలు, నిధుల కేటాయింపులపై తుది నిర్ణయానికి రావడానికి సంబంధిత శాఖలతో విస్తృత సంప్రదింపులు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వివిధ శాఖల మంత్రులతో వరుస సమావేశాలు నిర్వహిస్తూ, వారి అవసరాలు, ఆర్థిక అంచనాలను సమీక్షిస్తున్నారు. అందిన సూచనల ఆధారంగా బడ్జెట్ రూపకల్పన జరుగుతోంది.

ఐదు సంక్షేమ పథకాలకు ప్రాధాన్యం

వచ్చే బడ్జెట్‌లో ఐదు ప్రధాన సంక్షేమ పథకాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. తల్లికి వందనం, దీపం2.0, అన్నదాత సుఖీభవ, స్త్రీ శక్తి,

ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకాలకు ప్రాధాన్యం ఇచ్చే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. గత ఏడాది ఈ పథకాలు ఎలాంటి అంతరాయం లేకుండా లబ్ధిదారులకు చేరిన నేపథ్యంలో, అదే వేగాన్ని కొనసాగించేందుకు సరిపడ నిధుల కేటాయింపు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. చెల్లింపుల్లో ఆలస్యం లేకుండా అమలు జరిగేలా చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ఇతర కొనసాగుతున్న సంక్షేమ పథకాలకు కూడా బడ్జెట్‌లో స్థానం కల్పించనున్నారు.

మౌలిక వసతుల ప్రాజెక్టులకు నిధుల బలం

సంక్షేమంతో పాటు మౌలిక వసతుల అభివృద్ధి ప్రాజెక్టులకు కూడా ఈ బడ్జెట్‌లో ప్రాధాన్యం ఉండనుంది. ప్రత్యేకంగా పోలవరం సాగునీటి ప్రాజెక్టు, రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధి పనులు, ఈ రెండు ప్రాజెక్టులను రాష్ట్ర దీర్ఘకాలిక ఆర్థిక వృద్ధికి కీలకంగా ప్రభుత్వం భావిస్తోంది. అలాగే రాయలసీమ, ఉత్తరాంధ్ర వంటి వెనుకబడిన ప్రాంతాల్లోని సాగునీటి, నీటి వనరుల ప్రాజెక్టుల పూర్తి కోసం తగిన నిధులు కేటాయించే అవకాశం ఉంది.

పరిశ్రమలు- కోర్ సెక్టర్లకు ఊతం

వచ్చే బడ్జెట్‌లో పరిశ్రమల రంగానికి కూడా ప్రాధాన్యం కల్పించనున్నారు. పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి అవకాశాల సృష్టి లక్ష్యంగా పారిశ్రామిక మౌలిక వసతుల బలోపేతంపై దృష్టి సారించనున్నారు. అలాగే, ,రహదారులు ,లాజిస్టిక్స్, ఉద్యానవన సాగు, జల్ జీవన్ మిషన్ వంటి కోర్ రంగాలకు కూడా తగిన కేటాయింపులు ఉండనున్నట్లు సమాచారం.

**సీఎం ఆదేశాలతో రూపుదిద్దుకుంటున్న బడ్జెట్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇప్పటికే కీలక రంగాలను నిర్లక్ష్యం చేయకుండా బడ్జెట్ రూపొందించాలని ఆర్థిక మంత్రికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఈ మార్గదర్శకాలతో సంక్షేమ భరోసా, అభివృద్ధి వేగం రెండింటినీ సమన్వయం చేసే బడ్జెట్ రానుందని అంచనాలు వ్యక్తమవుతున్నాయి. మొత్తంగా, 2026 ఏపీ బడ్జెట్ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తూ, సంక్షేమం-అభివృద్ధి మధ్య స్పష్టమైన సమతుల్యతను ప్రతిబింబిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

# 'స్వయం' పేరుతో డ్వాక్రా ఉత్పత్తులకు బ్రాండింగ్

**● జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లను ఆకట్టుకునేలా బ్రాండింగ్ ● సెర్ప్, మెప్మాపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు**



అమరావతి, ఫిబ్రవరి 04: డ్వాక్రా ఉత్పత్తులకు బ్రాండింగ్ కోసం "స్వయం" అనే పేరును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఖరారు చేశారు. డ్వాక్రా మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు బ్రాండింగ్ కల్పించే అంశంపై బుధవారం సీఎం చంద్రబాబు సచివాలయంలో సమీక్షించారు. బ్రాండింగ్ కల్పించే ప్రక్రియలో భాగంగా అధికారులు ప్రతిపాదించిన వివిధ పేర్లు.. లోగోలను సీఎం పరిశీలించారు. అధికారులు ప్రతిపాదించిన రెండు లోగోలను పరిశీలించిన సీఎం... లోగో ఖరారుపై డ్వాక్రా సంఘాల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని ఆదేశించారు. మెజార్టీ అభిప్రాయం మేరకు లోగో ఖరారుపై నిర్ణయం తీసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."డ్వాక్రా మహిళలు అద్భుతమైన ఉత్పత్తులను తయారు చేస్తున్నారు. వారికి మంచి మార్కెటింగ్ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. స్థానికంగా ఉండే మార్కెట్లే కాకుండా.. జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లను కూడా ఆకర్షించేలా.. మహిళా ఉత్పత్తులకు డిమాండ్ పెరగాలంటే అదే స్థాయిలో బ్రాండింగ్ ఆకర్షణీయంగా ఉండాలి. బ్రాండ్ పేరు, లోగో ఆకట్టుకునేలా ఉండాలి. బ్రాండ్ పేరు, లోగోతోనే కాన్సెప్ట్ అందరికీ అర్థమయ్యేలా ఉండాలి. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు ఉత్పత్తులను తెస్తున్నారు కాబట్టి... స్వయం అనే పేరు బాగుంటుంది. అదే తరహాలో లోగో డిజైన్ కూడా ఉండాలి."అని ముఖ్యమంత్రి సూచించారు. ఈ సమీక్షలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, సెర్ప్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రతి రోజూ ప్రజా వేదిక




ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : రాష్ట్ర ముఖ్య మంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్ర బాబు నాయుడు ఆదేశల్య మేరకు మంగళ గిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ప్రతి రోజు ప్రజా వేదిక కార్యక్రమం జరగనుంది. ఈ సందర్భంగా ప్రజల వద్ద నుండి ప్రతి రోజు అర్జీలు స్వీకరిస్తారు. ప్రతి శుక్రవారం ప్రతి నియోజకవర్గంలో సంబంధిత శాసనసభ్యుల ఆధ్వర్యంలో గ్రీవెన్స్ నిర్వహిస్తున్నందున ఎన్టీఆర్ భవన్‌లో ప్రతి శుక్రవారం మినహా, మిగతా రోజుల్లో అర్జీలు స్వీకరించడం జరుగుతుంది. అయితే, ఈ నెల 8 వ తేదీన కలెక్టర్లతో కాన్ఫరెన్స్, 15, 22వ తేదీల్లో ఏపీ అసెంబ్లీ సమావేశాలు, 28వ తేదీన పేదల సేవలో - పింఛన్ల పంపిణీ కార్యక్రమం వలన ఆ రోజుల్లో సెలవు ఉంటుంది. ఈ నెల 5న మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి, పల్నాడు అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ చైర్మన్ చిరు మాముల మధుబాబు...7న మంత్రి కొలుసు పార్థసారథి, మాజీ ఎమ్మెల్సీ, పార్టీ కేంద్ర కార్యాలయ సెక్రటరీ పరుచూరి అశోక్ బాబు...9న ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, ఏపీ బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్ నీలయపాలెం విజయ్ కుమార్...10న పొలిట్ బ్యూరో మెంబర్ రెడ్డి సుబ్రమణ్యం, ఏపీ బొందిలి వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ డి. విక్రమ్ సింగ్, 11న పార్టీ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కావలి ప్రతిభా భారతి, ఏపీ కల్చర్ కమిషన్ చైర్మన్ పొడపటి తేజస్వి, న 12 గుంటూరు మేయర్ కోవెల ముడి నాని, ఏపీ నూర్ బాషా, నూర్బాషా దూదేకుల చైర్మన్ నాగుల్ మీరా కాసునూరి, 14న ఏపీ అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ సుజయా కృష్ణా రంగారావు, ఏపీ మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీ దేవి, 16న ఏపీ పరిశ్రమల మౌలిక సదుపాయాల కల్పన చైర్మన్ మంతెన రామరాజు, బెస్త సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ శ్రీధర్ బొమ్మన, 17న విజయనగరం డీసీసీబీ చైర్మన్ కమిడి నాగార్జున, ఏపీ జంగం సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ వి. చంద్రశేఖర్, 18న ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఏపీ కృష్ణా బాలజీ, పూసల కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గంటా తిరుమల, 19న టీటీడీ మెంబర్, పార్లమెంట్ అధ్యక్షులు పనబాక లక్ష్మీ, ఏపీ కూరాకల, పొందర కార్పొరేషన్ చైర్మన్ దామోదర నర్సింహులు, 21న ఏపీ సీవోబీ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, మాజీ ఎమ్మెల్సీ, పార్టీ కేంద్ర కార్యాలయ సెక్రటరీ పరుచూరి అశోక్ బాబు, 23న పార్టీ సెంట్రల్ జనరల్ సెక్రటరీ కంభంపాటి రామ్మోహన్ రావు, డీసీసీబీ చైర్మన్ శివల సూర్యనారాయణ, 24న రాజమండ్రి అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి, ఏపీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముస్తాక్ అహ్మద్, 25న ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, కర్నూల్ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ చైర్మన్ సోమి శెట్టి వెంకటేశ్వర్లు, 26న ఏపీ యాదవ కార్పొరేషన్ చైర్మన్ జి. నర్సింహ యాదవ్, డీసీఎంఎస్ చైర్మన్ చౌదరి అవినాశ్ లు ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారు.

# సాగుకు నీరు.. రాష్ట్రానికి భరోసా

**● జల సమతుల్యమే లక్ష్యంగా ఏపీ నీటి విధానం ● ఏపీ నీటి విధానం 2026-27కు నేడు శ్రీకారం ● కరువు నివారణే లక్ష్యంగా ఏపీ కొత్త నీటి విధానం ● నేడు సీఎం చేతుల మీదుగా ఆవిష్కరణ**

ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : ఆంధ్రప్రదేశ్‌ను ఎండలకు తట్టుకునే రాష్ట్రంగా మారుస్తూ, గృహ, సాగు, పరిశ్రమలు, ఆక్వాకల్చర్ తదితర రంగాలకు సమానంగా నీటి పంపిణీని నిర్ధారించే దిశగా ఏపీ ప్రభుత్వం 2026--27 నీటి విధానాన్ని ఫిబ్రవరి 5న ఆవిష్కరించేందుకు సిద్ధమైంది. ఈ సమగ్ర నీటి విధానం ద్వారా సాగునీటి మౌలిక వసతుల బలోపేతం, స్థిరమైన జల నిర్వహణ, రైతుల జీవన భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోంది. సాగునీటి ప్రాజెక్టుల సకాలంలో పూర్తి, నీటి బడ్జెట్ నిర్వహణ, రంగాల వారీగా న్యాయమైన పంపిణీ ఈ విధానానికి కేంద్ర బిందువులుగా ఉంటాయి. రిజర్వాయర్ నీటి నిల్వల సమర్థ నిర్వహణ, చిన్న నీటిపారుదల వ్యవస్థల బలోపేతం, భూగర్భ జలాల పునరుత్పత్తి చర్యల సమన్వయంతో వర్షాలపై ఆధారపడటం తగ్గించి, కరువు ప్రభావాలను తగ్గించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

ఆంధ్రప్రదేశ్‌ను కరువు ప్రభావాలకు తట్టుకునే రాష్ట్రంగా తీర్చిదిద్దుతూ, గృహ, సాగు, పరిశ్రమలు, ఆక్వాకల్చర్ తదితర రంగాలకు న్యాయమైన నీటి కేటాయింపును నిర్ధారించే దిశగా ఏపీ ప్రభుత్వం 2026--27 నీటి విధానాన్ని ఫిబ్రవరి 5న ఆవిష్కరించనుంది. సాగునీటి మౌలిక వసతుల బలోపేతం, సమగ్ర నీటి నిర్వహణ, రైతుల జీవన భద్రత ఈ విధానానికి కేంద్రబిందువులు. కొనసాగుతున్న ప్రాజెక్టుల సకాలంలో పూర్తి, నీటి బడ్జెట్ కట్టుదిట్టంగా అమలు, రంగాల వారీగా సమతుల్య పంపిణీపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది.

**వ్యూహాత్మక నీటి నిల్వలు**

నీటి వనరుల శాఖ సీనియర్ అధికారి మాట్లాడుతూ చిన్న నీటిపారుదల ట్యాంకుల బలోపేతం, నదుల అనుసంధానం, అదనపు నీటిని వ్యూహాత్మకంగా నిల్వ చేయడమే కొత్త విధాన ప్రధాన ఉద్దేశ్యం అన్నారు.కాలువల సామర్థ్యం పెంపు, కొనసాగుతున్న ప్రాజెక్టుల వేగవంతమైన పూర్తి, వర్షపు నీటి సేకరణ ద్వారా భూగర్భ జలాల అభివృద్ధిపై దృష్టి పెట్టాం అని తెలిపారు.

**నీటి నిల్వలు - వినియోగ అంచనాలు**

రాష్ట్రంలోని ప్రధాన, మధ్య తరహా రిజర్వాయర్ల మొత్తం స్థూల నిల్వ సామర్థ్యం 1,106 టీఎంసీ అడుగులు, జీవన నిల్వ సామర్థ్యం 846 టీఎంసీ అడుగులుగా అధికారులు అంచనా వేశారు.

2026 జనవరి 1 నాటికి అందుబాటులో ఉన్న నీటి నిల్వలు 504 టీఎంసీ అడుగులు (ప్రధాన రిజర్వాయర్లు 475, మధ్య తరహా 29)గా నమోదయ్యాయి.

మే 2026 వరకు వినియోగం 412 టీఎంసీ అడుగులుగా అంచనా కాగా, రబీ సాగుకు - 318 టీఎంసలు, తాగునీటికి - 77 టీఎంసీలు, పరిశ్రమలకు- 17 **టీఎంసీలు,**

వినియోగం జరగనుంది. దీంతో వచ్చే ఖరీఫ్ సీజన్‌కు 133 టీఎంసీ అడుగుల క్యారీఓవర్ నిల్వ మిగులుతుందని అంచనా. ఇందులో పులిచింతల ప్రాజెక్టులోనే 41 టీఎంసీ అడుగులు ఉండనున్నాయి.

**వచ్చే ఏడాది నీటి సమీకరణ**

ఐదేళ్ల సగటు ఆధారంగా రిజర్వాయర్లకు వచ్చే నీటి ప్రవాహం 2,308 టీఎంసీ అడుగులుగా అంచనా (ప్రధాన - 1,815, మధ్య తరహా - 493). ఇందులో వినియోగయోగ్యమైన ప్రవాహం 1,565 టీఎంసీ అడుగులు. 2026-27 నీటి సంవత్సరానికి మొత్తం నీటి డిమాండ్ 1,490 టీఎంసీ అడుగులుగా ఉండగా, 75 టీఎంసీ అడుగుల మిగులు నీరు ఉండే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.



**సాగు విస్తీర్ణ లక్ష్యాలు :** ప్రధాన, మధ్య తరహా, చిన్న నీటిపారుదల మరియు ప్రాజెక్టుల ద్వారా మొత్తం 106.54 లక్షల ఎకరాల సాగు లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రధాన, మధ్య తరహా సాగు: **72.73 లక్షల ఎకరాలు :** ఖరీఫ్ 62.15 లక్షల ఎకరాలు, రబీ 26.77 లక్షల ఎకరాలు.. చిన్న నీటిపారుదల ట్యాంకులు 25.60 లక్షల ఎకరాలు, ప్రాజెక్టులు 8.11 లక్షల ఎకరాల సాగును కవర్ చేయనున్నాయి. వీటికి వరుసగా 155 టీఎంసీ, 47 టీఎంసీ అడుగుల నీటి అవసరం ఉంటుందని అంచనా. విధానానికి పేరు ఇంకా ఖరారు కాలేదు. ఈ నీటి విధానానికి సంబంధించిన పేరు ఇంకా ఖరారు కాలేదు.జలం మన బలం, జలం - భద్రత భవిష్యత్తు వంటి పేర్లు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం.

**నేడు సీఎం చేతుల మీదుగా ఆవిష్కరణ :** ఈ కొత్త నీటి విధానాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం అమరావతి సమీపంలోని నెలపాడులో నీటి వినియోగదారుల సంఘాల సమావేశంలో అధికారికంగా ఆవిష్కరించనున్నారు. ఈ విధానం ద్వారా నీటి సరఫరా, డిమాండ్ సమతుల్యం, గ్రామీణ,పట్టణ అవసరాల రక్షణ, వాతావరణ మార్పుల ప్రభావాలకు ఎదురొడ్డి నిలిచే సామర్థ్యాన్ని ఏపీ సాధిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ప్రతి చుక్క నీటిని సమర్థంగా, స్థిరంగా వినియోగించడమే లక్ష్యం.

## మైక్రో ఎంట్రప్రెన్యూర్లుగా వెనుకబడిన వర్గాలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వెనుకబడిన వర్గాలను మైక్రో ఎంట్రప్రెన్యూర్లుగా, ఎంఎస్ఎంఈలుగా తీర్చిదిద్దేందుకు కార్యాచరణ తయారు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఆదరణ 3 పథకం ద్వారా కులవృత్తుల వారీగా ఆధునిక పరికరాలను పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. సచివాలయంలో బుధవారం బీసీ సంక్షేమశాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్ల నిర్మాణంతో పాటు అక్కడ సురక్షిత తాగునీటి కోసం ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. రూ.60 కోట్ల సాస్కి నిధులతో రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్ల నిర్మాణం చేపట్టాలని సీఎం సూచించారు. 814 బీసీ సంక్షేమ హాస్టళ్లలో రూ.17 కోట్ల వ్యయంతో మార్చిలోగా ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేస్తామని అధికారులు తెలిపారు. దీంతో పాటు హాస్టళ్లలో శానిటేషన్ తో పాటు విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సీఎం స్పష్టం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం, విద్యా బోధన సహా అన్ని అంశాల్లోనూ బెస్ట్ ప్రాక్టీసెస్ అనుసరించాలని సూచనలు ఇచ్చారు. బీసీ విద్యార్థులకు విద్యాపరమైన అంశాల పర్యవేక్షణకు అపార్ ఐడీలను నమోదు చేసి అనుసంధానం చేయాలని సీఎం ఆదేశించారు.

# మార్చిలోపు దివ్యాంగ బ్యాక్ ల్యాగ్ పోస్టులు భర్తీ

**● దివ్యాంగ పాఠశాలల్లో అడ్మిషన్లపై విస్తృత ప్రచారం కల్పించాలి ● అడ్మిషన్లు 100 శాతం పూర్తి కావాలి ● ఉచిత త్రీవీలర్ మోటార్ సైకిళ్ల పంపిణీకి లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలి ● మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ● వెలగపూడి సచివాలయంలో దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి డా. స్వామి సమీక్ష**



అమరావతి, ఫిబ్రవరి 04 : రాష్ట్రంలో ఖాళీగా ఉన్న దివ్యాంగ బ్యాక్ ల్యాగ్ పోస్టులు ఈ ఏడాది మార్చిలోపు భర్తీ చేయాలని దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి సంబంధిత అధికారుల్ని ఆదేశించారు.బుధవారం నాడు వెలగపూడి సచివాలయంలో దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. దివ్యాంగులకు ఖణ×ణ కార్డులు, త్రీవీలర్ మోటార్ బైక్ ల పంపిణీ, దివ్యాంగ పాఠశాలల్లో అడ్మిషన్లు, వయోవృద్ధులకు వయో వందన ఆయుష్మాన్ భారత్ కార్డులు, సహాయ పరికరాల పంపిణీ, ట్రాన్స్ జెండర్స్ కి గుర్తింపు కార్డులు, నైపుణ్య శిక్షణ తదితర అంశాలపై మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ...దివ్యాంగ పాఠశాలల్లో అడ్మిషన్లపై విస్తృత ప్రచారం కల్పించాలి, అడ్మిషన్లు 100 శాతం పూర్తి కావాలి. దివ్యాంగ పాఠశాలల్లో మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలి. ఆర్వో ప్లాంట్ల ఏర్పాటుకు స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారం తీసుకోవాలి. విద్యార్థులకు మెనూ అమలులో రాజీపడొద్దు. విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి ప్రోత్సాహించాలి. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న దివ్యాంగుల బ్యాక్ ల్యాగ్ పోస్టులకు వెంటనే నోటిఫికేషన్ జారీ చేసి మార్చిలోపు భర్తీ ప్రక్రియ పూర్తి చేయాలి. దివ్యాంగులకు ఉచితంగా ఇచ్చే త్రీవీలర్ మోటార్ సైకిళ్ల పంపిణీకి అర్హులైన లబ్ధిదారుల ఎంపిక త్వరితగతిన పూర్తి చేయాలి. వయో వృద్ధులకు సహాయ పరికరాలు ఎక్కువ మందికి పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాలని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

## సుపరిపాలనను తట్టుకోలేకే.. కుట్రలు..!

గుంటూరు: ఏపీ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పై మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అలజడి సృష్టిందుకే ఆయన కుట్రలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు కుటుంబాన్ని మాజీ సీఎం వైఎస్ జగన్ పరామర్శ నేపథ్యంలో గుంటూరు లో నెలకొన్న పరిస్థితులపై అనగాని సత్యప్రసాద్ స్పందించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోందని, అది చూసి తట్టుకోలేకపోతున్నారని మంత్రి అనగాని మండిపడ్డారు. అందుకే దండయాత్రలకు తన పార్టీ కార్యకర్తలను ఉసిగొల్పుతున్నారని ఆరోపించారు. సింగయ్య కుటుంబాన్ని జగన్ ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు. కుల మతాల మధ్య చిచ్చుపెట్టే వారిని జగన్ ప్రోత్సహిస్తున్నారని ఆరోపంచారు. సీఎం చంద్రబాబుపై మాజీ మంత్రి అంబటి రాంబాబు అసభ్యలు చేస్తే.. ఆయన్ను జగన్ వెనుకేసుకొస్తున్నారని మంత్రి అనగాని ఆగ్రహం వ్యక్తం చేశారు.



# ఎప్‌స్టీన్ ఫైల్స్‌తో ట్రంప్ గజగజ

## విశ్వ వ్యాప్తంగా వెలుగు చూసిన పలువురు ప్రముఖుల పేర్లు అన్నీ బూటకాలే నంటూ కొట్టి పార్తేస్తున్న వైనాలు

**ఎప్ స్టీన్ ఫైల్స్ ప్రకంపనలతో.. అగ్రరాజ్యంలో మళ్లీ దద్దరిల్లుతోంది. బయటకొస్తున్న ఒక్కొక్కరి పేరు సంచలనం సృష్టిస్తోంది. పెద్ద మనుషులుగా చలామణీ అవుతున్నవారి చీకటి బాగోతాలు వెలుగులోకి వస్తున్నకొద్దీ. . అమెరికా మైండ్ బ్లాంక్ అవుతోంది. లేటెస్ట్‌గా రిలీజైన జెఫ్రీ ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ఏముంది? అందులో బయటపడిన విషయాలేంటి? అమెరికాని ఇంతలా కుదిపేయడానికి, ఈ స్థాయిలో కలకలం రేగడానికి కారణాలేంటి? మరిన్ని వివరాలలోకి వెళితే....**

ఈ పత్రాలు వెలుగులోకి వచ్చిన తర్వాత మస్క్ స్పందిస్తూ.. తనకు, ఎప్‌స్టీన్‌కు మధ్య జరిగిన మెయిల్స్ గురించి వివరణ ఇచ్చారు. తన వద్ద కొన్ని మెయిల్స్ మాత్రమే ఉన్నాయని, అతడి ప్రయివేట్ ద్వీపానికి వెళ్లడం 'లోలితా ఎక్స్‌ప్రెస్' అనే మారుపేరుతో ఉన్న అతడి ప్రైవేట్ విమానంలో ప్రయాణించలేదని పదేపదే ఖండించారు. తన ప్రతిష్టను దెబ్బతీసేందుకు ప్రయత్నించే కొందరు.. మెయిళ్లను తప్పుడు ప్రచారానికి ఉపయోగించుకుని ఉండొచ్చని ఆయన అన్నారు. ఇక, మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్, బరాక్ ఒబామా హయాంలో వైట్‌హౌస్ కౌన్సిల్‌గా వ్యవహరించిన క్యాథీ ర్యుమెలర్ పేరు కూడా తాజా పత్రాల్లో బయటపడింది. ఆమె మాత్రం తాను ఎప్‌స్టీన్‌కు వృత్తిపరంగా లీగల్ అడ్వైజర్‌గా మాత్రమే ఉన్నట్టు చెప్పారు. కానీ, ఇటీవల విడుదలైన మెయిల్ అతడితో సమావేశాలను ప్లాన్ చేసినట్లు, 'అమ్మాయిలు' అని ప్రస్తావించినట్టు, ప్రతిఫలంగా ఖరీదైన బహుమతులను అందుకున్నట్టు వెల్లడయ్యింది.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్ , బ్రిటిష్ బిలియనీర్ రిచర్డ్ బ్రాన్సన్, ప్రిన్స్ ఆండ్రూ, న్యూయార్క్ జయింట్స్ సహ-వ్యవస్థాపకుడు స్టీవెన్ టిస్చ్ పేర్లు ఉన్నాయి. ఇక, బ్రిటన్ యువరాజు ఆండ్రూ పేరు చాలా ఏళ్లుగా వందలసార్లు ఈ పత్రాల్లో వినిపిస్తోంది. ఎప్‌స్టీన్ బాధితుల్లో ఒకరైన వర్జీనియా రాబర్ట్స్ గియుఫ్రే.. తనకు 17 ఏళ్ల వయసులో ఆండ్రూ తనతో లైంగిక సంబంధం పెట్టుకున్నాడని ఆరోపించింది. కానీ, దీనిని బ్రిటన్ యువరాజు ఖండించాడు.

### ఎప్స్టీన్ ఫైల్స్ అంటే ఏమిటి?

పెడోఫైల్ కేసులో దోషిగా తేలిన జెఫ్రీ ఎప్స్టీన్ కార్యకలాపాలకు సంబంధించిన ఫైళ్లను విడుదల చేయాలని న్యాయ శాఖను బలవంతం చేయడానికి అమెరికా ప్రతినిధుల సభ ఏకగ్రీవంగా ఓటు వేయనుంది. ఎప్స్టీన్ ఫైళ్లలో ఈమెయిల్స్, విమాన లాగ్‌లు మరియు లైంగిక నేరస్థుడు, దివంగత ఫైనాన్షియర్ జెఫ్రీ ఎప్స్టీన్‌కు సంబంధించిన సాక్ష్యాలు ఉన్నాయి. బాలికలు మరియు యువతులను లైంగికంగా అక్రమంగా రవాణా చేసిన ఆరోపణలపై అతను జైలులో ఉన్నప్పుడు ఆత్మహత్య చేసుకున్నాడు. వేలాది పత్రాలు ఇప్పటికే బహిరంగపరచబడినప్పటికీ, ఇంకా చాలా వరకు మూసివేయబడ్డాయి, ఎప్స్టీన్ మరణం మరియు శక్తివంతమైన వ్యక్తులతో సంబంధాల గురించి కుట్ర సిద్ధాంతాలను రేకెత్తించాయి. బాధితులు మరియు న్యాయవాద సంఘాలు పారదర్శకతను కోరుతున్నాయి.

### ఎప్స్టీన్ ఫైల్స్ విడుదలకు ట్రంప్ ఎందుకు మద్దతు ఇస్తున్నారు?

ట్రూత్ సోషల్‌లో ఆయన పోస్ట్ ప్రకారం, అమెరికా నాయకుడు ఇప్పుడు తనకు దాచడానికి ఏమీ లేదని చూపించాలనుకుంటున్నారు. 2024 అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో అమెరికన్ కుడి-పక్షానికి చాలా కాలంగా ఉన్న ఈ పత్రాలను విడుదల చేస్తానని ట్రంప్ ప్రతిజ్ఞ చేసినప్పటికీ, జూలైలో ట్రంప్ వాటిని బూటకం మరియు బోరింగ్ అని అభివర్ణిస్తూ వాటిని ప్రజల్లోకి అనుమతించడానికి ఇష్టపడలేదు. ఎప్స్టీన్ ఎస్టేట్ నుండి సమన్లు జారీ చేయబడిన 20,000 కంటే ఎక్కువ పత్రాలలో అధ్యక్షుడిని ప్రస్తావించే మూడు ఈమెయిల్‌లను గత వారం హౌస్ ఓవర్‌సైట్ కమిటీలోని డెమొక్రాట్లు విడుదల చేయడం ట్రంప్‌పై ఒత్తిడిని పెంచింది.

### గ్లోబ్ మొత్తం సంచలనంగా ఎప్ స్టీన్ ఫైల్స్



ఎప్‌స్టీన్ ఫైల్స్ ద్వారా బయటకొస్తున్న విషయాలు.. గ్లోబ్ మొత్తం సంచలనం సృష్టిస్తున్నాయ్. అతను చనిపోయిన ఆరేళ్ల తర్వాత కూడా.. ఈ సెక్స్ కుంభకోణం అమెరికాని కుదిపేస్తోంది. ఇప్పుడు ఇండియన్ పాలిటిక్స్‌లోనూ కలకలం రేపుతోంది. ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో.. మోడీ పేరు కనిపించడం కూడా హాట్ టాపిక్‌గా మారింది. దీనిపై రకరకాల చర్చలు జరుగుతున్నాయి. ఎప్‌స్టీన్‌కి చెందిన ఓ మెయిల్‌లో.. మోడీ పేరును ప్రస్తావిస్తూ కొన్ని వాక్యాలున్నాయి. భారత ప్రధాని మోడీ తన సలహా తీసుకున్నారని.. ఇజ్రాయెల్‌లో అమెరికా అధ్యక్షుడి కోసం డ్యాన్స్ చేశారని, పాట పాడారని, వాళ్లు కొన్ని వారాల క్రితమే కలుసుకున్నారని.. ఇలా.. ఏదేదో తనకిష్టమొచ్చింది రాసేసుకున్నారు. దీనిపై.. భారత విదేశాంగశాఖ స్పందించింది. 2017లో ప్రధాని మోడీ ఇజ్రాయెల్‌లో పర్యటించిన విషయం తప్ప.. ఆ మెయిల్‌లో ఉన్న ఇతర వివరాలన్నీ పచ్చి అబద్ధాలని కొట్టిపారేసింది. సెక్స్ కుంభకోణంలో దోషి అయిన వ్యక్తి చెప్పిన మాటలు అర్థంలేనివంది.

### తాజా ఎప్స్టీన్ ఇమెయిల్‌లు ఏమి చెబుతున్నాయి?

తొలి మెయిల్స్ 2011లో ఎప్స్టీన్ సహచరురాలు మరియు తోటి లైంగిక నేరస్థురాలు గిస్లైన్ మాక్స్వెల్ తో జరిగిన సంభాషణ. వాటిలో, ఎప్స్టీన్ మాక్స్వెల్ కు ఇలా వ్రాశాడు: మొరగని ఆ కుక్క ట్రంప్ అని మీరు గ్రహించాలని నేను కోరుకుంటున్నాను.. బాధితురాలిని సరిదిద్దారు అతనితో నా ఇంట్లో గంటల తరబడి గడిపారు. ట్రంప్ ఎప్పుడూ ప్రస్తావించబడలేదు అని ఎప్స్టీన్ వ్రాశాడు, మాక్స్వెల్ నేను దాని గురించి ఆలోచిస్తున్నాను... అని వ్రాసే ముందు పోలీస్ చీఫ్ కూడా ట్రంప్ గురించి ప్రస్తావించలేదు. చాలా సంవత్సరాల తరువాత, ఫిబ్రవరి 2019లో, తన అరెస్టుకు కొన్ని నెలల ముందు , ఎప్స్టీన్ తన సొంత చిరునామాకు ఒక ఇమెయిల్ పంపాడు, ఆ సమయంలో ట్రంప్ నా ఇంటికి చాలాసార్లు వచ్చినప్పటికీ ఎప్పుడూ మసాజ్ పొందలేదు అని పేర్కొన్నాడు.

### ఎప్స్టీన్ వివాదం ట్రంప్ స్థావరానికి ముఖ్యమా?

బిల్లు అమెరికా ప్రభుత్వ ఎగువ సభ అయిన సెనేట్‌కు వెళుతుంది, ఇది మెజారిటీ రిపబ్లికన్ పార్టీ. అక్కడ ఆమోదం పొందాలంటే 100 ఓట్లలో 60 ఓట్లు మరియు ట్రంప్ సంతకం అవసరం.వాస్తవానికి, డెమొక్రాట్లు మరియు ఇద్దరు స్వతంత్ర సభ్యులతో పాటు కనీసం 13 మంది రిపబ్లికన్ సెనేటర్లు బహిర్గతం కోసం ఓటు వేయవలసి ఉంటుంది. ట్రంప్ సంతకం చేయడానికి నిరాకరిస్తే, బిల్లు ఆమోదం పొందడానికి రెండు సభలలో మూడింట రెండు వంతుల మద్దతు అవసరం. కానీ, చాలా మంది రిపబ్లికన్లు డెమొక్రాట్లతో ఓటు వేస్తామని సంకేతాలు ఇచ్చినందున, న్యాయ శాఖ అన్ని ఫైళ్లు మరియు సమాచారాలను విడుదల చేయమని బలవంతం చేయడంలో, ట్రంప్ మరింతగా సంభావ్యంగా కనిపించే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని పరువు కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఇది ట్రంప్ అధ్యక్ష పదవిని దెబ్బతీసిందా?ఖచ్చితంగా చెప్పడం కష్టం, కానీ అది జరిగిందని సంకేతాలు ఉన్నాయి. ఆదివారం వరకు అధ్యక్షుడు వ్యతిరేకించిన దానికి ఓటు వేయడానికి అతని సొంత పార్టీలోని గణనీయమైన సంఖ్యలో ప్రజలు సిద్ధంగా ఉండటంతో పాటు, ఎప్స్టీన్ సంబంధాలు రిపబ్లికన్ పార్టీలోని విభాగంలో, ముఖ్యంగా రిపబ్లికన్ కాంగ్రెస్ మహిళ మార్జోరీ టేలర్ గ్రీన్‌తో పగుళ్లు కనిపించాయి.ఒకప్పుడు ట్రంప్ కు గట్టి మిత్రురాలు అయిన టేలర్ గ్రీన్, ట్రంప్ మధ్య ఎప్స్టీన్ ఫైల్స్ విడుదలకు ఆమె మద్దతు ఇవ్వడంపై బహిరంగంగా తీవ్ర వాగ్వాదం జరిగింది.

### మరోసారి ఎప్ స్టీన్స్ ఫైల్స్ ప్రకంపనలు

30 లక్షల పేజీలు, 2 వేల వీడియోలు, లక్షా 80 వేల ఫోటోలు.. ఎప్‌స్టీన్ ఫైల్స్ పార్ట్-2కి సంబంధించిన ఫిగర్స్ ఇవి. అమెరికాలో మరోసారి ఎప్‌స్టీన్స్ ఫైల్స్ ప్రకంపనలు సృష్టించాయ్. అనేకమంది ప్రముఖుల పేర్లు, ఫోటోల ప్రస్తావనలు ఇందులో ఉన్నాయ్. ఎప్‌స్టీన్ ఫైల్స్ ట్రాన్స్‌పరెన్సీ చట్టం కింద అమెరికా న్యాయశాఖ వెబ్‌సైట్‌లో.. ఈ కేసుకి సంబంధించిన ఫైల్స్, వీడియోలు, ఫోటోలు అందుబాటులో ఉంచారు. జైల్లోనే చనిపోయిన మిలియనీర్ ఫైనాన్షియర్ ఎప్‌స్టీన్ నడిపించిన.. సెక్స్ రాకెట్, మైనర్లపై జరిగిన లైంగిక వేధింపులకు సంబంధించిన వివరాలన్నీ వాటిలో ఉన్నాయి. ఈ వ్యవహారంలో జెఫ్రీ ఎప్‌స్టీన్.. ట్రంప్, బిల్ క్లింటన్, ఎలాన్ మస్క్, బ్రిటన్ మాజీ యువరాజు ఆండ్రూతో జరిపిన సంభాషణలున్నాయి.

### ఎప్ స్టీన్ ఫైల్స్‌లో బ్రిటన్ మాజీ యువరాజు ఆండ్రూ పేరు

ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో.. బ్రిటన్ మాజీ యువరాజు ఆండ్రూ.. అలియాస్ మౌంట్ బాటెన్ విండ్సర్ పేర్లు కూడా కొన్ని వందలసార్లు వచ్చింది. న్యూస్ క్లిప్పింగ్స్, జెఫ్రీ ప్రైవేట్ ఈ-మెయిల్ సంభాషణల్లో, డిన్నర్ గెస్టుల లిస్టులో ఆండ్రూ పేరు ఉంది. అంతేకాదు.. మహిళతో ఆండ్రూ ఉన్న ఫోటోలు కూడా బయటకు వచ్చాయి. గుర్తు తెలియని మహిళలు, లగ్జరీ అపార్టుమెంట్లు, హోటల్, విల్లాల్లో ఉన్న చిత్రాలు బయటకు వచ్చాయి. టెస్లా అధినేత ఎలాన్ మస్క్.. ఎప్‌స్టీన్‌తో జరిపిన ఈ-మెయిల్ సంభాషణ కూడా బయటకు వచ్చింది. మస్క్ రెండు సార్లు.. ఎప్‌స్టీన్‌తో సంభాషించినట్లు.. ఫైల్స్‌లో ఉంది. అందులో.. మస్క్ కరీబియన్ దీవుల టూర్‌కు వెళ్లేందుకు చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. .

### పలుకుబడి కోసం దేశాల అధినేతల పేర్లని వాడుకునే ఎప్‌స్టీన్

వాస్తవానికి.. జెఫ్రీ ఎప్‌స్టీన్ తన పలుకుబడి పెంచుకోవడానికి, ప్రపంచ దేశాల అధినేతల పేర్లను తరచుగా వాడుకునేవాడు. మోడీ ఇజ్రాయెల్ పర్యటన గురించి, ఇతర అంతర్జాతీయ అంశాల గురించి అతను తన ఈమెయిల్స్‌లో వ్యాఖ్యా నించినట్లు కొన్ని డాక్యుమెంట్లు చెబుతున్నాయి. అందువల్ల.. పీఎం మోడీ ఇజ్రాయెల్ టూర్‌పై.. ఎప్‌స్టీన్ చేసిన వ్యాఖ్యలను చెత్త వదంతులని భారత్ కొట్టిపారేసింది. ఓ శిక్ష పడ్డ ఖైదీ చేసిన ఆరోపణలకు విలువే లేదని భారత విదేశాంగ శాఖ తెలిపింది. 2017లో మోడీ ఇజ్రాయెల్‌లో పర్యటించిన విషయం తప్ప.. ఎప్‌స్టీన్ మెయిళ్లలో ఉన్నదంతా తప్పని స్పష్టం చేసింది. దీనిపై.. ప్రతిపక్ష పార్టీలు తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారని.. బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### జెఫ్రీ ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణంలో



ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఫైనాన్షియర్ జెఫ్రీ ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణంలో నివ్వెరపోయే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. గతంలో సీల్ చేసిన మూడు మిలియన్ పేజీల ఎప్‌స్టీన్ పత్రాలు ఉన్నత వర్గాలు, కుటుంబాలకు చెందిన చీకటి సంబంధాలను వెలుగులోకి తెచ్చాయి. పేరు ప్రస్తావించిన కొంతమంది వ్యక్తులు తనకు కేవలం తెలుసని చెప్పుకొన్న జెఫ్రీ.. మరికొందర్ని తాను మొదటి నుంచి తిరస్కరించినట్టు పేర్కొన్నాడు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు కూడా ఆయనతో సంబంధాలు ఉన్న విషయం తెలిసిందే. ఈ-మెయిళ్లు, ఉత్తరాలు, ట్రావెల్ రికార్డులతో సహా తాజా పత్రాలు 2008లో లైంగిక నేరాలకు పాల్పడినందుకు శిక్ష పడిన తర్వాత కూడా హాలీవుడ్ తారలు, రాజకీయ నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్తలతో ఎప్‌స్టీన్ సన్నిహిత సంబంధాలను కొనసాగించినట్టు బయటపెట్టాయి. ఈ జాబితాలో ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ , హువార్డ్ లుట్నిక్, రిచర్డ్ బ్రాన్సన్‌ల పేరులో కొత్తగా వెలుగుచూశాయి. ట్రావెల్ లేదా సోషల్ ఈవెంట్ల గురించి ఎప్‌స్టీన్, మస్క్ మధ్య చాలా ఏళ్లు మెయిల్స్ నడిచినట్టు ఈ పత్రాలు చూపుతున్నాయి. ఓ మెయిల్‌లో ఎప్‌స్టీన్ ప్రైవేట్ ద్వీపంలోని ఒక భాగాన్ని కూడా ప్రస్తావించారు. తాను ఆ ద్వీపానికి నేను ఎప్పుడూ వెళ్లలేదని, ఆ ప్రదేశానికి నన్ను తీసుకెళ్లడానికి ప్రయత్నించినా కానీ, నేను నిరాకరించానని సోషల్ మీడియాలో గతేడాది మస్క్ పోస్ట్ చేశారు. కానీ, తాజా పత్రాలు మస్క్ చెప్పేవన్నీ అబద్ధాలని స్పష్టం చేశాయి.

### ఎఫ్‌బిఐ , సిఐఏ ఏం చేస్తున్నాయ్?

ఎప్‌స్టీన్ ఫైల్స్ కేవలం లైంగిక వేధింపుల కేసు మాత్రమే అయితే ఇంతటి ప్రకంపనలు సృష్టించేది కాదు. దీని వెనుక కథలు, కారణాలు వేరే ఉన్నాయ్. ఇంత భారీ స్థాయిలో అరాచకం జరుగుతుంటే.. ఎఫ్ బిఐ , సిఐఏ లాంటి సంస్థలు ఏం చేస్తున్నాయనే ప్రశ్నే అందరినీ తొలిచేస్తోంది.పైగా.. డబ్బు, అధికారం ఉంటే ఏమైనా చేయొచ్చా? ఎంతటి ఘోరానికైనా పాల్పడొచ్చా? వ్యవస్థలను మేనేజ్ చేయొచ్చా? మైనర్ల పట్ల.. ఇంత దారుణంగా వ్యవహరించొచ్చా? అనే చేదు నిజాలు బయటపడుతున్నాయ్ ఇప్పుడు. మరీ ముఖ్యంగా.. పెద్ద మనుషులని, వ్యాపార దిగ్గజాలని, నిపుణులని, శాస్త్రవేత్తలని.. సమాజం గౌరవించే వ్యక్తుల అసలు స్వరూపాలు బయటపడటంతో.. అమెరికన్ ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ప్రధానంగా వర్జీనియా గిఫ్రే, జోహన్నా స్జోబర్గ్ లాంటి బాధితుల వాంగ్మూలాలు ఉన్నాయ్. ఎప్‌స్టీన్ తన ప్రైవేట్ దీవికి.. బాలికలని ఎలా తరలించేవాడో, అక్కడి ప్రముఖులకు వారిని ఎలా ఎరగా వేసేవాడో వివరించిన తీరు ఒళ్లు గగుర్పొడిచేలా ఉంది. జెఫ్రీ ఎప్‌స్టీన్ 2019లో జైలులో అనుమానాస్పద స్థితిలో ఆత్మహత్య చేసుకున్నప్పటికీ, అతని బాధితులకు న్యాయం జరగలేదు. ఇప్పుడు బయటకొస్తున్న ఫైల్స్ మాత్రం.. అమెరికాని గట్టిగా కుదిపేస్తున్నాయ్. ఎప్‌స్టీన్ ఫైల్స్ బయటకు రావడమనేది కేవలం ఓ స్కాండల్ మాత్రమే కాదు. అది అమెరికా అగ్రనేతల ముసుగును తొలగించిన ఓ చేదు నిజం. ఇది.. అమెరికా చరిత్రలోనే ఓ మాయని మచ్చగా మిగిలిపోతుంది.

**బి.వి.రమణ**
**94407 40015**

### ట్రంప్ మరియు ఎప్స్టీన్ మధ్య సంబంధాలు ఏమిటి?

ట్రంప్ మరియు ఎప్స్టీన్ 1980ల చివరలో ఒకే వ్యాపార మరియు సామాజిక వర్గాలలో స్థిరపడ్డారు మరియు సన్నిహిత స్నేహాన్ని పెంచుకున్నట్లు అనిపించింది. 1990లో ట్రంప్ మార్-ఎ-లాగో రిసార్ట్ నుండి కేవలం రెండు మైళ్ల దూరంలో ఎప్స్టీన్ ఒక భవనాన్ని కొనుగోలు చేశాడు.ఒక దశాబ్దం తర్వాత, మాక్స్వెల్ మార్-ఎ-లాగో నుండి 16 ఏళ్ల వర్జీనియా గియుఫ్రేను నియమించుకుంది, అక్కడ ఆమె లాకర్ రూమ్ అటెండెంట్‌గా పనిచేసింది, ఎప్స్టీన్ కోసం మసాజ్ చేసే వ్యక్తిగా నియమించుకుంది. ఎప్స్టీన్‌ను నిందితులుగా గుర్తించిన వారిలో గియుఫ్రే ఒకరు మరియు అతని ద్వారా యుకే కి చెందిన ప్రిన్స్ ఆండ్రూకు అక్రమ రవాణా చేయబడ్డారని బహిరంగంగా వివరించారు . ఆమె అప్పటి యువరాజుపై కేసు పెట్టింది, అతను 2022లో కోర్టు వెలుపల స్థిరపడ్డాడు. ఈ సంవత్సరం ఆత్మహత్య చేసుకున్న గియుఫ్రే, ట్రంప్ చేసిన ఏ తప్పును తాను ఎప్పుడూ చూడలేదని ఒకటి కంటే ఎక్కువసార్లు చెప్పింది. ఎప్స్టీన్ ప్రైవేట్ విమానం నుండి వచ్చిన విమాన లాగ్‌లు ట్రంప్ 1993 మరియు 1997 మధ్య ఏడుసార్లు దానిలో ప్రయాణించారని మరియు ట్రంప్ 2002లో న్యూయార్క్ మ్యాగజైన్‌లో ఎప్స్టీన్‌లోని ప్రొఫైల్‌లో



ఎప్స్టీన్‌ను అద్భుతమైన వ్యక్తిగా అభివర్ణించారు , 2019లో ట్రంప్ మొదటిసారి అధ్యక్షుడయ్యే సమయానికి, అతను ఎప్స్టీన్ నుండి దూరమయ్యాడు - 2004 రియల్ ఎస్టేట్ వివాదం కారణంగా.

అప్పటికి ఎప్స్టీన్ 2008లో వ్యభిచారం కోరినందుకు 13 నెలల జైలు శిక్ష అనుభవించాడు. 2019లో ఎప్స్టీన్‌పై లైంగిక అక్రమ రవాణా అభియోగం మోపబడింది మరియు ట్రంప్ ఇలా అన్నాడు: నేను అతనితో 15 సంవత్సరాలుగా మాట్లాడలేదని నేను అనుకుంటున్నాను. ఆ సంవత్సరం చివర్లో ఎప్స్టీన్ మరణం తర్వాత పూర్తి దర్యాప్తుకు ఆయన పిలుపునిచ్చారు. ఆరు సంవత్సరాల తరువాత, ఆయన తిరిగి అదే స్థితికి చేరుకున్నారు.

### తర్వాత ఏమి జరుగుతుంది?

అది ఎప్స్టీన్ ఫైల్స్ ట్రాన్స్పరెన్సీ యాక్ట్ పురోగతిపై ఆధారపడి ఉంటుంది. డెమోక్రటిక్ కాంగ్రెస్ సభ్యుడు రో ఖన్నాతో కలిసి బిల్లుకు సహ-స్పాన్సర్‌గా ఉన్న రిపబ్లికన్ ప్రతినిధి థామస్ మాస్సీ, ఈ వారం ప్రతినిధుల సభలో ఓటింగ్‌లో ఉప్పొంగడానికి పార్టీ నుండి తగినంత మద్దతు ఉందని చెప్పారు, నివేదించబడింది. మనకు రిపబ్లికన్ల వరద రావచ్చని నేను భావిస్తున్నాను అని మాస్సీ చెప్పారు. 100 లేదా అంతకంటే ఎక్కువ మంది ఉండవచ్చు. అధ్యక్షుడు ట్రంప్‌ను దుమ్మెత్తి పోసేందుకు నకిలీ కథనాన్ని సృష్టించడానికి హౌస్ డెమొక్రాట్లు ఉదారవాద మీడియాకు విడుదల చేసిన ఈమెయిల్‌లను ఎంపికగా లీక్ చేశారని వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ అన్నారు.

## 32 స్థానాలు ఎగబాకిన ఇషాన్ కిషన్



ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో భారత బ్యాటర్ ఇషాన్ కిషన్ ఏకంగా 32 స్థానాలు ఎగబాకాడు. ప్రస్తుతం అతను 32వ ర్యాంక్‌లో కొనసాగుతున్నాడు. ఇటీవల న్యూజిలాండ్‌తో జరిగిన ఐదో టీ20లో ఇషాన్ 43 బంతుల్లోనే 103 పరుగులు చేసిన సంగతి తెలిసిందే. అభిషేక్ శర్మ అగ్రస్థానంలో, ఫిల్ సాల్ట్ రెండో ర్యాంక్‌లో కొనసాగుతున్నారు. తిలక్ వర్మను వెనక్కినెట్టి జోస్ బట్లర్ నాలుగో స్థానానికి వచ్చాడు. పాథుమ్ నిశాంక, సూర్యకుమార్ యాదవ్ ఒక్కో స్థానం మెరుగై వరుసగా ఐదు, ఆరు ర్యాంకుల్లో ఉన్నారు. బౌలర్ల విభాగంలో వరుణ్ చక్రవర్తి టాప్‌లో కొనసాగుతుండగా.. అర్ష్‌దీప్ సింగ్ రెండు స్థానాలు మెరుగై 14వ ర్యాంకుకు చేరుకున్నాడు. జస్‌ప్రీత్ బుమ్రా రెండు స్థానాలు దిగజారి 15వ ర్యాంకుకు పడిపోయాడు. అక్షర్ పటేల్ మూడు స్థానాలు జంప్ చేసి 17వ ర్యాంకులో నిలిచాడు. ఆల్‌రౌండర్ల విషయానికొస్తే.. పాక్ ప్లేయర్ సైమ్ ఆయూబ్ ఒక స్థానం మెరుగై టాప్‌లోకి రాగా.. హార్దిక్ పాండ్య మూడో ర్యాంక్‌లో కొనసాగుతున్నాడు. శివమ్ దూబె రెండు స్థానాలు ఎగబాకి 9వ ర్యాంకుకు వచ్చాడు.

## ఆటగాళ్లకు అన్యాయం చేస్తున్న పాకిస్థాన్ క్రికెట్ బోర్డు



టీమ్ ఇండియా మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ టీ20 వరల్డ్‌కప్‌లో భారత్‌తో మ్యాచ్‌ను పాక్ బహిష్కరించడాన్ని తప్పు బట్టాడు. ఆ నిర్ణయం ఆ దేశ క్రికెట్‌నే నాశనం చేస్తుందని హెచ్చరించాడు. 'ఒకవేళ ఈ నిర్ణయం ఆటగాళ్లు తీసుకుంటే వాళ్లు ముందుకువచ్చి చెప్పవచ్చు. కానీ ఆటగాళ్లు ఆడకూడదని బోర్డు నిర్ణయం తీసుకుంటే దేశ ప్రతిష్ఠ దెబ్బతింటుంది' అని కపిల్ దేవ్ అన్నాడు.

'ఈ నిర్ణయం పాకిస్థాన్ ప్రగతికి ఏ మాత్రం దోహదపడదు. వారు పాక్ క్రికెట్‌ను చంపేస్తున్నారు. పాకిస్థాన్ నుంచి కొన్ని ఏళ్లుగా అద్భుతమైన క్రికెటర్లు వచ్చారు. వరల్డ్‌కప్ ఆడకుండా వారిని అడ్డుకోవడం సమంజసం కాదు. వారి సొంత ఆటగాళ్లకే వారు అన్యాయం చేసినట్లవుతుంది' అని కపిల్ దేవ్ పేర్కొన్నాడు.

భారత్‌లో తమ ఆటగాళ్లకు భద్రత లేదన్న సాకుతో బంగ్లాదేశ్ తమ మ్యాచ్‌లను శ్రీలంకకు తరలించాలని చివరి నిమిషంలో ఐసీసీ (×జజ) మీద ఒత్తిడి తెచ్చిన విషయం తెలిసిందే. భారత్‌లో శాంతి భద్రతల సమస్యలు ఉత్పన్నమయ్యే పరిస్థితులు లేనందున ఐసీసీ.. బంగ్లా వాదనను తోసిపుచ్చింది. దీంతో బంగ్లాదేశ్ వరల్డ్‌కప్ నుంచి తప్పుకోవడంతో దాని స్థానంలో స్కాట్లాండ్‌ను ఐసీసీ ఎంపిక చేసింది. దీంతో బంగ్లాదేశ్‌కు మద్దతుగా పాకిస్థాన్ ఫిబ్రవరి 15న కొలంబో వేదికగా భారత్‌తో జరగాల్సిన మ్యాచ్‌ను బహిష్కరించనున్నట్లు చెప్పింది. అయితే ఈ విషయాన్ని పాకిస్థాన్ క్రికెట్ బోర్డ్ అధికారికంగా ఐసీసీ దృష్టికి తీసుకుపోలేదు. అయినా జరగబోయే పరిణామాలపై ఐసీసీ పాక్‌ను హెచ్చరించింది. పాకిస్థాన్ నిర్ణయం క్రీడాస్ఫూర్తికి విరుద్ధం. ఎంపిక చేసిన మ్యాచ్‌లు మాత్రమే ఆడతాననడం సమంజసం కాదని పేర్కొంది.

## పాకిస్థాన్‌కు పాకిస్థానే పెద్ద శత్రువు



టీ20 వరల్డ్‌కప్ ముంగిట పాక్ వివాదం వేళ టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశాడు. నాలుగైదు రోజుల్లో పాక్ దారికొస్తుందని అభిప్రాయపడ్డాడు. కచ్చితంగా భారత్, పాక్ మ్యాచ్ జరుగుతుందన్నాడు. బంగ్లాదేశ్‌కు మద్దతుగా పాకిస్థాన్ ఫిబ్రవరి 15న కొలంబోలోని ప్రేమదాస స్టేడియం వేదికగా భారత్‌తో జరగాల్సిన మ్యాచ్‌ను బహిష్కరించిన విషయం తెలిసిందే. 'నూటికి నూరుశాతం భారత్, పాకిస్థాన్ మ్యాచ్ జరుగుతుంది. మరో నాలుగైదు రోజుల్లో పాకిస్థాన్ దారికొస్తుంది. భారత్, పాక్ పోరును చూడాలని నేను ఆసక్తిగా ఎదురుచూస్తున్నా' అని అశ్విన్ తన యూట్యూబ్ ఛానల్‌లో అన్నాడు. ఒకవేళ పాకిస్థాన్.. భారత్‌తో మ్యాచ్ ఆడకుంటే జరగబోయే పరిణామాల గురించి అశ్విన్ ప్రస్తావించాడు. 'పాకిస్థాన్ భారీ ఆర్థిక నష్టాలను చవిచూడాల్సి వస్తుంది. బ్రాడ్‌కాస్టర్లు పెద్ద మొత్తాల్లో నష్టపోతారు. మిగతా బోర్డులు ఇబ్బంది పడాల్సి వస్తుంది. ఐసీసీ (×జజ) మీటింగ్‌లో ఈ విషయం ప్రస్తావనకు వస్తుంది. పీఎస్ఎల్ కోసం విదేశీ ఆటగాళ్లకు ఎన్ఓసీలు రావు' అని అశ్విన్ విశ్లేషించాడు. 'భారత్, పాకిస్థాన్ ఇప్పటికే తటస్థ వేదికల్లో పోటీ పడుతున్నాయి. దీంతో ఇక్కడ వేదిక అనేది సమస్యే కాదు. కాబట్టి ఓ ప్రత్యర్థితో నేను ఆడను అనడం ఆమోదయోగ్యం కాదు. పాకిస్థాన్‌కు పాకిస్థానే పెద్ద శత్రువు. దీనంతటికీ వారి మైండ్‌సెట్టే కారణం' అని రవిచంద్రన్ అశ్విన్ పేర్కొన్నాడు. టీ20 వరల్డ్ కప్ 2026 భారత్, శ్రీలంక వేదికగా ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు జరగనున్నాయి. ఈ మెగా టోర్నీలో మొత్తం 20 దేశాల జట్లు పాల్గొనబోతున్నాయి.

# వయస్సు కాదు..
# ఫిట్‌నెస్, ఫామ్ ముఖ్యం

### అందరికీ ఒకే రూల్ ఉండాలి : ధోనీ



వయసు కేవలం సంఖ్య మాత్రమేనని, 35 ఏళ్ల వ్యక్తి 22 ఏళ్ల కుర్రాడి కంటే ఫిట్‌గా ఉంటే అతనే జట్టుకు అర్హుడని అభిప్రాయపడ్డాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలు కూడా ఫిట్‌గా ఉండి, ఫామ్‌లో ఉంటే వన్డే ప్రపంచకప్ 2027 ఆడుతారని బదులిచ్చాడు. వయసును కాకుండా ఫామ్, ఫిట్‌నెస్‌ను పరిగణలోకి తీసుకోవాలని టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు పరోక్షంగా చురకలంటించాడు.

**వయసు ముఖ్యం కాదు..**

'రోహిత్, కోహ్లీ వన్డే ప్రపంచకప్ 2027లో ఎందుకు ఆడకూడదు? నా దృష్టిలో వయసు కొలమానం కాదు. ప్రదర్శన, ఫిట్‌నెస్ మాత్రమే జట్టులో కొనసాగాలా? వద్దా? అనేదానికి ప్రమాణాలు. అందుకే ఎవరికీ ఎమి చెప్పాల్సిన అవసరం లేదని నేను భావిస్తాను. కానీ ఒక విషయం మాత్రం స్పష్టంగా ఉండాలి. జట్టులో అందరినీ ఒకేలా చూడాలి. నేను అరంగేట్రం చేసినప్పుడు నాకు 24 ఏళ్లు. ఆ సమయంలో ఎవరూ వచ్చి నాకు ఏం చెప్పలేదు. కాబట్టి ఇప్పుడు నేను భారత్ తరఫున ఏడాది ఆడినా... మరో పదేళ్లు, 20 ఏళ్లు ఆడినా.. నా వయసు గుర్తు చేయాల్సిన అవసరం లేదు.

ఎంత తోపు జట్టు అయినా దానికి బలవ్వాల్సిందే: ధోనీవీడియోమీా ఐఫ్త్రశీఅఱ: ఎంత తోపు జట్టు అయినా దానికి బలవ్వాల్సిందే: ధోనీవీడియో

వయసు ఏమాత్రం కొలమానం కాదు. ఫిట్‌నెస్ అత్యంత ముఖ్యం. 22 ఏళ్ల కుర్రాడు కూడా ఫిట్‌గా లేకపోతే జట్టుకు అనవసరం. విరాట్ కోహ్లీ లేదా భవిష్యత్తులో వచ్చే ఇతర ఆటగాళ్ల గురించి మాట్లాడితే.. ఒకరికి 30 ఏళ్లు దాటాయి కాబట్టి వారు తదుపరి ప్రపంచకప్ ఆడగలరా? లేదా? అనే నిర్ణయించాల్సింది మనం కాదు. అది వారి వ్యక్తిగత నిర్ణయం. వారు ఫిట్‌గా ఉండి నిలకడగా రాణిస్తూ.. దేశంలో కోసం ఆడాలనే పట్టుదలతో ఉంటే.. వారిని ఎందుకు పక్కనపెట్టాలి.

**మ్యాచ్‌ల సంఖ్యతో అనుభవం రాదు..**

అనుభవం కలిగిన ఆటగాళ్లు ఎలా వస్తారు? సచిన్ టెండూల్కర్ మినహా ఎవరూ 20 ఏళ్ల వయసులోనే అనుభవం సంపాదించలేదు. సచిన్‌లా 16-17 ఏళ్లకే అంతర్జాతీయ క్రికెట్ ఆడినవారు చాలా తక్కువ. అంతర్జాతీయ క్రికెట్ చాలా భిన్నమైనది. ప్రస్తుతం అనుభవం కలిగిన ఆటగాళ్లు కావాలంటే 30-33 ఏళ్ల వయసున్న వారు కావాలి. కానీ మనం 20, 25 మ్యాచ్‌లు ఆడిన వారిని అనుభవం కలిగిన ఆటగాళ్లుగా చూస్తున్నాం. ఒత్తిడిలో ఆడితేనే నిజమైన అనుభవం వస్తుంది. కేవలం మ్యాచ్‌ల సంఖ్యతో కాదు.

రోహిత్ శర్మ రికార్డు బ్రేక్ చేసిన ఐర్లాండ్ కెప్టెన్!రోహిత్ శర్మ రికార్డు బ్రేక్ చేసిన ఐర్లాండ్ కెప్టెన్!

ముఖ్యంగా లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేసేవారు, డెత్ ఓవర్లలో బౌలింగ్ చేసేవారికి అనుభవం చాలా ముఖ్యం. ఉత్కంఠగా సాగే మ్యాచ్‌లు ముగింపుకు వచ్చినప్పుడు వారి అనుభవం కీలక పాత్ర పోషిస్తుంది. ఒక బౌలర్‌గా నేను 10-20 సార్లు తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కోవాలంటే, కనీసం నేను 80-85 మ్యాచ్‌లు ఆడాలి. అప్పుడే నా భావోద్వేగాలను ఎలా నియంత్రించచుకోవాలో, ఒత్తిడిని ఎలా తట్టుకోవాలో అర్థమవుతుంది.

**ఫిట్‌నెస్ ఉంటే ఆడొచ్చు..**

అనుభవం, యువ ఆటగాళ్ల కలయికతో జట్టు ఉండటం చాలా ముఖ్యం. అయితే ఫిట్‌నెస్‌ను పణంగా పెట్టి జట్టును ఎంపిక చేయకూడదు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఆడాలంటే ఫిట్‌గా ఉండాలి. 35 ఏళ్లు వచ్చినా ఫిట్‌గా ఉంటే వయసుతో సంబంధం లేదు. 24 ఏళ్ల వారికైనా, 35 ఏళ్ల వారికైనా ఫిట్‌నెస్, ఫామ్ ముఖ్యం. కాబట్టి ఎవర్నీ ప్రశ్నించే అవకాశమే లేదు. అందర్నీ సమానంగా చూడండి. ఫామ్‌లో ఉండి మెరుగైన ప్రదర్శన చేస్తే జట్టులో ఉంటారు. లేకపోతే అవకాశం కోల్పోతారు. చాలా సార్లు తదుపరి ప్రపంచకప్‌కు 3-4 ఏళ్ల సమయం ఉంది కదా? అని అంటుంటారు. ఒకవేళ ఆ ఆటగాడు ఫిట్‌గా లేకపోతే.. ఎప్పుడైనా అతన్ని పక్కనపెట్టవచ్చు. మెరుగైన ప్రదర్శన చేయకపోయినా తొలగిస్తారు. కాబట్టి ఏ వ్యక్తి సెలెక్షన్ గురించి ప్రశ్నలు తలెత్తకూడదు. ఒకే ఒక్క సూత్రం.. బాగా ఆడుతున్నారు, ఫిట్‌గా ఉన్నారంటే ఆడుతూనే ఉండండి.'అని ధోనీ పేర్కొన్నాడు.

## 12న బంగ్లా ఎన్నికల తర్వాత పీసీబీ యూటర్న్ తీసుకునే అవకాశం

### టీ20 వరల్డ్ కప్ 2026లో భారత్-పాక్ మ్యాచ్‌పై కొనసాగుతున్న ఆసక్తి



భారత్ -పాకిస్తాన్ మధ్య క్రికెట్ సంబంధాలు ఇటీవలి కాలంలో తీవ్రంగా దిగజారాయి. ఈ నేపథ్యంలో పాక్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురి చేసింది. ఫిబ్రవరి 15వ తేదీన కొలంబోలోని ఆర్. ప్రేమదాస స్టేడియంలో జరగాల్సిన గ్రూప్ దశ మ్యాచ్‌ను బహిష్కరించాలని పాక్ ప్రభుత్వం తమ జట్టుకు స్పష్టంగా ఆదేశాలు ఇచ్చింది.

అయితే, ఐసీసీ వరల్డ్ టీ20 2026లో పాల్గొనడానికి పాకిస్తాన్ క్రికెట్ జట్టుకు అనుమతి ఇస్తున్నాం.. కానీ, ఫిబ్రవరి 15న భారత్‌తో జరగాల్సిన మ్యాచ్‌లో తమ జట్టు మైదానంలోకి దిగటం లేదని చెప్పుకొచ్చింది. ఇక, ఈ నిర్ణయానికి గల కారణాన్ని దాయాది దేశం అధికారికంగా వెల్లడించలేదు. కానీ, భారత్‌కు రావడానికి నిరాకరించడంతో బంగ్లాదేశ్‌ను టోర్నమెంట్ నుంచి తొలగించి, వారి స్థానంలో స్కాట్లాండ్‌ను చేర్చడంపై పాకిస్తాన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ వ్యవహారంలో ఐసీసీ ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోందని ఆరోపిస్తోంది.

**యూ-టర్న్ తీసుకునే అవకాశం ఉందా?** : ఇక, ఫిబ్రవరి 12వ తేదీన బంగ్లాదేశ్‌లో జరగనున్న సాధారణ ఎన్నికల అనంతరం పాకిస్తాన్ తన నిర్ణయాన్ని మార్చుకునే ఛాన్స్ ఉందనే వార్తలు వినిపిస్తున్నాయి. పాకిస్తాన్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ (పీసీబీ) బంగ్లాదేశ్ ఎన్నికల ఫలితాల తర్వాత బహిష్కరణపై యూ-టర్న్ తీసుకోవచ్చనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ఒక క్రికెట్ నిర్వాహకుడి కన్నా రాజకీయ నాయకుడిగానే ఎక్కువగా పని చేస్తున్నారు.. ఫిబ్రవరి 12న ఎన్నికలు పూర్తయిన తర్వాత, ఫిబ్రవరి 15 మ్యాచ్‌కు మరో రెండు రోజులు సమయం ఉంటుంది.. ఆలోపు పరిస్థితులు పూర్తిగా మారవచ్చు.. లేదంటే, పాకిస్తాన్ అంతర్జాతీయంగా ఒంటరిగా మిగిలిపోయే ప్రమాదం ఉందని క్రికెట్ నిపుణులు పేర్కొంటున్నారు.

**బ్రాడ్‌కాస్టర్లకు నష్టాలు.. కోర్టుకు వెళ్లే ఛాన్స్** : భారత్-పాకిస్తాన్ మ్యాచ్ జరగకపోతే భారీ ఆర్థిక నష్టం వాటిల్లనుంది. ఈ నేపథ్యంలో అధికారిక బ్రాడ్‌కాస్టర్ జియోహాట్‌స్టార్ (జీఱశీఏశీర్ఘతీ) పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (ూజదీ), ఐసీసీపై న్యాయపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ఐసీసీ నాలుగేళ్ల పాటు ఒప్పందం కుదుర్చుకున్నప్పుడు, అందులో భారత్- పాకిస్తాన్ మ్యాచ్‌లు కీలక భాగంగా ఉన్నాయని క్రికెట్ వర్గాలు వెల్లడించాయి. ఆ మ్యాచ్‌ల ఆధారంగానే బ్రాడ్‌కాస్టర్ భారీ మొత్తంలో చెల్లింపులు చేశాడని తెలిపాయి. కాబట్టి మ్యాచ్ జరగకపోతే ఇది ఒప్పంద ఉల్లంఘనగా పరిగణించి కోర్టును ఆశ్రయించే హక్కు బ్రాడ్‌కాస్టర్‌కు ఉందని సమాచారం. ఇదిలా ఉండగా, ఈ విషయంలో మద్దతు కోసం పాకిస్తాన్ క్రికెట్ బోర్డు ఇతర సభ్య బోర్డులను సంప్రదించినప్పటికీ, ఎవరూ సపోర్టు ఇవ్వలేదు. ఈ పరిణామాలతో టీ20 వరల్డ్ కప్ 2026లో మ్యాచ్‌పై అనిశ్చితి నెలకొంది. అయితే, భారత్- పాకిస్తాన్ మ్యాచ్ జరుగుతుందా లేదా అనేది రాబోయే రోజుల్లో తేలనుంది.

## వరల్డ్‌కప్‌లో భారత్ ఆశలు అభిషేక్‌పైనే..





టీ20 వరల్డ్‌కప్ 2026లో భారత ఓపెనర్ అభిషేక్ శర్మ బ్రేక్‌అవుట్ స్టార్‌గా మారతాడని ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ జోస్యం చెప్పారు. ఈ యువ బ్యాటర్ టోర్నమెంట్‌లో అత్యధిక పరుగులు సాధించే ఆటగాడిగా, అంతేకాదు ప్లేయర్ ఆఫ్ ద టోర్నమెంట్ అవార్డును కూడా గెలుచుకునే సత్తా అతడికి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. 2018 ఐపీఎల్ సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున అభిషేక్‌కు తొలి కోచ్‌గా వ్యవహరించిన పాంటింగ్, అప్పుడే అతడిలో అసాధారణ ప్రతిభను గుర్తించానని చెప్పారు.

**అభిషేక్ పై ప్రశంసలు:** అయితే, అభిషేక్ శర్మ నా కోచింగ్‌లోనే ఐపీఎల్‌లో అరంగేట్రం చేశాడు.. అప్పటికి అతడి వయస్సు సుమారు 17 ఏళ్లు.. తొలి బంతినే నేరుగా బౌలర్ తలపైకి సిక్స్ లేదా ఫోర్‌గా కొట్టాడు అని రికీ పాంటింగ్ తెలిపారు. ఆ స్ట్రెయిట్ బ్యాట్ షాట్ చూస్తేనే ఇతడు ప్రత్యేకమైన ఆటగాడని అర్థమైందని తెలిపారు. అతడ్ని ఢిల్లీ క్యాపిటల్స్ నుంచి ట్రేడ్ చేయొద్దని తాను ఎంతగానో ప్రయత్నించానని గుర్తు చేసుకున్నారు. అతడు భవిష్యత్తులో సూపర్‌స్టార్ అవుతాడు అని జట్టు యాజమాన్యానికి చెప్పాను.. ఇప్పుడు అదే నిజమైందని పాంటింగ్ అన్నారు.

**ఐపీఎల్‌లో సన్‌రైజర్స్‌కు కీలక ఆటగాడు:** ఐపీఎల్ అరంగేట్రంలో ఢిల్లీ తరఫున 19 బంతుల్లో 46 పరుగులు చేసి అందరి దృష్టిని ఆకర్షించిన అభిషేక్, ఆ తర్వాత సన్‌రైజర్స్ హైదరాబాద్ కొనుగోలు చేసింది. 2019 నుంచి ఇప్పటి వరకు 71 ఇన్నింగ్స్‌ల్లో 1,753 పరుగులు, 162కి పైగా స్ట్రైక్ రేట్‌తో ఆడుతూ జట్టుకు ప్రధాన బ్యాటర్‌గా మారాడు.

**అంతర్జాతీయ క్రికెట్‌లోనూ అదరగొట్టిన అభిషేక్:** 2024 జూలైలో టీ20 అంతర్జాతీయ క్రికెట్ లోకి అరంగేట్రం చేసిన అభిషేక్ శర్మ, ఇప్పటి వరకు 37 ఇన్నింగ్స్‌ల్లో 1,297 పరుగులు సాధించాడు. అతడి సగటు 37.05 కాగా, స్ట్రైక్ రేట్ దాదాపు 195కి చేరుకుంది. ఇందులో రెండు సెంచరీలు, 8 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. న్యూజిలాండ్‌పై కేవలం 14 బంతుల్లో అర్ధశతకం చేయడం అతడి కెరీర్ లో హైలైట్ గా నిలిచింది.

**వరల్డ్‌కప్‌లో అతడిపైనే భారత్ ఆశలు:** టీ20 వరల్డ్‌కప్‌లో అభిషేక్ ప్రదర్శనే భారత్ భవితవ్యాన్ని నిర్ణయిస్తుందని రిక్కీ పాంటింగ్ అభిప్రాయపడ్డారు. అతడు రన్స్ చేస్తే భారత్‌ను ఓడించడం చాలా కష్టం అన్నారు. అతడు ఫెయిల్ అయితే భారత్ కూడా ఇతర జట్లలాగే బలహీనంగా మారుతుంది అని జోస్యం చెప్పారు. కాగా, డిఫెండింగ్ ఛాంపియన్ భారత్ ఫిబ్రవరి 7వ తేదీన ముంబైలో అమెరికాతో తమ వరల్డ్‌కప్ ప్రయాణాన్ని ప్రారంభించనుంది. ఈ టోర్నీలో అభిషేక్ శర్మ కీలక పాత్ర పోషిస్తాడని క్రికెట్ అభిమానులు ఆశిస్తున్నారు.

### టీమ్‌ఇండియా సరికొత్త ప్రచార వీడియోను విడుదల చేసిన అపోలో టైర్స్



టీమ్‌ఇండియా జెర్సీ స్పాన్సర్ అపోలో టైర్స్ భారత జట్టుకు సంబంధించి సరికొత్త ప్రచార వీడియోను విడుదల చేసింది. దీనికి 'హర్ సఫర్ మే దమ్ హై' అనే పేరు పెట్టారు. ఈ వీడియోలో సచిన్ తెందుల్కర్, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, కేఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్, అర్ష్‌దీప్ సింగ్ వీరంతా టీమ్‌ఇండియా జెర్సీలతో కనిపించారు. ఈ చిత్రం క్రికెటర్ల బాల్యం నుంచి జాతీయజట్టులో వారి ప్రస్తుత స్థానం వరకు వారి ప్రయాణాలను వివరిస్తుంది. వారి కెరీర్‌కు మద్దతు ఇవ్వడంలో వారి కుటుంబాలు పోషించిన పాత్రను హైలైట్ చేస్తుంది. అంతర్జాతీయ స్థాయిలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించడానికి ఉన్నతస్థాయికి చేరుకోవడంలో అవసరమైనకృషి, క్రమశిక్షణను సూచిస్తుంది.

రత్ ప్రపంచకప్ టైటిల్ నిలబెట్టుకొంటుందా?.. ధోని సమాధానం ఇదే..

టీమ్‌ఇండియా డిపెండింగ్ ఛాంపియన్స్‌గా టీ20 వరల్డ్‌కప్ 2026లో బరిలోకి దిగబోతున్నారు. ఈ మెగాటోర్నీ భారత్, శ్రీలంక వేదికగా ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు జరగనుంది. టీమ్‌ఇండియా తన మొదటి మ్యాచ్‌ను శనివారం ముంబయిలోని వాంఖడే స్టేడియం వేదికగా యూఎస్ఏతో ఆడనుంది.

# సినిమా

## 'ఉస్తాద్ భగత్ సింగ్' విడుదల తేదీ వచ్చేసింది

పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా కల్ట్ కెప్టెన్ హరీశ్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతోన్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రంపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. తెలుగు సినీ ప్రియులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ చిత్రాన్ని 2026 మార్చి 26న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల చేయనున్నట్లు తాజాగా చిత్ర బృందం ప్రకటించింది. ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రీకరణ పూర్తయింది. ప్రస్తుతం నిర్మాణాంతర కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులకు ప్రత్యేక విందుగా నిలవడంతో పాటు, అన్ని వయసుల ప్రేక్షకులను అలరించేలా వినోదభరితంగా ఈ చిత్రాన్ని మలుస్తున్నారు. ఇప్పటికే విడుదలైన తొలి గీతం 'దేఖ్‌లేంగే సాలా'లో పవన్ కళ్యాణ్ కనిపించిన తీరు కట్టిపడేసింది. లుక్, ఎనర్జీ, స్టెప్పులు పరంగా వింటేజ్ పవర్‌స్టార్ ను ఆవిష్కరించింది ఈ పాట. అభిమాని నుంచి దర్శకుడిగా మారిన హరీశ్ శంకర్, పవన్ కళ్యాణ్ తో రూపొందించిన గత చిత్రం 'గబ్బర్ సింగ్'తో ఎంతటి సంచలనాలు సృష్టించారో తెలిసిందే. ఇప్పుడు 'ఉస్తాద్ భగత్ సింగ్'తో అంతకుమించిన సంచలనాలు సృష్టించడానికి సిద్ధమవుతున్నారు.



## బైకర్ నుంచి బుల్లెట్ సునీల్‌గా రాజశేఖర్



చార్మింగ్ స్టార్ శర్వా హై-ఆక్టేన్ స్పోర్ట్స్-ఫ్యామిలీ డ్రామా బైకర్. అభిలాష్ రెడ్డి కంకర దర్శకత్వంలో యు.వి. క్రియేషన్స్ నిర్మిస్తోంది. రాజశేఖర్ పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రం నుంచి రాజశేఖర్ పాత్రను బుల్లెట్ సునీల్ గా పరిచయం చేస్తూ రీ-స్టార్ట్ గ్లింప్స్ ను రిలీజ్ చేశారు. గ్లింప్స్ పవర్ ఫుల్ వాయిస్ ఓవర్‌తో మొదలవుతుంది. మాజీ మోటోక్రాస్ రేసర్ సునీల్ 'బుల్లెట్ సునీల్'గా పాపులర్. 18 ఇండియన్ ఛాంపియన్‌షిప్స్, 57 సౌత్ జోన్ టైటిల్స్, 100కుపైగా రేస్ విజయాలతో అద్భుతమైన ట్రాక్ రికార్డ్ తనది. అయినా అతడి ప్రయాణం అక్కడితో ఆగిపోలేదు. "ఇండియన్ రేసర్లు ఓడిపోయేవాళ్లే" అన్న భావన అతడిని కలచివేస్తుంది. ఆ అభిప్రాయాన్ని చెరిపేసి, రేసింగ్ సర్క్యూట్‌లో భారతదేశానికి ఉన్న నిజమైన శక్తిని ప్రపంచానికి నిరూపించాలని నిశ్చయించుకుంటాడు. గత విజయాలు గురించి ఆలోచించకుండా, సునీల్ తన అనుభవాన్ని మళ్ళీ పోరాటంలోకి మళ్లిస్తాడు. ఆ పాత్రకు రాజశేఖర్ ఇచ్చిన ఇంటెన్సిటీ, తపన, ఎమోషనల్ డెప్త్ ఆ ప్రయాణాన్ని మరింత ప్రభావవంతంగా నిలబెట్టాయి. రాజశేఖర్ ఫియర్స్‌గా, మాగ్నెటిక్‌గా కనిపిస్తూ ప్రతి ఫ్రేమ్‌కు వెయిట్ తీసుకొచ్చారు. దర్శకుడు అభిలాష్ రెడ్డి కంకర క్రియేట్ చేసిన హై-ఇంపాక్ట్ క్యారెక్టర్‌కు ఈ గ్లింప్స్ ఒక పవర్ ఫుల్ టీజర్‌లా నిలుస్తుంది.

## మారిన పెద్ది రిలీజ్ డేట్



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, బుచ్చి బాబు సానా దర్శకత్వంలో రూపొందుతున్న అత్యంత ప్రతిష్టాత్మక పాన్-ఇండియా స్పోర్ట్స్-యాక్షన్ డ్రామా పెద్ది ప్రొడక్షన్ చివరి దశలో ఉంది. మార్చి 27న విడుదల చేయాలని భావించిన ఈ సినిమాను వేసవి సెలవుల్ని దృష్టిలో పెట్టుకుని ఏప్రిల్ 30కి మార్చారు. ఈ అదనపు సమయంతో మేకర్స్ భారీ స్థాయిలో ప్రమోషన్స్‌కు సిద్ధమవుతున్నారు. రిలీజ్ డేట్ పోస్టర్‌లో రామ్ చరణ్ మాస్ లుక్‌లో అదరగొట్టారు. పొడవైన జుట్టు, రగ్గడ్ గడ్డం, నోస్ రింగ్‌తో ఆయన లుక్ ఇంటెన్స్ గా కనిపిస్తోంది. ఆయన పదునైన చూపు నేరుగా గుండెల్లోకి దూసుకెళ్తుంది. చుట్టూ అలసిపోయిన, ముఖాల్లో వేదన కనిపించే జనసమూహం మధ్య నుంచి ఆయన రావడం ఎమోషన్ ని అద్భుతంగా ప్రజెంట్ చేస్తోంది. ఫస్ట్ గ్లింప్స్, ఫస్ట్-లుక్ పోస్టర్లు, ఏ ఆర్ రెహమాన్ స్వరపరిచిన చార్ట్‌బస్టర్ సింగిల్ చికిరి చికిరి అన్ని ప్లాట్‌ఫామ్‌లలో అద్భుతమైన స్పందనను అందుకున్నాయి. అనేక మైలురాళ్లను అధిగమించి, సినిమాపై అంచనాలను భారీగా పెంచాయి. ఈ సినిమాలో కథానాయికగా జాన్వీ కపూర్ నటిస్తుండగా, శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ, బోమన్ ఇరానీ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. రామ్ చరణ్ ఈ సినిమాలో మునుపెన్నడూ చూడని విభిన్నమైన పాత్రలో కనిపించనున్నారు.

## ఎర్రచీర ట్రైలర్ చాలా కొత్తగా ఉంది

### - మాజీ ఎంపీ మధు యాష్కి




బేబి దమరి సమర్పణలో శ్రీ పద్మాయల ఎంటర్టైన్మెంట్స్, శ్రీ సుమన్ వెంకటాద్రి ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై ఎన్ వీ వీ సుబ్బారెడ్డి, సుమన్ బాబు సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం "ఎర్రచీర ది బిగినింగ్". మదర్ సెంటిమెంట్, హారర్, యాక్షన్ అంశాలతో రూపొందిన ఈ చిత్రం ఫిబ్రవరి 6న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాలో ప్రముఖ నటుడు రాజేంద్రప్రసాద్ ముద్దుల మనవరాలు బేబీ సాయి తేజస్విని కీలక పాత్రలో నటించగా, దర్శకుడు సుమన్ బాబు స్వీయ దర్శకత్వం వహిస్తూ ఒక ముఖ్య పాత్రను కూడా పోషించారు. సినిమా రిలీజ్ డేట్ దగ్గర పడుతుండడంతో మూవీ టీమ్ ప్రమోషన్స్ లో స్పీడ్ పెంచింది. ఈ కార్యక్రమంలో మూవీ టీమ్ తో పాటు మాజీ ఎంపీ, తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ ఛైర్మన్ మధు యాష్కి గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మధు యాష్కి గౌడ్ మాట్లాడుతూ.. ట్రైలర్ చూశాక చాలా కొత్తగా అనిపించింది. మూవీ టీమ్ కి నా అభినందనలు. ఫిబ్రవరి 6న నేను కచ్చితంగా టికెట్ కొనుక్కుని సినిమా చూస్తా. చిన్నారి తేజస్విని యాక్టింగ్ బాగుంది. చిన్న సినిమాలకు ప్రోత్సాహం లభించాలి. సీఎం రేవంత్ గారు అందుకు కృషి చేస్తున్నారు. చిన్న నిర్మాతలు ఇండస్ట్రీలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటూ సినిమాలు తీస్తున్నారు. ఎర్ర చీర సినిమా విజయవంతంగా ఆడాలని కోరుకుంటున్నా అన్నారు.

## లీడర్ గ్లింప్స్ రిలీజ్



లెజెండ్ శరవణన్ హీరోగా నటిస్తున్న కొత్త సినిమా లీడర్. ఈ చిత్రాన్ని లెజెండ్ శరవణ స్టోర్స్ ప్రొడక్షన్స్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తోంది. దర్శకుడు ఆర్ ఎస్ దురై సెంథిల్ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాలో పాయల్ రాజ్ పుత్ హీరోయిన్ గా నటిస్తోంది. లీడర్ సినిమా ఏప్రిల్ లో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ సినిమా గ్లింప్స్ రిలీజ్ చేశారు. పవర్ ఫుల్ యాక్షన్ సీక్వెన్స్ తో వచ్చిన లీడర్ గ్లింప్స్ ఆకట్టుకుంటోంది. ఈ గ్లింప్స్ ఎలా ఉందో చూస్తే - విలన్ కు చెందిన 9 కంటెయినర్లు కనిపించకుండా పోతాయి. ఆ కంటెయినర్స్ కోసం విలన్ అనుచరులు వెతుకుతుంటారు. ఒక చోట 9 కంటెయినర్లు కనిపిస్తాయి. కానీ ఆ కంటెయినర్స్ డ్రైవర్స్, రౌడీలు చనిపోయి ఉంటారు. వాళ్లను వెతుక్కుంటూ వచ్చిన రౌడీలను కూడా హీరో మట్టుబెడతాడు. ఎవరు చంపారని ఆరా తీస్తే అక్కడ ఉన్న అమ్మాయి వాళ్ల నాన్న అని తెలుస్తుంది. ఏరా నువ్వు హీరోవా అని విలన్ ఫోన్ చేసి అడిగితే, అవును హీరోనేరా ఏ బిడ్డకైనా తండ్రే హీరోరా అనే డైలాగ్ తో గ్లింప్స్ ఆకట్టుకుంది. ఈ సినిమా గురించి దర్శక నిర్మాతలు మాట్లాడుతూ - కొన్ని అనుకోని పరిస్థితుల్లో అండర్ వరల్డ్ మాఫియా, పోలీసుల ఫోర్స్ మధ్య చిక్కుకున్న ఓ సాధారణ వ్యక్తి కథ ఇది. ఈ రెండు వర్గాల సంఘర్షణ మధ్య తనని తాను రక్షించుకుంటూ ఈ సాధారణ వ్యక్తి ఎలా బయటపడ్డాడు అనేది ఆద్యంత ఆసక్తికరంగా ఈ సినిమాలో ప్రేక్షకులు చూడబోతున్నారు. అని తెలిపారు.

## కొత్త వాళ్ళను ఎంకరేజ్ చేయాలనే ఉద్దేశ్యంతో శ్రీ చిదంబరం గారు నిర్మించాం

### - చింతా గోపాలకృష్ణారెడ్డి

**శ్రీమతి. చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీ చక్రాస్ ఎంటర్‌టైన్మెంట్ బ్యానర్ మీద చింతా వినీష రెడ్డి, చింతా గోపాల కృష్ణా రెడ్డి నిర్మాతలుగా చింతా రాజశేఖర్ రెడ్డి సహ నిర్మాతగా రూపొందిన శ్రీ చిదంబరం గారు. వంశీ తుమ్మల, సంధ్యా వశిష్ట జంటగా నటించిన ఈ చిత్రం ద్వారా వినయ్ రత్నం దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఫిబ్రవరి 6న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈసందర్భంగా సినిమాలోని హైలైట్స్ తెలిపారు ప్రొడ్యూసర్ చింతా గోపాలకృష్ణారెడ్డి.**

కొత్త వాళ్లను ఎంకరేజ్ చేయాలనే ఉద్దేశ్యంతో శ్రీ చిదంబరం గారు చిత్రాన్ని నిర్మించాం. ఈ సినిమా టీమ్ నాలుగేళ్లుగా కష్టపడుతున్నారు. క్రౌడ్ ఫండెడ్ మూవీగా స్టార్ట్ చేశారు. వీళ్ల కష్టం చూసి మా అమ్మాయి ఈ సినిమా చేయాలని ప్రపోజల్ నా దగ్గరకు తీసుకొచ్చింది. వాళ్లను చూస్తే జాలేసింది. అయితే ఈ టీమ్ పట్టుదలగా ఉన్నారు. తప్పకుండా హిట్ కొడతారనే నమ్మకం కలిగింది. కథ కూడా మాకు బాగా నచ్చింది. శ్రీ చిదంబరం గారు సినిమా ఫీల్ గుడ్ కథతో తెరకెక్కించారు. ఫైట్స్ యాక్షన్ గోల ఉండదు. ఆహ్లాదకరమైన లొకేషన్స్ లో చేసిన ఈ మూవీ ప్రశాంతంగా ఉంటుంది. ప్రేక్షకులు థియేటర్స్ కు కాసేపు రిలాక్స్ అయ్యేందుకు వస్తారు. అలాంటి ప్లెజెంట్ కంటెంట్ ఈ మూవీలో ఉంది.

సినిమా బాగా చేయండని సపోర్ట్ ఇస్తూ ఈ సినిమా టేకప్ చేశాం. రాజమండ్రిలో ఆఫీస్ తీసి, రెండు షెడ్యూల్స్ లో మారేడుమిల్లి ప్రాంతంలో 35 రోజులు, రాజమండ్రిలో 10 రోజులు షూటింగ్ చేశాం. మే దాటితే మారేడుమిల్లి ప్రాంతంలో వర్షాలు పడతాయి అని అక్కడి వాళ్లు చెప్పారు. వాళ్లు చెప్పినట్లే ఆ చుట్టు పక్కల వర్షాలు పడ్డాయి గానీ మా షూటింగ్ చేసే దగ్గర ఒక్క రోజు కూడా వర్షం పడలేదు. మనం అందమైన లొకేషన్స్ కోసం పక్క రాష్ట్రాలకు వెళుతుంటాం. కానీ మన దగ్గరే ఇంత అందమైన లొకేషన్స్ ఉన్నాయని ఈ సినిమాతో చూపించబోతున్నాం. స్థానిక ప్రజలు కూడా మా సినిమా షూటింగ్ కోసం చాలా సహకరించారు. మీరు ట్రైలర్ లో చూసినవి అక్కడ వారు నివసిస్తున్న ఇళ్లే. అక్కడే నేచురల్ గా మూవీ షూటింగ్ చేశారు. ఈ సినిమాలో హీరో హీరోయిన్స్ క్యారెక్టర్స్ చాలా బాగుంటాయి. పాటలకు కూడా మంచి రెస్పాన్స్ వచ్చింది. మేము మా తరంలో పాటలు బాగుంటేనే సినిమాకు వెళ్లేవాళ్లం. అలాంటి మంచి ఆడియో ఈ సినిమాకు కుదిరింది.



- శ్రీ చిదంబరం గారు సినిమా టైటిల్ ఫస్ట్ చిదంబరం. గౌరవంగా ఉంటుందని శ్రీ చిదంబరం గారు అని మార్చాం. సినిమాకు డిస్ట్రిబ్యూషన్ వంశీ నందిపాటి చేస్తున్నారు. ఓటీటీ హక్కులు ఎవరికీ ఇవ్వలేదు. కొత్త వాళ్ల మూవీ కాబట్టి ఓటీటీలు ఆసక్తి చూపవు. సినిమా రిలీజ్ అయ్యాక మా కంటెంట్ ఇది అని చూపించి ఓటీటీకి ఇవ్వాలనుకున్నాం. అలాగే విదేశాల్లో మా సినిమాను రిలీజ్ చేయాలనే ఆలోచన లేదు. అయితే మా మూవీ కంటెంట్ చూసి ఓవర్సీస్ నుంచి కాల్స్ వచ్చాయి. అలా యూఎస్ యూకే ఇతర దేశాల్లో సినిమా రిలీజ్ కు ఇచ్చాం.

## ఓ టార్చర్ ప్రేమ ఫస్ట్ లుక్ విడుదల



శ్రీకరం ప్రొడక్షన్స్ పతాకం పై శ్రీకర్ కృష్ణ స్వయదర్శకత్వం లో నిర్మిస్తున్న చిత్రం ఓ టార్చర్ ప్రేమ. ఈ చిత్రం లో మాదాల రంగారావు మనవడు మాదాల రవి అబ్బాయి సన్నీ మాదాల హీరోగా, మౌనిక డాకోజు హీరోయిన్ గా పరిచయం అవుతున్నారు. అయితే ఈ చిత్రం యొక్క మొదటి టైటిల్ పోస్టర్ ని ప్రముఖ రచయిత, దర్శకుడు డాక్టర్ పరచూరి గోపాల కృష్ణ గారు విడుదల చేసారు. అనంతరం పరచూరి గోపాల కృష్ణ మాట్లాడుతూ మా మాదాల రంగారావు మనవడు, మాదాల రవి కుమారుడు మూడోతరం హీరో సన్నీ మాదాల హీరో గా పరిచయం అవుతున్నాడు. తాత మార్గం, తండ్రి మార్గం విప్లవం అయితే మూడోతరం హీరో సన్నీ మాదాల ప్రేమ మార్గంని ఎన్నుకున్నాడు. ఓ టార్చర్ ప్రేమ అనే అద్భుతమైన ప్రేమ కథ చిత్రం తో వస్తున్నాడు. రచన దర్శకత్వం అనేది మేము చాలా చిత్రాలకి వహించాము, కానీ దర్శకుడు శ్రీకర్ కృష్ణ మన దాసరి నారాయణ రావు రీతిలో రచన, దర్శకత్వంతో పాటు నిర్మాణం కూడా అందించాడు. ఈ చిత్రం విజయవంతం కావాలి అని కోరుకున్నారు. దర్శకుడు శ్రీకర్ కృష్ణ మాట్లాడుతూ ఇది ఒక మంచి ప్రేమకథా చిత్రం.

## ఎక్సైటింగ్‌గా మారెమ్మ టీజర్

### డైరెక్టర్ బాబీ కొల్లి



మాస్ మహారాజా రవితేజ సోదరుడి తనయుడు, నటుడు రఘు కుమారుడు మాధవ్ విలేజ్ యాక్షన్-డ్రామా మారెమ్మతో హీరోగా బిగ్ స్క్రీన్ పై అడుగుపెడుతున్నారు. ఈ చిత్రంతో మంచాల నాగరాజు దర్శకుడిగా పరిచయమవుతున్నారు. మయూర్ రెడ్డి బండారు మోక్ష ఆర్ట్స్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. టీం ఈరోజు టీజర్‌ను లాంచ్ చేసింది. ఒక అంటువ్యాధి గ్రామాన్ని చుట్టుముట్టి, ప్రజలు, పశువుల ప్రాణాలను బలిగొంటుంది. గ్రామస్తులు తమ గ్రామ దేవత మారెమ్మ తల్లిని ప్రార్థిస్తారు. ఆ దేవతకు సంబంధించిన పవిత్ర ఎద్దును కాపాడే బాధ్యత హీరోది. అయితే ఒక రోజు ఆ ఎద్దు అనూహ్యంగా అదృశ్యమవుతుంది. ఇక్కడినుంచే కథ కీలక మలుపులు తిరుగుతుంది. ఇది మాధవ్‌కు తొలి చిత్రమైనప్పటికీ, అతను ప్రస్తుత ప్రేక్షకుల అభిరుచులకు అనుగుణంగా ఉండే కథను ఎంచుకున్నాడు. పూర్తిగా రూరల్ లుక్‌లో కనిపించిన మాధవ్, తన ఇంటెన్స్ నటనతో ఆకట్టుకున్నాడు. తొలి సినిమానే ఎంతో అనుభవం వున్నా నటుడిలా అనిపించాడు. అతనికి జోడీగా దీపా బాలు నటించగా, గ్రామ పెద్ద పాత్రలో సీనియర్ నటుడు వినోద్ కుమార్ బలమైన ముద్ర వేశారు. తన తొలి ప్రయత్నంలోనే దర్శకుడు మంచర్ల నాగరాజు తెలంగాణలో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా గ్రామీణ నేపథ్యంలో అద్భుతమైన కథను సిద్ధం చేశారు. సినిమాటోగ్రాఫర్ ప్రశాంత్ అంకిరెడ్డి గ్రామీణ వాతావరణాన్ని అద్భుతంగా చూపించారు. సంగీత దర్శకుడు ప్రశాంత్ ఆర్ విహారి పవర్ ఫుల్ నేపథ్య సంగీతంతో ఉత్కంఠను పెంచారు. దేవ్ రాథోడ్ ఎడిటర్, రాజ్‌కుమార్ మురుగేశన్ ఆర్ట్ డైరెక్టర్.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044